# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, జూలై 16, 2002

11శా. స. VIII స. వాల్యూం -- *VI* నంబరు -- 2

శకసంవత్సరము - 1924, ఆషాఢం - 25

**TUESDAY, THE 16th JULY, 2002**

**11 L.A. VIII S. VOL-- VI No. - 2**

***25- ASHADH , 1924 - S.E.***

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్  శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి  బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ  కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ  ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి  వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ షాబాజ్‌ఖాన్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( ఎనిమిదవ సమావేశము : రెండవరోజు )

**మంగళవారము, జూలై 16, 2002**

సభ ఉ. గం. **8 .30** ని. లకు సమావేశమైంది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

------

విషయ సూచిక


**1.** సభా కార్యక్రమము

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. సంతాప ప్రతిపాదనలు

మాజీ ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ మరియు కొంత మంది మాజీ శాసన సభ్యుల మృతి పట్ల

4. ప్రకటన

ప్యానెల్ ఛైర్మన్ నియామకం గురించి

5. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

6. సభా సమక్షంలో పెట్టిన పత్రములు

7. జీరో అవర్

8. అర్జీల సమర్పణ

9. 304వ నియమము క్రింద ప్రస్థావించబడిన అంశము

రాష్ట్రంలో నీరు–మీరు కార్యక్రమము అమలును గురించి

---------

## సభా కార్యక్రమము

మేడమ్ స్పీకర్ : క్వశ్చన్ నంబర్ .....

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్) : అమ్మా వాగ్దానాలమ్మా, హామీలమ్మా .........

(అంతరాయం )

**(“మన అభివృద్ధి శిలాఫలకాల్లోనే ”, “ హామీ బాబు మాటలు, నీటి మీద రాతలు ”, “హామీ ఇస్తే పోయేదిముంది, నోటి మాట తప్ప ”, నాలుకకు నరమేది? సి .ఎం . మాటకు విలువేది ”, “అప్పుల డబ్బులో మింగడానికి కొంత, శిలాఫలకాలకు మరికొంత ” అని వ్రాయబడిన ప్లకార్డులను కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు సభలో ప్రదర్శించారు.)**

MADAM SPEAKER: Adjournment Motion given notice of by Dr. Y.S. Rajasekhara Reddy and others regarding un-kept promises made by the Chief Minister and for not starting works for which the foundation stones were laid by the Chief Minister in the State - has been disallowed. You please come in another form, I will allow you to discuss.

శ్రీ డి. నాగేందర్ ; ముఖ్యమంత్రిగారు ఎన్నో హామీలిచ్చారు, దీని మీద కూడ ఇంకొక హామీ ఇవ్వమనండి.

మేడమ్ స్పీకర్:ఇంకొక ఫార్మ్‌లో రండి, I will definitely allow you to discuss.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి (పులివెందుల) :– ఒక సజేషన్ అమ్మా , I am not going into the details at all. కరవుకు సంబంధించి వచ్చే బుధవారం క్వశ్చన్ అవర్ అయిన వెంటనే షార్ట్ డిస్‌కషన్ కింద చర్చించుకొందామని ఏర్పాటు చేసుకున్నాం . ఆ రోజున 304, కాలింగ్ అటెన్షన్‌లన్నీ కూడ సస్పెండ్ చేసుకొందామని నిన్న అనుకొన్నాం . అలాగే ముఖ్యమంత్రి హామీలకు సంబంధించి లేకపోతే పునాదిరాళ్లు గురించి షార్ట్ డిస్‌కషన్ క్రింద చర్చించడానికి ఏదో ఒక రోజున ఏర్పాటు చేసుకొంటే బాగుంటుంది. మేము కాదు, తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు కూడ చాల మాట్లాడవలసి వస్తుంది దీని గురించి. వాళ్ల ఆవేదన మా కంటే ఎక్కువగా ఉన్నట్లుగా కనపడుతున్నది. సాక్షాత్తూ మంత్రులు కాడ చాల ఇబ్బందులుపడుతున్నారు. కాబట్టి, అధ్యక్షా, ఏదో ఒక రోజు మీకు ఇష్టం వచ్చిన రోజున షార్ట్ డిస్‌కషన్‌కు ఏర్పాటు చేసుకొందాం, ఆ రోజున కూడ క్వశ్చన్‌అవర్ అయిన వెంటనే, 304, కాలింగ్ అటెన్షన్‌లు లేకుండా డిస్‌క్స్ చేసుకొందాం .

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి (పులివెందుల) :– ఒక సజేషన్ అమ్మా , I am not going into the details at all. కరవుకు సంబంధించి వచ్చే బుధవారం క్వశ్చన్ అవర్ అయిన వెంటనే షార్ట్ డిస్‌కషన్ కింద చర్చించుకొందామని ఏర్పాటు చేసుకున్నాం . ఆ రోజున 304, కాలింగ్ అటెన్షన్‌లన్నీ కూడ సస్పెండ్ చేసుకొందామని నిన్న అనుకొన్నాం . అలాగే ముఖ్యమంత్రి హామీలకు సంబంధించి లేకపోతే పునాదిరాళ్లు గురించి షార్ట్ డిస్‌కషన్ క్రింద చర్చించడానికి ఏదో ఒక రోజున ఏర్పాటు చేసుకొంటే బాగుంటుంది. మేము కాదు, తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు కూడ చాల మాట్లాడవలసి వస్తుంది దీని గురించి. వాళ్ల ఆవేదన మా కంటే ఎక్కువగా ఉన్నట్లుగా కనపడుతున్నది. సాక్షాత్తూ మంత్రులు కాడ చాల ఇబ్బందులుపడుతున్నారు. కాబట్టి, అధ్యక్షా, ఏదో ఒక రోజు మీకు ఇష్టం వచ్చిన రోజున షార్ట్ డిస్‌కషన్‌కు ఏర్పాటు చేసుకొందాం, ఆ రోజున కూడ క్వశ్చన్‌అవర్ అయిన వెంటనే, 304, కాలింగ్ అటెన్షన్‌లు లేకుండా డిస్‌క్స్ చేసుకొందాం .

మేడమ్ స్పీకర్ : మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ అఫేర్స్ .

శ్రీ వై. రామకృష్ణుడు :– అధ్యక్షా, మాకు హామీలు ఇవ్వగల శక్తి ఉంది, వాటిని తీర్చగల శక్తి కూడ ఉంది, డిస్‌కషన్ చేయగల శక్తి కూడ ఉంది. మీరు పోస్ట్ చేస్తే, we are ready to discuss the issue on the Floor of the august House.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :– ఓ.కే .

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## శ్రీకాకుళం జిల్లా, కొత్తూరు అటవీ విభాగంలో అవినీతి

ప్రశ్న నెం. 1 (4547-ఎ)

శ్రీ కె. మోహన్‌రావు (పాతపట్నం) - గౌరవనీయులైన అడవులు, పర్యావరణం శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం, పాత పట్టణం రేంజ్, కొత్తూరు అటవీ విభాగంలో పని చేసిన విభాగాధికారి కలప దొంగ రవాణా మరియు వన సంరక్షణ సమితికి సంబంధించి అవినీతి ఆరోపణలపై తాత్కాలికంగా తొలగింపబడిన విషయం వాస్తవమేనా?

(ఆ) అదే వ్యక్తిని అదే కొత్తూరు అటవీ విభాగానికి విభాగాధికారిగా తిరిగి నియమించిన విషయం కూడ వాస్తవమేనా?

**అడవులు పర్యావరణం శాఖ మంత్రి(శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడు ):-**

(అ)అవునండీ. శ్రీకాకుళం అటవీ డివిజనులోని పాతపట్నం రేంజి కొత్తూరు విభాగంలో పనిచేసినట్టి అటవీ శాఖ విభాగాధికారి శ్రీ కె. బొజ్జీరావును టేకు కలప అక్రమ రవాణాకు అనుమతిస్తున్నందుకుగాను 7-12-2000 తేదీన సస్పెన్సనులో ఉంచడమయింది.(ఆ)లేదండీ. శ్రీ పి. ఏడుకొండలును 19-7-2001 తేదీన కొత్తూరు సెక్షన్‌కు అటవీ విభాగ అధికారిగా నియమించడమయింది. వన సంరక్షణ సమితి పనులలో కొన్ని అవకతవకలకు పాల్పడినందుకుగానూ 5-1-2000వ తేదీన ఆయనను కూడ సస్పెన్షనులో ఉంచడమయింది. ఈ కొత్తూరు సెక్షన్‌ను, పాతపట్నం అటవీ విభాగాధికారి అయిన శ్రీ కె. బొజ్జీరావును 18-2-2002 తేదీన పరిపాలన కారణాలపై కొత్తూరు సెక్షనులో పనిచేయడాకి డిప్యూట్ చేయడమయింది. ఇది తాత్కాలిక ఏర్పాటు మాత్రమే. ఆయనను బదిలీపై అక్కడ నియమించలేదు.

(ఆ)లేదండీ. శ్రీ పి. ఏడుకొండలును 19-7-2001 తేదీన కొత్తూరు సెక్షన్‌కు అటవీ విభాగ అధికారిగా నియమించడమయింది. వన సంరక్షణ సమితి పనులలో కొన్ని అవకతవకలకు పాల్పడినందుకుగానూ 5-1-2000వ తేదీన ఆయనను కూడ సస్పెన్షనులో ఉంచడమయింది. ఈ కొత్తూరు సెక్షన్‌ను, పాతపట్నం అటవీ విభాగాధికారి అయిన శ్రీ కె. బొజ్జీరావును 18-2-2002 తేదీన పరిపాలన కారణాలపై కొత్తూరు సెక్షనులో పనిచేయడాకి డిప్యూట్ చేయడమయింది. ఇది తాత్కాలిక ఏర్పాటు మాత్రమే. ఆయనను బదిలీపై అక్కడ నియమించలేదు.

శ్రీ కె. మోహన్‌రావు : అధ్యక్షా, తమరి ద్వారా గౌ.మంత్రిగారికి మనవి చేసేదేమిటంటే, పర్యావరణను పరిరక్షించి, కాలుష్య నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఒక ప్రక్క ఖర్చు పెడుతుంటే, మరో ప్రక్క అటవీ శాఖాధికారులు అడవులను పరిరక్షించకుండా, అక్కడ స్థానికంగా ఉన్నటువంటి సా మిల్ కంట్రాక్టర్లతో కుమ్మక్కై, కోట్లాది రూపాయల విలువ చేసే కలపను రిజర్వు ఫారెస్టు నుండి బహిరంగంగా లారీల ద్వారా ట్రాక్టర్లు ద్వారా సా మిల్లుల్లో కోయించి, వాటిని అక్రమంగా రవాణా చేస్తున్న సందర్భంలో పోలీసు ఆఫీసర్లు పట్టుకోవడం జరిగింది. బాధ్యులైన అధికార్లను రెండు సార్లు సస్పెండ్ చేయడం జరిగింది. అటువంటి అధికారిని మళ్లీ అక్కడే డెప్యూటేషన్ మీద నియమించడం ఎంతవరకు సమంజసం? ఇందులో జిల్లా ఫారెస్టు అధికారి నుండి రేంజ్ ఆఫీసర్ వరకు అంతా కుమ్మక్కై, అక్కడ ఉన్నటువంటి అటవీ సంపదను మొత్తం కొల్లగొడుతున్నారు. ఇంత అవినీతికి పాల్పడుతున్న అధికార్ల మీద ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకొంటుందో మంత్రిగారు తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :- అధ్యక్షా, కొత్తూరు సెక్షన్‌లో పనిచేస్తున్న ఎఫ్.ఎస్.ఓ. బొజ్జీరావు టేకును అక్రమంగా రవాణా చేస్తూ ఉండగా, అతన్ని పట్టుకొని సస్పెండ్ చేయడం జరిగింది. అతని మీద 27వ తేదీన ఫైనల్ ఎంక్వయిరీ జరగబోతున్నది. ఆ తరువాత తగు చర్య తీసుకోవడం జరుగుతుంది. కొత్తూరు సెక్షన్‌లో సస్పెండ్ అయిన అధికారి మరల తిరిగి అక్కడే డెప్యూటేషన్ మీద నియమించారని గౌ.సభ్యులు చెప్పారు. అధికారిని సస్పెండ్ చేయడం జరిగింది. సస్పెండ్ అయ్యాక, తిరిగి అతన్ని అక్కడకే డెప్యూటేషన్ మీద పంపడం మంచి పద్ధతి కాదు. డెప్యూటేషన్ క్యాన్సిల్ చేయడం జరుగుతుంది.

శ్రీ కె. మోహన్‌రావు :- సస్పెండ్ అయిన అధికారిని అదే ప్లేస్‌లో డెప్యూటేషన్ మీద పంపడం ఎంతవరకు సమంజసం అని తమరి ద్వారా గౌ.మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను. వారిపైన ఏమి చర్య తీసుకొంటారు?

శ్రీ కె. మోహన్‌రావు :- సస్పెండ్ అయిన అధికారిని అదే ప్లేస్‌లో డెప్యూటేషన్ మీద పంపడం ఎంతవరకు సమంజసం అని తమరి ద్వారా గౌ.మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను. వారిపైన ఏమి చర్య తీసుకొంటారు?

శ్రీ ఎన్. గోపాలరావు (కొత్తూరు) :- అధ్యక్షా, కొత్తూరు సెక్షన్‌లో ఉన్న వి.ఎస్.ఎస్.ల్లో సభ్యులందరూ గిరిజనులే. వారందరు కూడ ఈ అధికారిని కావాలంటే, వారి కోరిక మేరకు డి.ఎఫ్.ఓ. ఈ బొజ్జిరావును డెప్యూటేషన్ మీద వేయడం జరిగింది. కొత్తూరు ఫారెస్టు సెక్షన్ నా నియోజకవర్గానికి సంబంధించిన అంశం . ఒక ఎఫ్.ఎస్.ఓ. ట్రాన్స్‌ఫర్ విషయంలో గౌ.శాసనసభ్యులు శాసనసభలో ప్రస్థావించడం సమంజసంగా నాకు కనబడటం లేదు.

శ్రీ డి. నాగేందర్ :- గౌరవ సభ్యులు మోహన్‌రావుగారు అడిగిన ప్రశ్నకు సంబంధించి మంత్రిగారు స్పష్టమైన సమాధానం చెప్పలేదు. దీంట్లో లేనిపోనీ అనుమానాలకు తావు ఇస్తున్నారు. కొత్తూరులో సస్పెండ్ అయిన అధికారిని తిరిగి అక్కడకే పంపారంటే అక్కడ ఉన్నటువంటి డి.ఎఫ్.ఓ.గారి ప్రమేయం, వేరే అధికారుల ప్రమేయం లేకుండా పోదు. ఇందులో ఏదో డౌట్‌గా ఉంది.

ఉ. 8.40

అయితే నేను మంత్రి గారిని కోరేది, ఇది శ్రీకాకుళానికి సంబంధించింది. శ్రీకాకుళం ఆంధ్రప్రదేశ్‌లోనే ఉంది కదా! వేరే రాష్ట్రంలో ఉందా చెప్పండి. తమరి ద్వారా నేను మంత్రి గారిని కోరేది, సస్పెండ్ అయిన వ్యక్తిని ఎవరు ట్రాన్స్‌ఫర్ చేశారో వారి మీద చర్య తీసుకుంటారా? అలా ట్రాన్స్‌ఫర్ చేయడం వెనక ఏ అధికారి ప్రమేయం ఉందో వారి మీద చర్య తీసుకోండి. లేకపోతే మీ మీద కూడా అనుమానం వస్తుంది. మీ చెయ్యి కూడా ఉందేమోననే అనుమానం వస్తుంది. కాబట్టి ఎవరైతే ట్రాన్స్‌ఫర్ చేశారో వారి మీద చర్య తీసుకోండి.

శ్రీ సున్నం రాజయ్య ః- అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా కొత్తూరు ప్రాంతంలో ఉన్న అధికారులు వన సంరక్షణ సమితులను ఎట్లా అయితే కాపాడుతున్నారో అదే మోతాదులో అవినీతిని కూడా నిర్మూలించి, ఏజెన్సీ ప్రాంతంలో అటవీ ఫలసాయాన్ని కాపాడవలసిన అవసరం ఉంది. మా నియోజకవర్గంలోనూ, రాజమండ్రీ వద్ద గోదావరీ పరీవాహక ప్రాంతంలోనూ కలప అక్రమ రవాణాకు అధికారులు చేయూత నిస్తూ, అమాయకులైన గిరిజనులను హింసిస్తున్నారు. ఒక పక్క వన సంరక్షణ చేస్తూ గిరిజనులు, గ్రామాల ప్రజలు కాపాడుతున్నారు. మరో పక్క పట్టణ ప్రాంతాలలో దొంగరవాణా చేస్తున్న వారితో స్థానిక అధికారులు, ఉద్యోగులు కుమ్మక్కయ్యే పరిస్థితి ఉన్నది. అమాయకులైన గిరిజనులపై తప్పుడు కేసులు పెట్టి, వారిని ఇరికిస్తున్నారు. కాబట్టి నేరస్థులు, బాధ్యులు అయిన అధికారులను శిక్షించి, ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలి.

శ్రీ ఎస్. విజయరామరాజు ః– అధ్యక్షా, టెక్నికల్‌గా ఇది సరి కాదు. ఒక ఉద్యోగి కాని, అధికారి గాని అవినీతి ఆరోపణల మీద సస్పెండు అయితే, ముందు వారిని రీయినిస్టేట్ చేయాలి. రీయినిస్టేట్ చేయకుండా ఎంక్వయిరీ ప్రోగ్రెస్‌లో ఉన్నపుడు ట్రాన్స్‌ఫర్ ఎట్లా చేస్తారు? అసలు రీయినిస్టేట్ అయినట్లు కూడా లేదు. ఇది చాలా పెద్ద స్కాండల్‌లాగా ఉంది. అసలే శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు స్కాండల్సుకు పుట్టినిళ్లు. అమాయకులైన ప్రజలున్నందువల్ల ఇలా జరుగుతోంది. ఇది సరైన పద్ధతి కాదు. ప్రభుత్వం కళ్లు తెరిచి, ఆ ఉద్యోగిని సస్పెండు గానీ, డిస్‌మిస్ గానీ చేస్తారా?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు ః– అధ్యక్షా, ఈ బాజీరావు అనే వ్యక్తిని కొత్తూరు సెక్షనులో వర్కులోడ్ ఎక్కువగా ఉండటం వల్ల విఎస్‌పి మెంబర్సు రిక్వెస్టు మీద డెప్యుటేషనుపై పంపించడం జరిగింది. ట్రాన్స్‌ఫర్ కాదు. సస్పెండ్ అయిన వ్యక్తిని అదే చోట డెప్యుటేషను కూడా వేయడం మంచిది కాదని ఆ డెప్యుటేషను కూడా క్యాన్సిల్ చేశాము. ఇప్పుడక్కడ ప్రాబ్లెం ఏమీ లేదు.

## పాలారు నది నీటిని కుప్పం నుండి వి.కోటకు మళ్లించుట

ప్రశ్న నెం. 2(4834)

డా. ఎం. తిప్పేస్వామి (పలమనేరు)– గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి, భూగర్భ జలశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. పలమనేరు నియోజకవర్గంలోని కుప్పం ప్రాంతం నుండి వి.కోట చెరువుకు పలార్ నదీ జలాలను మళ్లించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?
ఆ. అయితే ఎప్పుడు పనులను ప్రారంభిస్తారు?

**చిన్నతరహా సాగునీరు, భూగర్భ జల శాఖ మంత్రి ( శ్రీ కె.ఇ. ప్రభాకర్) ః–**

అ. లేదండీ.
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.ఎం. తిప్పేస్వామి ః– అధ్యక్షా, ఈ ప్రశ్న చిత్తూరు జిల్లా వి.కోట మండలానికి సంబంధించింది. ఈ మండలంలో ఇద్దరు ఎమ్మెల్యేలం ఉన్నాం. అది నేను, ముఖ్యమంత్రి గారు. ఈ మండలం గురించి అడిగిన ప్రశ్నకు లేదండీ, ఉత్పన్నం కాదండీ అని జవాబిచ్చారు. ఇది చాలా బాధాకరం. వి.కోట మండలంలో 25 వేల జనాభా ఉంది. వారికి ఈ చెరువు తప్పించి త్రాగునీటికి మరో మార్గం లేదు. అదే కాకుండా 140 ఎకరాలకు రైతులు దీనిద్వారా సాగు కొరకు ఆధారపడి ఉన్నారు. ముఖ్యమంత్రి గారు 1998లో చాలా స్పష్టంగా పలార్ నదీ జలాలను వి.కోట చెరువుకు మళ్లిస్తామని, తప్పకుండా రూ.20 లక్షలు శాంక్షను చేసి వెంటనే పనులు ప్రారంభిస్తామని అన్నారు. పనులు ప్రారంభం అయ్యాయి. కొంగాటం వరకూ కాలవ వచ్చింది. కేవలం 4 కిమీ మాత్రమే పలమనేరు నియోజకవర్గంలో పెండింగు ఉంది. దీనిని మంత్రి గారు 'లేదు' అనడం అన్యాయం. ముఖ్యమంత్రి గారిక్కడున్నారు. పలార్ నదీ జలాలను వి.కోట చెరువుకు మళ్లించి, త్రాగునీటికి, 140 ఎకరాల సాగునీటికి బీద రైతులకు తోడ్పడాలని ముఖ్యమంత్రి గారిని, మంత్రి గారిని మరొకసారి తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ :- మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు చెప్పిన పాలేర్ నదీ జలాల మళ్లింపు ప్రతిపాదన చాలా రిడ్జ్ కటింగ్‌లతో కూడుకున్న సమస్య. ఆర్థికంగా అనువైనది కూడా కాదు. దానికి ప్రత్యామ్నాయంగా ఆ మండలంలో 8 చెరువులకు నీటిని మళ్లించే పథకం కింద 'నీరు-మీరు' ద్వారా రూ.80 లక్షల వ్యయంతో ఒక ప్యాకేజీని కొత్తగా తీసుకోవడం జరిగింది. 9 ప్యాకేజీలతో రూ.80 లక్షలతో ప్రారంభించబడినది. ఇప్పటికే రూ.20 లక్షల పని కూడా ప్రారంభమైనది.

డా.ఎం. తిప్పేస్వామి :- మంత్రి గారు చెప్పింది వి.కోట చెరువు కిందకు వస్తుంది. ఆ ప్యాకేజీ వల్ల 'నీరు-మీరు' పనుల వల్ల ఏ రకంగానూ ఒక్క చుక్క కూడా నీరు వి.కోట చెరువుకు వచ్చే సమస్య లేదు. అది ఆ చెరువు కింద ఉంది. ఆ ప్యాకేజీ గంగమ్మ ఏరుకి ఎర్రినాగిపల్లి వద్ద కడుతున్నారు. మంచిదే. దీని వల్ల అక్కడ ఉపయోగం ఉంటుంది. కాని వి.కోట చెరువుకి దీని నుంచి నీరు రాదు. ముఖ్యమంత్రి గారున్నారు. వెంటనే ఏదో ఒక రకంగా డబ్బు ఖర్చు అయినా పాలేరు నది నీటిని వి.కోట చెరువుకు మళ్లించమని, తద్వారా త్రాగునీటి సమస్య తీరుతుందని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ :- మేడమ్ స్పీకర్, వి.కోట చెరువుకి నీళ్లు మళ్లించాలంటే అది డీప్ కట్‌కి సంబంధించింది. 30 మీటర్సు డీప్ కట్ చేయాల్సి ఉంటుంది. నాబార్డు కింద వారి నారమ్సు కిందకు రాదు. అందుకు ప్రత్యామ్నాయంగా 8 పంచాయతీరాజ్ ట్యాంక్సుకు నీళ్లు ఇస్తున్నామని చెప్పడం జరిగింది. దాని కింద ఇప్పటికే 180 ఎకరాలు సాగులో ఉంది. వారు చెప్పిన విషయం పరిశీలిస్తాము. ఫీజిబిలిటీ ఉంటే చేయడానికి వీలైతే పరిశీలిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా స్పష్టంగా చెప్పారు. దీనికి సంబంధించిన ఎష్యూరెన్సు ముఖ్యమంత్రి గారి చేతనే చేయబడింది. ఈ మండలం ముఖ్యమంత్రి గారి నియోజకవర్గ పరిధిలో కూడా ఉంది. దీనికి సంబంధించిన ఎష్యూరెన్సు ఇవ్వడమే కాదు, కార్యక్రమాలు కూడా మొదలయ్యాయి. బేలన్సు 4 కిలోమీటర్లు ఉంది, అది ఆగిపోయింది, అంటే లేదండీ, ఆ ప్రశ్న ఉత్పన్నం కాదండీ అంటే ఎట్లా? ముఖ్యమంత్రి గారున్నారు. This assurance was given by the Hon'ble Chief Minister himself. Therefore, I request the Hon'ble Speaker to please direct the Chief Minister to respond to it.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ :- ముఖ్యమంత్రి గారు ఎష్యూరెన్సు ఇచ్చారు కనకనే పాలేరు జలాలను మళ్లించడానికి పరిశీలన చేశాము. అది రిడ్జ్ కటింగ్ చేయాల్సిన సమస్య. దాదాపు 30 మీటర్సు డీప్‌కట్ చేయాల్సిన అవసరం ఉంది. నాబార్డు నారమ్సు ప్రకారం రూ.30 వేలు ఎకరానికి ఖర్చు చేయాలి. దీనికి లక్ష రూపాయల దాకా ఖర్చవుతుంది. అందువల్ల ఇది ఫీజిబిలిటీ కాదు. ప్రత్యామ్నాయంగా చేయాలనే ఉద్దేశంతో రూ.80 లక్షలు ఖర్చు చేసి, 9 చెరువులకు నీరందించే ప్రయత్నం చేస్తున్నాం. ఇప్పటికే రూ.20 లక్షల పని పూర్తి అయింది. వి.కోట చెరువు కింద 180 ఎకరాలు ఇప్పుడు సాగవుతున్నాయి. వేరే ప్రతిపాదన ఏదైనా ఉంటే ఆలోచిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

DR. Y.S. RAJASHEKHARA REDDY: Madam Speaker, you should definitely come to the rescue of the House. ఆయన అనేది వి. కోట చెరువు. వీరు ఆ చెరువు కింద ఉన్న చెరువులు అంటున్నారు. వాటికి వద్దనడం లేదు. కాని వి. కోట చెరువుకి సంబంధించి ముఖ్యమంత్రి గారు ఎష్యూరెన్సు ఇచ్చారు. ఆ పని కూడా మొదలైంది. కాని నారమ్సు అడ్డం వస్తాయని ఇప్పుడంటున్నారు. ఎష్యూరెన్సు ఇచ్చినపుడు నారమ్సు ప్రకారం ఉందా లేదా అని చూడకుండానే ఎష్యూరెన్సు ఇచ్చారా?

( ట్రెజరీ బెంచీల నుంచి అభ్యంతరాలు)

అది ముఖ్యమంత్రి గారిచ్చిన ఎష్యూరెన్సు. వాగ్దానం. అది కూడా తన నియోజకవర్గానికి చెందినది. దీనికి సంబంధించి ఎక్కువ డబ్బు ఖర్చు అయినప్పటికీ తప్పనిసరిగా ఆయన చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉంది. మంత్రి గారు నాబార్డు నారమ్సు కిందకు రాలేదని తప్పించుకోడానికి వీలు లేదు. ఒకసారి ముఖ్యమంత్రి గారు వాగ్దానం ఇచ్చాక దానిని ఖచ్చితంగా నిలబెట్టుకోవాలి.

ఉ. 8 . 50

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి గానీ, మరేదైనా గానీ, ఏదన్నా ఒక సభ జరిగినప్పుడు ప్రజలు వచ్చి రిప్రజెంట్ చేస్తుంటారు . ఇన్వెస్టిగేషన్ చేయిస్తాను, తరువాత ఫీజిబిలిటీ ఉంటే తప్పకుండా యాడ్ చేస్తాము అంటాము తప్ప ఒకసారి ఎస్యూరెన్స్ ఇచ్చారు అంటే అది అవకాశంగా తీసుకుని కావాలని మాట్లాడడం కరక్టు కాదు . నేను క్యాటగరికల్‌గా చాలా ఆలోచించి మాట్లాడుతాను . రాజశేఖర రెడ్డిగారు మొన్న ఒక మీటింగ్‌కు వెళితే శివరామకృష్ణయ్య గారి సంతాపసభలో నన్ను పొగుడుతూ, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయరుకు శివరామకృష్ణయ్య గారి పేరుపెట్టి రెండు సంవత్సరాలలో పూర్తి చేయాలని ఎంతో ఇదిగా చెప్పారు . నేను అది సాధ్యం కాదని ఒకేసారి చెప్పలేను కాబట్టి అక్కడకూడా చెప్పాను . ఈ సంవత్సరం రు 10 కోట్లు పెట్టాము . ఒక పద్ధతి ప్రకారం పూర్తి చేస్తాము . సాధ్యం కాని హామీల విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటున్నాను . కావాలని పదే పదే, రాజశేఖర రెడ్డిగారు నవ్వవచ్చు, బహుశా ఇదివరకు ఎప్పుడూ అధికారంలో 1, 2 సంవత్సరాలు ఉన్నారు . మీ ముఖ్యమంత్రులు ఇక్కడ కూర్చుని ఎన్నో హామీలు ఇచ్చారు . ఆ హామీలు ఇచ్చిన తరువాత అడగాలన్నా మీ ముఖ్యమంత్రులు లేరు కాబట్టి అడిగే పరిస్థితి లేదు . ఈ రోజు ఏదయితే హామీలు ఇచ్చానో చేస్తున్నాను . చేసిన తరువాత మీరేదో ....

శ్రీ జె సి దివాకర రెడ్డి : మా ముఖ్యమంత్రులు చేయలేదు కాబట్టి మేము ఇక్కడ కూర్చున్నాము .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : కరక్టుగా చెప్పారు . అందుకనే అక్కడ ఉన్నారు . ఇప్పుడు కూడా ప్రజలను తప్పుదోవ పట్టించాలని ప్రయత్నం చేస్తున్నారు . మేము ఏదయితే చెప్పామో చేస్తాము . ఇక్కడే ఉంటాము . మీరు అడుగుతూ ఉంటారు . మీరు ఎప్పుడూ కూడా అక్కడే వుంటారని తెలియజేస్తున్నాను .

ఇది నా కానిస్టిట్యుయెన్సీ పక్కనే ఉంది . పాలారు రివర్ ఇంటరేస్టేట్ రివర్ . దీనిమీద నీళ్లు తీసుకుని వచ్చి చెరువులకు లింక్ చేయాలని చెక్‌డ్యాంలు కట్టాము . చాలావరకు చేశాము . వి . కోట వరకు చేయాలని ఇన్వెస్టిగేషన్ చేశాము . ఎక్కువ డబ్బులు అవుతుంది దానిని కూడా చూస్తున్నాము . ఒక ప్రాజెక్టు చేయాలంటే ఫీజిబిలిటే చాలా ముఖ్యం . ఆ రోజు కూడా నేను చెప్పింది ఇన్వెస్టిగేషన్ చేయిస్తానని చెప్పాను తప్ప తప్పకుండా చేస్తానని ఆలోచించకుండా చెప్పలేదు . ఇది కరక్టు కాదని తెలియజేస్తున్నాను .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడున్న సమస్య ముఖ్యమంత్రిగారు చెప్పి మర్చిపోవడం . ప్రభుత్వం దీనిని గురించి పూర్తిగా పట్టించుకోకపోవడం సమస్య . 1998 లో వి . కోట బస్ స్టేషన్ ప్రారంభించేప్పుడు పబ్లిక్‌మీటింగ్‌లో ముఖ్యమంత్రిగారు దీనికి సంబధించిన డైవర్షన్ చేస్తామని వాగ్దానం చేశారు . చెప్పిన వాగ్దానం మేరకు పని ప్రారంభించారు . కానీ మళ్లీ ఆపివేశారు . ఫీజిబిలిటీ చూసుకోకుండా వాగ్దానం చేస్తారండీ ? చేసిన వాగ్దానం మేరకు పని ప్రారంభించారు, ఇప్పుడు ఆపివేశారు . ఆపి నాబార్డ్ నామ్స్ క్రిందకు రాలేదని మంత్రిగారు చెబుతారు . ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ఇంతకుముందు కాంగ్రెస్‌పార్టీ ముఖ్యమంత్రులు చేసిన వాగ్దానాల గురించి మాట్లాడదామని అనుకుంటే వాళ్లులేరు అంటారు . ఎవరూ శాశ్వతం కాదు . భూమిలో బ్రతకడం ఎవరికీ శాశ్వతం కాదు . ముఖ్యమంత్రి ఉద్యోగాలలో ఉన్నవారు ఉంటారు ,

పోతారు . మనుషులు కూడా పోతారు . మనిషి చనిపోకుండా ఉంటారా ? గవర్నమెంట్ అనేది కంటిన్యుయస్ ప్రాసెస్ . ఇంతకుముందు ఉన్న ముఖ్యమంత్రులు చేసిన వాగ్దానాలు కూడా నెరవేర్చే బాధ్యత గడచిన 7 సంవత్సరాల నుండి ముఖ్యమంత్రిగా వున్న మీమీద ఉంది . ఆ కార్యక్రమాలు చేయాలి . తమరు ఈ 7 సంవత్సరాల నుండి చేసిన వాగ్దానాల గురించి మాట్లాడుతున్నాము . 1998 లో మీరు ముఖ్యమంత్రిగా వున్నారు . దానికి సంబంధించిన వాగ్దానం గురించి మాట్లాడడానికి కూడా అవకాశం లేకుండా తప్పించుకునే పోయే ప్రయత్నం చేయవద్దు . మేము అధికారంలోకి వచ్చి సంవత్సరం అయింది . ఈ పర్టిక్యులర్ ఇస్యూపైన పని ప్రారంభించిన తరువాత మళ్లీ ఆపివేసి నాబార్డు నామ్స్ క్రిందకు రాలేదంటే , ప్రామిస్ చేసినపుడు రాలేదా నామ్స్ ? నామ్స్ చూసుకోకుండానే ప్రామిస్ చేస్తారా ?

శ్రీ కె ఇ ప్రభాకర్ ః అధ్యక్షా, నేను మొదటే చెప్పాను . ముఖ్యమంత్రిగారు ఎనౌన్స్ చేసిన దానిని కూడా పరిశీలించాము . తరువాత మాకు తేలింది ఏమిటంటే, దాదాపు 30 మీటర్లు డీప్ కట్టింగ్ చేయాలి కాబట్టి ఫీజిబిలిటీ కాదు . నాబార్డు నామ్స్ ప్రకారం రు 30 వేలు ఎకరానికి ఖర్చు చేయాలి . దీనికి దాదాపు ఎకరానికి రు 1లక్ష పైన అవుతుంది . భవిష్యత్తులో నాబార్డు నామ్స్ ఎకరానికి ఒక లక్ష అయ్యే విధంగా ఒప్పుకుంటే ఇది అవుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

( ఇంటరప్షన్స్ )

మేడమ్ స్పీకర్ ః మీ ప్రొటెస్ట్ ఏమిటో చెప్పండి .

డా ఎన్ తిప్పేస్వామి ః అధ్యక్షా, ఈ కాలువ కుప్పం నియోజకవర్గం కొంగటం వరకు వచ్చి కేవలం పలమనేరు నియోజకవర్గానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఆపడం జరిగిందంటే దీనికి కారణం నేను కాంగ్రెస్ శాసనసభ్యుడిని అయినందున ఈ విధంగా చేయడం జరిగిందని తెలియజేస్తూ, దీనికి నా నిరసనను తెలియజేస్తున్నాను .

## తుంగభద్ర నీటిని కర్ణాటక రాష్ట్రం అక్రమంగా వినియోగించుట

ప్రశ్న నెం . 3( 4962)

సర్వశ్రీ గద్దె బాబూ రావు(చీపురుపల్లి), పల్లె రఘునాథరెడ్డి(నల్లమడ), రమేష్ రాథోడ్(ఖానాపూర్) – గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. కర్ణాటక రాష్ట్రం తుంగభద్ర రిజర్వాయరు నుండి నీటిని తన వాటాకు మించి అక్రమంగా వినియోగించుకుంటున్న విషయం వాస్తవమేనా ?

ఆ. కర్ణాటక రాష్ట్రానికి 94 . 41 టిఎంసిల నీటిని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 49 .59 టిఎంసిల నీటిని కేటాయించిన విషయం వాస్తవమేనా ?

ఇ. కర్ణాటక రాష్ట్రం తనకు కేటాయించిన నీటిలో మార్చి చివరి నాటికి 3 . 6 టిఎంసిల అదనపు నీటిని వినియోగించిన విషయం వాస్తవమేనా ?

ఈ. అయితే, ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖమంత్రి (శ్రీ కడియం శ్రీహరి)ః-**

అ.　అవునండీ .

ఆ.　ప్రతి నీటి సంవత్సరంలో కెడబ్ల్యుడిటి కేటాయింపులు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు వరుసగా 138 .99/212,73.01/21.2 నిష్పత్తిలో ఉంటాయి . తుంగభద్ర బోర్డు రిజర్వాయరులోకి వచ్చి చేరే నీటిని ఆధారంగా చేసుకుని రాష్ట్రాలకు చేసే కేటాయింపులు ప్రతి సంవత్సరం మారుతుంటాయి . 2001-2002 లో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు దామాషా కేటాయింపులు వరుసగా 94 . 408 టిఎంసిలు, 49 .592 టిఎంసిలు .

ఇ .　అవునండీ .

ఈ.　కర్ణాటక రాష్ట్రం తన వాటాకు మించి అక్రమంగా వినియోగించుకుంటున్న తుంగభద్ర బోర్డు రిజర్వాయరు నుండి ఖచ్చితమైన వాటాను పొందడానికి, న్యాయమైన హక్కును సంరక్షించుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకున్నది . ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తుంగభద్ర బోర్డు రిజర్వాయరు నీటి నుండి తన న్యాయమైన వాటాను పొందడానికి కర్ణాటక ప్రభుత్వానికి, తుంగభద్ర బోర్డుకు, కేంద్రనీటి వనరుల మంత్రిగారికి, భారత ప్రధానికి కూడా లేఖలు రాసింది . నిరంతర కృషి వల్ల చివరకు లోటును సరిచేయడానికి కర్ణాటక ప్రభుత్వం తుంగభద్ర రిజర్వాయరు నుండి నీటిని విడుదల చేసింది . ఆ విధంగా, నీటి సంవత్సరంలో 49 . 592 టిఎంసి దామాషా కేటాయింపుకు గాను 2002, మే వరకు 49 . 474 టిఎంసిల నీటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పొందింది .

శ్రీ గద్దె బాబూరావు ః అధ్యక్షా, గడచిన కొన్ని సంవత్సరాల నుండి ప్రకృతి సహకరించని, వర్షాలు లేని పరిస్థితిలో భూగర్భజలాలు పూర్తిగా అడుగంటి పోయిన పరిస్థితిలో త్రాగడానికి ఇబ్బంది పడుతున్న మాట వాస్తవం . అయితే రాయలసీమ ప్రజలకు జీవనాడిగా ఉన్న తుంగభద్ర ప్రాజెక్టు ఆంధ్ర, కర్ణాటకలకు సంబంధించిన ఉమ్మడి ప్రాజెక్టు . ఈ ప్రాజెక్టు నిర్వహణ, నీరు పంపిణీ చేసుకోడానికి ఒక బోర్డు ఏర్పాటుచేసిన మాట వాస్తవమేనా ? ఈ బోర్డులో ఆంధ్రరాష్ట్రం తాలూకు అధికారులు కర్ణాటక అధికారులు సమాన నిష్పత్తిలో ఉండి, కేంద్రప్రభుత్వం నుండి కార్యదర్శిని వేశారు . ఈ తుంగభద్ర రిజర్వాయరు సామర్థ్యం ఎన్ని టిఎంసిలు ? ఇందులో ఆంధ్రప్రదేశ్ వాటా ఎంత ? నీరు తక్కువ వచ్చినపుడు మన వాటా ఎంత ? ఎంత ఇస్తున్నారు, ఎంత అక్రమంగా వాడుకుంటున్నారు ? రెండవది మొన్న మార్చి నాటికి నీళ్లు అదనంగా 3 . 5 టిఎంసి ఎక్కువగా వాడుకున్నారు . దీనిపై మన ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ? ఈ సమస్య కొన్ని సంవత్సరాల నుండి రెండు రాష్ట్రాలకు మధ్య వున్న నదులలో ఆక్రమ నీటివాడకం ముఖ్యంగా మనం ఎగువ గా ఉండడం వలున జరుగుతున్నది . దీనిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను .

ఉ. 9.00

శ్రీ కడియం శ్రీహరి ః అధ్యక్షా, తుంగభద్ర రిజర్వాయర్ ఒరిజినల్ స్టోరేజ్ కెపాసిటీ 133 టి.ఎం.సి. కాని, కొంత సిల్టేషన్ వల్ల, 1993 సర్వే ప్రకారం దాని కెపాసిటీ 111.5 టి.ఎం.సి.లకు మారిపోయింది. అయితే ప్రతి సంవత్సరం ఆ రిజర్వాయర్‌లోకి వచ్చే నీటిని బట్టి 2/3, 1/3 రేషియోలో కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు ఆ వాటర్‌ను ఎలొకేట్ చేస్తూ వుంటారు. గత సంవత్సరం కర్ణాటక ప్రభుత్వం తనకు ఎలొకేట్ చేసిన వాటర్ కంటె ఎక్కువ వాటర్‌ను డ్రా చేసింది. అయితే వాస్తవంగా మనకు రావలసిన దామాషాలో వాటర్‌ను ఆ తరువాత పర్స్యూ చేసి తీసుకోవడం జరిగింది. రెండు రాష్ట్రాలకూ సంబంధించిన వాటర్‌ను లెఫ్ట్ స్లూయిస్ నుంచి అనధికారికంగా డ్రా చేసుకున్నారు. దానిని కేంద్ర మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకురావడం జరిగింది.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి ః మేడమ్ స్పీకర్, కర్ణాటక ప్రభుత్వం తుంగభద్ర బోర్డు రిజర్వాయర్‌లోని నీటిని అదనంగా, అక్రమంగా వాడుకుంటున్న మాట వాస్తవమని మంత్రి గారు చెప్పారు. ఇకపైన అయినా వారు అలా వాడుకోకుండా వుండే విధంగా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందా? తుంగభద్ర బోర్డు రిజర్వాయర్ నుండి ఆంధ్ర ప్రదేశ్‌కు 49.592

టి.ఎం.సి.ల నీటిని కేటాయించడం జరిగిందనే మాట మంత్రిగారు చెప్పారు. ఆ విధంగా కేటాయించిన నీటిని సక్రమంగా వాడుకోవడానికి, చివరి ఆయకట్టదారులకు నీరు అందే విధంగా ప్రభుత్వం ఆధునికీకరణ చర్యలు ఏమైనా చేపట్టిందా?

డా. ఎం.వి.మైసూరా రెడ్డి (కమలాపురం): మేడమ్ స్పీకర్, మంత్రిగారి సమాధానం చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నట్లుగా వుంది. తుంగభద్ర డ్యామ్‌లో ప్రోరేటా బేసిస్, క్రెడిబిలిటీ అవార్డ్ మొదలైన వాటి గురించి చెప్పారు, నేను ఒప్పుకుంటాను. కాని వారు ఎక్కువ నీటిని డ్రా చేసుకుంటున్న విషయం మంత్రిగారి దృష్టికి నేను తీసుకురావడం కూడా జరిగింది. లాస్ట్ సెషన్ మార్చిలో తుంగభద్ర డ్యామ్ నుంచి మన వాటాగా వున్న నీటిని కూడా వారు డ్రా చేస్తున్నారు, కర్నూలులో మంచి నీటి సమస్య రాబోతోంది, కొంచం ఆలోచన చేయండని మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను. వారు 'అటువంటిది ఏమీ లేదు, మనకొచ్చే నీటిని మనం డ్రా చేసుకుంటామని' అన్నారు. నేను క్లారిఫికేషన్ అడుగుతాను అంటే, 'అక్కర లేదు, మేము చూస్తామని' అన్నారు. ఆ తరువాత 10, 15 రోజులలో మంచి నీటి సమస్య రావడం జరిగింది. మంచినీటి సమస్య మీద యాక్షన్ తీసుకున్న విషయం గురించి వారు ఒప్పుకున్నారు. తుంగభద్ర బోర్డుకు, కర్ణాటక ప్రభుత్వానికి, యూనియన్ మినిస్టర్‌కు, భారత ప్రధానికి లేఖలు వ్రాసి భద్ర రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయించుకున్నామని మంత్రిగారు సమాధానంలో చెప్పారు.

ముఖ్యంగా నేను మంత్రిగారి దృష్టికి తీసుకొచ్చేదేమిటంటే, ఇంజనీర్-ఇన్-చీఫ్ గారు 10 రోజులకు ఒకసారి రిపోర్ట్ పంపిస్తారు. 10వ రోజున, 20వ రోజున, 30వ రోజున, రిపోర్ట్ పంపిస్తారు. అలా పంపించినపుడు మన వాటా వారు ఎట్లా వాడుకున్నారనే ప్రశ్న వస్తుంది. మనకు తక్కువ వాటర్ వచ్చినపుడు మంత్రిగారు కాని, మన ముఖ్యమంత్రి గారు కాని, మన ఇంజనీర్-ఇన్-చీఫ్ గారు కాని ఏమి యాక్షన్ తీసుకున్నారు అనేది వివరించమనండి. అక్కడ మంచి నీటి సమస్య వచ్చిన తరువాత తీసుకున్నారు కాని, ఇంజనీర్-ఇన్-చీఫ్ గారి రిపోర్ట్‌ను ఆధారంగా చేసుకుని ఎందుకు చర్యలు తీసుకోలేదు. ఒకవేళ తీసుకుని వుంటే, ఏమి చర్యలు తీసుకున్నారు?

తరువాత, మంత్రిగారు ఒకసారి ఈ డ్రాయల్స్‌ను పరిశీలిస్తే, లో లెవెల్ కెనాల్‌కు, హై లెవెల్ కెనాల్‌కు మన వాటాగా వచ్చే నీటిని కూడా వారే వాడారు. 31-5-2002 వరకు వున్న డ్రాయల్స్ చూస్తే, రైట్ బ్యాంక్ లో లెవెల్ కెనాల్, హై లెవెల్ కెనాల్ నుంచి ఎక్కువ వాటర్ వాడారు, 2.375 టి.ఎం.సి.ల నీటిని -- కె.సి. కెనాల్‌కు, ఆర్.డి.ఎస్. కెనాల్‌కు వాడవలసిన నీటిని డ్రా చేయకపోవడంవల్లే నష్టం జరిగింది. ఆ విధంగా డ్రా చేయకుండా ఎందుకు వున్నారు? మీరు బోర్డ్‌ను రిక్వెస్ట్ చేసి కె.సి. కెనాల్‌కు, ఆర్.డి.ఎస్. కెనాల్‌కు వాటర్ ఎందుకు ఇప్పించలేదు ? అలా ఇప్పించి వుంటే, కర్ణాటక వారు వాడే అవకాశమే లేదు.

మూడో విషయం ఏమిటంటే, లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ మీద తుంగభద్ర బోర్డ్‌కు కంట్రోల్ లేదని చెప్పారు. అట్లా లేనపుడు మన శాసన సభ ఒక రిజల్యూషన్ పాస్ చేసి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపి, లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌ను తుంగభద్ర బోర్డు క్రిందకు తీసుకొచ్చే ఆలోచనను మన ప్రభుత్వం చేసిందా ?

శ్రీ ఎం.శిఖామణి (కోడుమూరు): మేడమ్ స్పీకర్, కర్ణాటక వారు వాటర్‌ను అక్రమంగా వాడుకుంటున్న మాట వాస్తవమే కాని, మన స్టేట్ విషయానికి వస్తే, మన బోర్డర్ ఏరియాలలో రావలసిన వాటర్‌ను మా గౌరవ మంత్రి మోహన్ రెడ్డి గారు రాకుండా చేసారు. నా కాన్‌స్టిట్యుయెన్సీలో టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీరు రాకుండా చేసారు. ఈ పుణ్యమంతా తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాతనే, మంత్రిగారు మోహన్ రెడ్డిగారు వచ్చిన తరువాతనే జరిగింది. చివరి ఆయకట్టదారులకు నీరు లేకుండా అన్యాయం చేసారు.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డి ః అధ్యక్షా, 620 క్యూసెక్కుల నీరు తుంగభద్ర డ్యామ్ నుండి, అంటే, 230 కి.మీ. దూరం నుండి రావాలి. వారు అది చెప్పకుండా తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత జరిగిందని అంటున్నారు. గౌరవ సభ్యులు చెప్పేది చాలా తప్పు.

శ్రీ ఎం.శిఖామణి ః అధ్యక్షా, నాకు ఒక అవకాశం ఇస్తే, నేను ఫిగర్స్‌తో సహా ప్రూవ్ చేస్తాను.

MADAM SPEAKER: Without giving notice, you cannot speak like that.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి (మడకశిర)ః అధ్యక్షా, తుంగభద్ర బోర్డు రిజర్వాయర్ నుంచి రావలసిన నీటిని మనం పూర్తిగా డ్రా చేసుకోకపోవడంలో ప్రభుత్వం యొక్క అలసత్వం స్పష్టంగా కనిపిస్తోంది, ప్రభుత్వం కూడా అది ఒప్పుకుంది. అంతే కాకుండా ఈ తుంగభద్ర డ్యామ్ సిల్ట్‌వల్ల పూడిపోయింది. ఆ నీరు సర్‌ప్లస్ అవుతున్నాయి. ఆ నీటిని కర్ణాటక వారు ఉపయోగించుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అలా కాకూడదంటే ఒక ఫ్లడ్ ఫ్లో కెనాల్, పారలెల్ కెనాల్ నిర్మాణం చేసుకొని, బళ్లారి, అనంతపురం జిల్లాలు ఉపయోగించుకోవాలనే ప్రతిపాదన వుంది. ముఖ్యమంత్రి గారు కర్ణాటక ముఖ్యమంత్రి గారితో మాట్లాడతామనే హామీ ఇచ్చారు. ఇంత జాప్యం జరుగుతోంటే, అక్కడ స్పెషల్ ప్యాకేజ్ ప్రకటించారు.

బళ్లారి జిల్లా వారు డ్రా చేసుకునే డేంజర్ వుంది. నేను మంత్రి గారిని అడిగేది, ఆ సిల్ట్ ఏదైతే వుందో, ఆ నీటిని ఉపయోగించుకోవడానికి, ఫ్లడ్ ఫ్లో కెనాల్ నిర్మాణం కోసం ఇంతకు ముందు ఏదైతే కమిట్ అయ్యారో ఆ ప్రకారంగా కర్ణాటక ప్రభుత్వంతో నేరుగా చర్యలు ప్రారంభించే ఆలోచన చేసి, కార్య రూపాన్ని ఎప్పటిలోగా ప్రారంభిస్తారు?

( శ్రీ ఎం.శిఖామణిచే తీవ్ర అంతరాయం )

MADAM SPEAKER: No, I will not allow. You cannot speak like that without giving notice.

శ్రీ కడియం శ్రీహరి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ మైసూరా రెడ్డి గారు ఒక ముఖ్యమైన అంశాన్ని లేవనెత్తారు. తుంగభద్ర బోర్డు కంట్రోల్‌లో తుంగభద్ర రిజర్వాయర్‌కు సంబంధించిన రైట్ బ్యాంక్ కెనాల్స్ మీద మానిటరింగ్ వుంది, లెఫ్ట్ బ్యాంక్ కెనాల్స్ మీద మానిటరింగ్ లేదు. 1956 లో కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ ఆ రకంగా తీర్పు ఇవ్వడం జరిగింది. ఆ తరువాత ఆ అగ్రిమెంట్ రివైవ్ చేయమని, లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ స్లూయిస్‌లను తుంగభద్ర బోర్డ్ కంట్రోల్‌లో వుంచమని ప్రతిపాదన పెట్టడం జరిగింది. ఆ ప్రతిపాదనను వారు ఒప్పుకోలేదు, అది రిజక్ట్ చేయబడింది. మరొకసారి ఫ్రెష్‌గా టేకప్ చేయమని చెప్పారు, అందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరమూ లేదు. లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌కు సంబంధించిన స్లూయిస్‌లను కూడా తుంగభద్ర బోర్డు కంట్రోల్‌లో వుంచేందుకు తగిన చర్యలు తీసుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.9.10

వాస్తవంగా కర్నాటక ప్రభుత్వం పోయిన సారి 3.455 టి.ఎమ్.సి.ల ఎక్సెస్ వాటర్‌ని తీసుకొంది.

(అంతరాయం)

శ్రీ ఎమ్. శిఖామణి మరియు శ్రీ ఎమ్. మారెప్ప (పోడియం వద్దకు వచ్చి) జిల్లా మంత్రిగారు నీటిని అమ్ముకొంటున్నారు

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- దయచేసి కూర్చోండి. మీరు సభ్యునిపైన ఆరోపణ చేసేప్పుడు నోటీసు ఇచ్చి మాట్లాడండి. శాసనసభలో ఎట్లాపడితే అట్లా మాట్లాడతారా? ఇప్పుడు మంత్రి గారు సమాధానము చెపుతున్నారు.

(పోడియం వద్ద వున్న సభ్యులు తమ తమ సీట్లలో కూర్చున్నారు)

శ్రీ కడియం శ్రీహరి :- వేసవి కాలంలో కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల మంచినీటి అవసరాలు తీర్చడానికి మన వాటా క్రింద 2.897 టి.ఎమ్.సి.ల నీటిని పొదుపు చేసుకోవడం జరిగింది. అయితే, కర్నాటక ప్రభుత్వం 3.455 టి.ఎమ్.సి.ల నీటిని అదనంగా ఉపయోగించుకోవడం జరిగింది. మైసురారాడ్డి గారు మాట్లాడుతూ, కర్నూలు జిల్లాలో నీటి ఎద్దడి వచ్చినప్పుడే ఈ విషయం గుర్తుకి వచ్చిందా అని అన్నారు. అది వాస్తవం కాదు. ప్రతి పది రోజులకు ఒకసారి మాకు వచ్చే రిపోర్టుని బేస్‌గా తీసుకొన్నాము. ఆంధ్రప్రదేశ్ ఇ.ఎన్.సి. గారు తుంగభద్ర బోర్డులో మెంబర్‌గా ఉన్నారు. ఆయన తుంగభద్ర బోర్డు దృష్టికి తెచ్చారు. అప్పటికప్పుడు మేము మానిటర్ చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. కర్నూలు, మెహబూబ్ నగర్ జిల్లాల్లో మంచినీటి సరఫరా చేయడానికి కర్నాటకపై వత్తిడి తీసుకువచ్చి భద్రా రిజర్వాయర్ నుండి నీటిని తీసుకోవడం జరిగింది. రఘువీరారెడ్డి గారు మాట్లాడుతూ, సిల్ట్‌వల్ల మనకు సర్‌ప్లస్ అవుతోందని అన్నారు. హై లెవల్ ప్యార్లల్ కెనాల్ పరిశీలనలో ఉంది. దీని విషయమై మన ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి గారు అనేకసార్లు కర్నాటక ముఖ్యమంత్రి గార్కి లేఖలు వ్రాయడం జరిగింది. హై లెవల్ ప్యార్లల్ కెనాల్ గురించి కర్నాటక ప్రభుత్వం అనుమతి ఇచ్చే విధంగా వత్తిడి తీసుకురావడానికి తప్పకుండా మీతో కలిపి ఒక డెలిగేషన్‌ని కర్నాటకకు తీసుకు వెళతానని తెలియజేస్తున్నాను.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి :- కె.సి. కెనాల్‌కి, ఆర్.డి.ఎస్.కి నదిలోనికి నీరు వదిలిన నీటిని 2.375 టి.ఎమ్.సి. నీటిని మీరు విడుదల చేయిస్తే బాగుండేది. నీరు ఎందుకు విడుదల చేయించలేకపోతున్నారు. ఎందుకు చర్యలు తీసుకోలేకపోయారు. మీకు పదిరోజులకు ఒకసారి రిపోర్టు వస్తుంది కదా. దానికి మీరు సమాధానము చెప్పాలి కదా.

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి (తాడిపత్రి):- హై లెవల్ ప్యార్లల్ కెనాల్ గురించి గత 7 సంవత్సరాలుగా సభలో చర్చకు వస్తోంది. ప్రతిసారి ప్రభుత్వం ఇదే మాదిరిగా చెపుతోంది. ఇది ఎమ్.ఎల్.ఏ.లతోనూ, ఆఫీసర్లతోనో డెలిగేషన్ తీసుకువెళ్లి పరిష్కరిస్తే అయ్యేది కాదు. మన ముఖ్యమంత్రిగారు కర్నాటక ముఖ్యమంత్రి గారితో పలు విషయాలపై చర్చించారు. దురదృష్టవశాత్తు ఈ విషయం మాత్రం చర్చించడం లేదు. ఈ డెలిగేషన్స్ వల్ల లాభం లేదు. మన ముఖ్యమంత్రి గారు కర్నాటక ముఖ్యమంత్రి గారితో మాట్లాడి ఈ విషయాన్ని సెటిల్ చేస్తారా ? లేదా? అఖిలపక్షాన్ని తీసుకువెళితే లాభాము లేదు.

శ్రీ కడియం శ్రీహరి:- హై లెవల్ ప్యార్లల్ కెనాల్ గురించి రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నది. ముఖ్యమంత్రిగారు స్వయంగా లేఖ వ్రాశారు. కర్నాటక ముఖ్యమంత్రి గారితో స్వయంగా టెలీఫోన్ ద్వారా సంప్రదించారు.

(అంతరాయం)

శ్రీ జె.సి.దివాకరరెడ్డి:- నో... నో.. మంత్రి గారు సభని తప్పుద్రోవ పట్టిస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఈ విషయమై ఆయనతో మాట్లాడలేదు. It is wrong.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, నా ముందే కర్నాటక ముఖ్యమంత్రి గారితో స్వయంగా టెలీఫోన్ ద్వారా మన ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. రఘువీరారెడ్డి గారు చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తారా, ఒక డెలిగేషన్‌ని కర్నాటక తీసుకు వెళతారా అని ఆయనంటే తప్పకుండా తీసుకువెళతామని నేను చెపుతున్నాను. ఈ ప్రభుత్వం హై లెవల్ ప్యార్లల్ కెనాల్ గురించి కర్నాటక ప్రభుత్వంతో చర్చలు జరిపి, చిత్తశుద్ధితో ఆ స్కీమ్‌ని మనం సాధించే విధంగా ప్రయత్నం చేద్దాము. ముఖ్యమంత్రి గారు స్వయంగా కర్నాటక ముఖ్యమంత్రి గారితో మాట్లాడారు. మళ్లీ మాట్లాడిస్తామని తెలియజేస్తున్నాను.

SRI J.C. DIWAKARA REDDY: We do not want delegation. Let the Chief Minister talk to the Karnataka Chief Minister.

MADAM SPEAKER: Let him complete his answer.

శ్రీ కడియం శ్రీహరి:- మైసూరారెడ్డి గారు ఆర్.డి.ఎస్.కి, కె.సి. కెనాల్‌కి వాటర్ తక్కువగా రిలీజ్ చేశారని అన్నారు. వాస్తవంగా ఆర్.డి.ఎస్., కె.సి. కెనాల్‌కి సమ్మర్‌లో డ్రింకింగ్ వాటర్ రిలీజ్ చేయడానికి కొంత వాటర్‌ని స్టోర్ చేసుకోవడం జరుగుతోంది. ఆర్.డి.ఎస్. ద్వారా మహబూబ్‌నగర్ జల్లాకి డ్రింకింగ్ వాటర్ నిమిత్తం ఇస్తాము. మనకు ఇచ్చిన కొంత నీటిని రిజర్వాయర్‌లో స్టోర్ చేసుకోవడం జరిగింది. దానిని వేసవి కాలంలో రిలీజ్ చేస్తాము.

డా.ఎమ్.ఎస్. పార్థసారధి (కదిరి):- అధ్యక్షా, ఈ ప్యార్లల్ కెనాల్ అనంతపురం జిల్లాకి వరప్రసాదం లాంటిది. ఇక్కడ తెలుగుదేశం ప్రభుత్వం, అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. వాదోపవాదాలకు తావు లేకుండా ఇద్దరు కలిసి కూర్చొని మొత్తం మీద పని జరిపించుకొంటే తప్ప ప్రయోజనం ఉండదు. దీంట్లో రాజకీయాలకు తావు లేదు. కొంత మంది తెలుగుదేశం, కాంగ్రెస్ శాసనసభ్యులు కలిసి వెళ్లి కర్నాటకలో కూర్చొని చర్చించి సమస్యను పరిష్కరిస్తే తప్ప పని జరగదు. ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని చాలాసార్లు మాట్లాడి సాధించాల్సినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:- దీంట్లో రాజకీయాలు అవసరం లేదు. తప్పకుండా కర్నాటక ప్రభుత్వంతో చర్చించి రాయలసీమకి మేలు జరిగేట్లు అందరం కలిసి పనిచేద్దాము.

శ్రీ జె.సి.దివాకరరెడ్డి :- ఇది రాజకీయంగా తీసుకోవలసిన నిర్ణయం. సద్భావంగా కర్నాటక ముఖ్యమంత్రి గారు, మన ముఖ్యమంత్రి గారు కూర్చొని మాట్లాడితే కార్య క్రమాలు జరుగుతాయి. తరువాత అధికారులు వారు చేయాల్సిన కార్యక్రమాలు వారు చేస్తారు.

శ్రీ కె.జయరామ్ (సింగనమల):- అధ్యక్ష, ఈ ప్రశ్న తుంగ భద్రా జలాలకు సంబంధించింది. ప్యార్లల్ కెనాల్ గురించి మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో అనేక పర్యాయాలు మాట్లడడం జరిగింది.

(అంతరాయం )

కొంచెం ఓపిక వహించండి. మాకూ మాట్లాడడానికి హక్కు ఉంది. సోనియాగాంధీ గారు అనంతపురం జిల్లా వచ్చినప్పుడు మేము రిప్రజంటేషన్ ఇచ్చాము. కర్నాటకలో కాంగ్రెస్ పార్టికి సంబంధించిన ముఖ్యమంత్రి ఉన్నారని, దయచేసి ఈ విషయంలో మీరు చొరవ తీసుకొండని విజ్ఞప్తి చేస్తే, ఆవిడ తప్పకుండా చేద్దామని అన్నారు. అప్పుడు వీరు (కాంగ్రెస్ పార్టీ) కూడా ఉన్నారు. వారికి ఈ విషయం తెలుసు. ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ఇరిగేషన్ మంత్రి గారు చెప్పారు. ముఖ్యమంత్రి గారు కర్నాటక ముఖ్యమంత్రి గారితో సంప్రతించిన విషయం అందరికి తెలుసు. అక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలో

ఉన్నందున దీనిని రాజకీయ అంశంగా తయారు చేయకుండా సాల్వ్ చేయాల్సిన బాధ్యత వారిపై ఉంది. వారు ఇనీషియేటీవ్ తీసుకొంటే సరిపోతుంది. కాంగ్రెస్ అధ్యక్షురాలికి రిప్రజంటేషన్ ఇచ్చాము. తప్పకుండా పరిశీలించి యాక్షన్ తీసుకొంటామని ఆమె అందరి సమక్షంలో చెప్పడం జరిగింది. వారి ప్రయత్నం వార్ని చేయనీయండి, ప్రభుత్వం తరఫున ప్రయత్నం వీరు చేస్తారు.

Dr. Y .S. RAJASEKHARA REDDY: Madam Speaker, I want the Government to categorically understand that this problem is not between two political parties. This is something between two State Governments. కేవలం మీ ముఖ్యమంత్రి గారు ఉన్నారని మమ్మల్ని వెళ్లి కోరాలంటే are we in Government? This is definitely not between political parties at all. జయరామ్ గారు అంటున్నారు. It is not between political parties. ముఖ్యమంత్రి గారు తాను కర్నాటక ముఖ్యమంత్రి గారితో మాట్లాడతానని ఈ సభలో క్యాటగారికల్‌గా అస్యూరెన్స్ ఇచ్చారు. I will do my best to see that this gets materialised. మేమనేదేమంటే, తుంగభద్రా డ్యామ్ సిల్ట్ అవడం వల్ల టోటల్ వాటర్ స్టోరేజీ తీసుకోడానికి ఇబ్బంది అవుతోందని, వెనుకబడిన ప్రాంతాలైన బళ్లారి, అంతంపురం జిల్లాలకు కొంత మేర నీరు వచ్చేందుకు ఈ పథకం ఉపయోగపడుతుంది. కాబట్టి మీరు ఇనీషియేటీవ్ తీసుకోవాలని ఇక్కడ ముఖ్యమంత్రి గార్ని అడగడం జరిగింది. ఇక్కడే కాక ఫ్లోర్ లీడర్స్‌తో కలిసి వెళ్లి కుడా మాట్లాడడం జరిగింది. ఆయన తప్పకుండా మాట్లాడతామని అన్నారు. సంవత్సరాలు దాటిపోతున్నా పనులు కాలేదు. మళ్లీ ముఖ్యమంత్రి గారు కర్నాటక ముఖ్యమంత్రి గారితో ఎప్పటిలోపు మాట్లాడతారు? కచ్చితమైన టైమ్ లిమిట్ పెట్టుకొని చేస్తారా ? లేదా? చెప్పండి.
ఉ.9.20

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ప్యార్లల్ కెనాల్ గురించి కర్నాటక ప్రభుత్వంతో ఏరకమైన ఉత్తర ప్రత్యుత్తరాలను నిర్వహించిందో, ఏ రకమైన చర్చలు జరిపిందో వాటికి సంబంధించిన ఫైళ్లను మీ సమక్షంలో పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము. ఎన్ని సార్లు ముఖ్యమంత్రి గారు లెటర్స్ వ్రాశారో, ఎన్ని సార్లు స్వయంగా మాట్లాడారో అన్నది మీకు అప్పుడు తెలుస్తుంది. కర్నూలు జిల్లాకి రావాల్సిన వాటర్‌కి సంబంధించి నాలుగు సార్లు కర్నాటక ముఖ్యమంత్రి గారితొ ఆయన మాట్లాడారు. ప్యార్లల్ కెనాల్ గురించి శ్రీ జె.సి. దివాకరరెడ్డి గారితో కలిసి నేను కుడా ముఖ్యమంత్రి గారి దగ్గరకి వెళ్లినప్పుడు, ముఖ్యమంత్రి గారు స్వయంగా ఇనీషియేటీవ్ తీసుకొని మాట్లాడతానని చెప్పి మాట్లాడడం జరిగింది. మీరు చెప్పినట్లు రెండు పార్టీల మధ్య రాజకీయం అవసరం లేదు. అందరం కలిసి రాయలసీమ ప్రాంతానికి న్యాయం చేయడానికి వీలుగా, కర్నాటక ప్రభుత్వంపైన మన ం, మన ప్రభుత్వ పరంగా వత్తిడి తీసుకురావడానికి ప్రయత్నం చేద్దాము. ముఖ్యమంత్రి గారు, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో చాలా స్పష్టమైన అభిప్రాయంతో ఉంది. అక్కడ సిల్‌టేషన్ జరిగిన మాట వాస్తవం. రిజర్వాయర్ కెపాసిటి 135 టి.ఎమ్.సి. ల నుండి 111 టి.ఎమ్.సి. లకు పడిపోయింది. ప్రతి సంవత్సరం సర్‌ప్లస్ వాటర్ అవుతోంది. ఆ సర్‌ప్లస్‌లో మనకు వాటా ఉంది. దాన్ని ఉపయోగించుకొనే అవకాశం ఉంది. ప్యార్లల్ కెనాల్ ద్వారా అనంతపురం జిల్లాని ఆదుకోవాల్సిన అవసరం ఉంది. We are committed for parallel canal. Please co-operate. We will definitely talk with the Karnataka Government and we will take up with the Karnataka Government.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- టైమ్ బౌన్డ్ ప్రోగ్రామ్ పెట్టుకోండి. ప్రతిసారి మాట్లాడతాము, మాట్లాడతామని మాట్లాడరు. అసలు మీరెప్పుడు వారితో మాట్లాడతారు. అది అసలు ఔతుందో, కాదో చెప్పాలి.

శ్రీ కడియం శ్రీహరి:- రాజశేఖరరెడ్డి గారు, ఆగస్ట్ లోపు ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు. మనం డెలిగేషన్‌గా ముందు వెళదాము. అవసరమనుకొంటే ముఖ్యమంత్రి గారు కూడా స్వయంగా వెళతారు. ఆగస్టు లోపు నిర్దిష్టమైన కార్యక్రమం మనం రూపొందించుకొందాము.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి :– మన డెలిగేషన్ అవసరం లేదు. ముఖ్యమంత్రి గారే స్వయంగా మాట్లాడాలి. ఆగస్టో, సెప్టెంబరో, ఒక కచ్చితమైన డేట్ ఇవ్వండి. ఆ డేట్ ప్రకారంగా కార్యక్రమం చేస్తే బాగుంటుంది.

శ్రీ కడియం శ్రీహరి:– ఆగస్ట్ మొదటి వారంలో ఇరిగేషన్ మినిస్టర్స్ వెళుతున్నాము. మాతో అనంతపురం జిల్లాకి సంబంధించిన రిప్రజంటేటివ్‌లు వస్తే వారిని కూడా తీసుకువెళతాము. ముఖ్యమంత్రి గారు వారి సమయం చూసుకొని, కర్నాటక ముఖ్యమంత్రి గారితో మాట్లాడే విధంగా ఈ సమస్యను పరిష్కరించే విధంగా, చర్యలు తీసుకొంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :– అధ్యక్షా, నేను ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టి డిస్కస్ చేశాను. శ్రీ వెంకటేశ్వరరావు గారు ఆనాడు మంత్రిగా ఉన్నప్పుడు, కర్నాటక ముఖ్యమంత్రి గారు వారి ఇరిగేషన్ మంత్రి గారితో కోఆర్డినేట్ చేసుకొండని చెప్పారు. అప్పుడు నేను మాట్లాడాను. తరువాత, శ్రీహరి గారు మంత్రైన తరువాత మళ్లీ కో–ఆర్డినేట్ చేయమని చెప్పాను. ఇది రెండు రాష్ట్రాలకు సంబంధించింది. కర్నాటక వల్ల అన్యాయం జరుగుతోందని నా దగ్గరకు ఎమ్.ఎల్.ఏ.లు వచ్చి చెప్పారు. కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఏ.లు కూడా వచ్చి చెప్పారు. అనంతపూర్‌లో ఇన్‌సిడెంట్స్ జరుగుతున్నాయని రఘువీరారెడ్డి గారు చెప్పారు. నేను ఈ సమస్యని సాల్వ్ చేయమని కర్నాటక ముఖ్యమంత్రి గారితో మాట్లాడాను. అయినప్పటికీ ఆయన ముందుకు రాలేదు. ఇరిగేషన్ మినిస్టర్ గారు చెప్పినట్లు, రాజశేఖరరెడ్డి గారు కాంగ్రెస్ పార్టీకి చెందినవారు. కర్నాటక ముఖ్యమంత్రి గారు కాంగ్రెస్ పార్టీకి చెందిని వారు. ఇద్దరి పార్టీలు ఒకటే. దీంట్లో సందేహం లేదు. తెలుగుదేశం పార్టీ ఈ రాష్ట్ర హక్కుల కోసం పోరాడుతోంది. ఆల్‌మట్టి వివాదం కోర్టులో ఉంది. దీని విషయమై కూడా ఫైట్ చేస్తున్నాము. మీకు(కాంగ్రెస్) ఈ రాష్ట్రంపై ఏ మాత్రం అభిమానం ఉన్నా మీ ఇన్‌ఫ్లూయన్స్‌ని ఉపయోగించండి. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి వచ్చినప్పుడు అందరం ఒకటౌదాము. ఇక్కడ రాజకీయం చేయకండి. అవసరమైతే మీ పార్టీ ప్రెసిడెంట్‌కి చెప్పి ఈ సమస్యను ఏ విధంగా పరిష్కరించాలో, ఆ విధంగా పరిష్కరించడానికి దోహదం చేయండి. రాజకీయాలు అనవసరమని తెలియజేస్తున్నాను. రెండు రాష్ట్రాలకు అనుకూలంగా ఉండే ఇష్యూల విషయంలో మీరు ముందుకు రావడం లేదు. మొన్న ముడు టి.ఎమ్.సి.ల తుంగభద్ర నీటిని త్రాగునీటి నిమిత్తం అడిగాము. ఆ మూడు టి.ఎమ్.సి.ల నీటిని కర్నాటక ప్రభుత్వం వాడితే, దాని విషయమై కర్నాటక ముఖ్యమంత్రి గారితో పది సార్లు ఫోన్ చేశాము. మాకు రావాల్సిన రైట్‌ఫుల్ షేర్‌ని వారు వాడారు. ఇది మంచిది కాదు. ఈ రోజు కర్నూలు జిల్లా త్రాగునీటి విషయంలో తీవ్రమైన ఇబ్బందిలో ఉందని చాలా సమస్యలు వస్తున్నాయని పది, పన్నెండు పర్యాయాలు చెప్పినప్పుడు వేరే రిజర్వాయర్ నుండి ఆ నీటిని వదిలి పెడతామని చెప్పారు. మనం లోయర్ రైపేరియన్‌లో ఉన్నాం. కాబట్టి, ఆ ప్రభుత్వం మనలను అన్ని విధాల అన్యాయం చేయాలని ప్రయత్నం చేస్తోంది. నేను ముఖ్యమంత్రిగా ఉండి ఏ విధంగా ఎదుర్కోవాలో ఆవిధంగా ఎదుర్కొంటున్నాను. దీంట్లో రాజీ లేదు. ఈ విషయంలో దయచేసి మీ ( కాంగ్రెస్) ఇన్‌ఫ్లూయన్స్‌ని ఉపయోగించండి. ఔనన్నా కాదన్నా మీది కాంగ్రెస్ పార్టీ, కర్నాటకలో అధికారంలో కాంగ్రెస్ పార్టీనే ఉంది. మీది ఆల్ ఇండియా పార్టీ. ఆ విధంగా ఆలోచించి మన రాష్ట్రానికి అన్యాయం జరగకుండా కాపాడడానికి ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీ వార్ని కోరుతున్నాను.

SRI Y.S. RAJASEKHARA REDDY: Can I say that the Chief Minister is so irresponsible in his statement? అక్కడ ఉంది మీ ముఖ్యమంత్రి గారని ఈ ముఖ్యమంత్రి గారు అంటున్నారు. మేము ఆ ముఖ్యమంత్రి గారికి ఓట్లు వేశామా? మా ముఖ్యమంత్రి గారు ఎవరంటే నారా చంద్రబాబునాయుడుగారా లేక కృష్ణ గారా. ఈయన ఇంత ఇరెస్పాన్సిబుల్‌గా మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ. అక్కడ కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి గారు ఉన్నారు. ఆయన గడచిన రెండున్నర సంవత్సరాలుగా అక్కడ ఉన్నారు. అంతకు ముందు 5 సంవత్సరాలు ఈయన (శ్రీ చంద్రబాబునాయుడు), దేవగౌడ చక్రాలు తిప్పిన రోజున అక్కడ అల్‌మట్టి డ్యామ్ ఎత్తు పెంచారు. మీరప్పుడు ఎక్కడ నిద్రపోతున్నారండి. మీరు దేవగౌడని ప్రధానమంత్రిని చేసిన తరువాత అల్‌మట్టి డ్యామ్ ఎత్తు పెంచారు. ఆ రోజు మీరు పూర్తిగా నిద్రపోతున్నట్లు లెఖ్క. అప్పుడు మీరిక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నారు కదా.

ఉ.9.30

సమస్య అది కాదు. మీరు సమస్యను డైల్యూట్ చేయవద్దు. రాష్ట్రానికి సంబంధించిన ప్రయోజనాలను కాపాడే విషయంలో మేమెప్పుడూ, ఎక్కడా కూడా వెనుకకుపోవడంలేదు. కర్ణాటక రాష్ట్రానికి సంబంధించి అక్కడ కాంగ్రెసు పార్టీ, జనతాదళ్ , బిజెపి పార్టీ మొదలైన పార్టీలు ఉన్నాయి. ఐతే కర్ణాటకకు సంబంధించిన ఇంట్రెస్ట్ల విషయమై వారంతా ఒకటౌతారు. అందుకోసం వారంతా ప్రయత్నం చేస్తారు. అందులో ఎటువంటి తేడాలుండవు. వాళ్లకున్న ఇంట్రస్ట్ను వారు కాపాడుకుంటారు. దేవె గౌడకు చెందినా , కాంగ్రెసు పార్టీ అయినా, ఆ రాష్ట్రానికి కామన్ ఇంట్రస్ట్ ఉంటుంది. ఏ పార్టీ అయినప్పటికీ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటం కోసం అన్ని పార్టీలూ ఒకటౌతాయి. అది అది కాంగ్రెసు పార్టీకిగానీ, బిజెపిగానీ, మరోటిగానీ, టిడిపి గానీ ఏదైనప్పటికీ రాష్ట్ర ప్రయోజనాలకు అందరం ఒకటవక తప్పదు. మాటి మాటికి ఇక్కడ రాజకీయాలు చేయకండి మీరు ఎప్పుడు దీనికి సంబంధించిన కార్యక్రమాన్ని మొదలు పెడతారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. అదీ క్యాటగారికల్గా అడుగుతున్నాను. గడచిన రెండున్నర సంవత్సరాలుగా కాదు, గడచిన ఏడు సంవత్సరాల నుంచి మీరు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎందుకు ఈ 7 సంవత్సరాలలో ఈ కార్యక్రమం మీరు చేయలేదు.

అనంతపురం జిల్లాకు సంబంధించిన కార్యక్రమాన్ని చేయమని మేము మొట్టమొదటిగా ఇప్పుడు అడుగుతున్నామా? సమస్య ఇంతకు ముందునుంచే ఉంది. 5 సంవత్సరాల ముందు మీకు సంబంధించిన ముఖ్యమంత్రి అక్కడ అధికారంలో ఉన్నారు. మరి ఆ రోజు ఎందుకు చేయలేకపోయారు? ఈ రోజు మమ్ములను ఎత్తి చూపించడానికి మీరు ఈ విధంగా ప్రయత్నం చేస్తున్నారు తప్ప మరోటి కాదు. రాష్ట్రానికి సంబంధించిన సమస్యల పట్ల స్పందించడంలో మేము ఏమాత్రం వెనుకాడ ం . We will try to use our good offices wherever we can. But the initiative has to be taken by the Chief Minister. సి.ఎమ్. మాకు సంబంధం లేదు అనే పద్ధతిలో మాట్లాడకుండా టైము బౌండ్ కార్యక్రమాన్ని పెట్టండి ఈ కార్యక్రమం ఎప్పుడు అవుతుందో తెలియజేయాలి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, కాంగ్రెసు పార్టీ ఏ విషయమైనా మాట్లాడవచ్చు. ఏ విధంగా అయినా తప్పించుకోవచ్చు. రాజశేఖర్ రెడ్డి ఎప్పుడు మాట్లాడినా నిద్రపోతున్నారా అంటారు. ఆయన ఏ విషయమైనా, ఏ విధంగా అయినా మాట్లాడవచ్చు. ఆయన భాష అది. కాబట్టి నేను ఆయన అన్నదానికి ఎప్పుడూ బాధపడను. ఆయన ఎంత తిట్టినా నేను బాధపడను. నేను మాత్రం ఆయన అపోజిషన్ పార్టీ లీడరు కాబట్టి ఆయనను గౌరవిస్తాను. ఆయన ఎంతగానో ప్రయత్నం చేస్తారు. అయినా ఆయన నిజస్వరూపం ఎప్పటికప్పుడు బయటకు వస్తుంది. ఆయనను ఎవరూ ఇక కాపాడలేము. ఆయన హుందాతనం అది. అది ఆయన పరిస్థితి. నేను ఆయన అన్న దానికి బాధపడను. ఆయన తిట్టును ఆశీర్వాదంగా తీసుకుంటాను. కాబట్టి నాకు ఏమీ బాధలేదు.

(అంతరాయం)

ఆయన చెప్పిందంతా విన్నాను. ఇక మీరు మాట్లాడవలసిన అవసరం లేదు. మీరు చెప్పిందంతా విన్నాను. నేను చెప్పే సమాధానం వింటే మంచిది.

ఆయన చెప్పిందంతా విన్నాను. ఇక మీరు మాట్లాడవలసిన అవసరం లేదు. మీరు చెప్పిందంతా విన్నాను. నేను చెప్పే సమాధానం వింటే మంచిది.

అధ్యక్షా, కర్ణాటకలో ఆ రోజు దేవెగౌడ ఉన్నపుడు నేను ఆల్మట్టి డ్యాం విషయమై నేను చెప్పడం జరిగింది. అందులో

మీరు ఎవరూ, ఏమీ కూడా అనుమానపడే పరిస్థితి లేదు. ఆయన ప్రధాన మంత్రిగా ఉంటే ఆల్మట్టి విషయంలో నేను అపోజ్ చేసాను. ఇక్కడ నుంచి ఆల్ పార్టీ డెలిగేషన్ తీసుకుపోయాను. చాలా స్పష్టంగా వారితో మీరు చేసేది తప్పని చెప్పాము. ఆ విషయం మీద డిఫర్ అయ్యాము. చివరి వరకు ఈ విషయమై నేను దేవెగౌడతో ఫైట్ చేశాను. టిడిపి ప్రభుత్వం తరఫున ముఖ్య మంత్రిగా నేను ఫైట్ చేశాను. చరిత్రను ఎవరూ కూడా తిరిగి రాయలేము. ఆ విషయం మీ అందరికీ తెలుసు. ఆ రోజు రికార్డులు ఉన్నాయి. నేను ఢిల్లీలో గానీ బయటగానీ ఒకటే చెప్పాను. ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన , రాష్ట్ర హక్కుల గురించి నేను ఎక్కడా , ఎట్టి పరిస్థితులలోనూ కాంప్రమైజ్ కాను. నేను ఆయనతో మీరు ప్రధాన మంత్రిగా ఉండవచ్చు గానీ మా రాష్ట్రానికి సంబంధించిన విషయంలో అన్యాయం జరిగితే నేను ఎట్టిపరిస్థితులలోనూ రాజీపడనని చాలా స్పష్టంగా చెప్పాను. ఆయనతో పోరాడాను. ఇప్పుడు ఇక్కడ ఉన్న కొంతమంది ఫ్లోర్ లీడర్స్‌తో ఆ నాడు ఒక మీటింగు పెట్టడం జరిగింది. అందులో కూడా నేను చాలా స్పష్టంగా ఈ విషయమై చెప్పాను. ఆ రోజు రాజశేఖర రెడ్డి లేరు. కనుక ఆ విషయం వారికి తెలియదు. అక్కడ ఆ రోజు జనార్ధన రెడ్డి ఉన్నారు. ఆయన కూడా మాతో అప్పుడు ఢిల్లీ వచ్చారని తెలియజేస్తున్నాను. ఈ విషయమై మనం హౌస్‌లో రెజల్యూ షన్ పాస్ చేసాము. చాలా సందర్భాలలో ఈ విషయమై నేను మాట్లాడాను. కర్ణాటక ముఖ్య మంత్రి గారికి ఫోన్ కూడా చేశాను. నేను వారిని రిక్వెస్ట్ చేశాను. లెటర్స్ పంపించాను. కనీసం డ్యాం నిర్మాణంలో ఎత్తు విషయమై ఇన్వెస్టిగేషన్ అయినా చేస్తారా అని అడిగాను. అంటే అందుకు కూడా ఆయన ఒప్పుకునే పరిస్థితి లేదు. ఈ రోజు ఆయన ఉన్నారు. ఇక్కడ మీరు మాట్లాడుతున్నారు. చాలా సంతోషం . నేను ఒక విషయం చెబుతాను. నేను ఎన్ని విధాలుగా ప్రయత్నం చేయాలో అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తున్నాను. మేము ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఆ ముఖ్యమంత్రి వినడం లేదు. మీరు కాంగ్రెసు పార్టీ కాబట్టి మీకు ఏదైనా కాస్తోకూస్తో ఇన్‌ఫ్లూయెన్స్ ఉంటే , ఢిల్లీలో మీ పార్టీ అధ్యక్షురాలి ద్వారా చెప్పించి కనీసం కర్ణాటక ముఖ్యమంత్రి గారితో మాట్లాడించండి. అనంతపురం జిల్లాకు మీ పార్టీ అధ్యక్షురాలు వచ్చారు. మీ జిల్లా కరువు గురించి వారికి చెప్పారు. ఆమె చాలా బాధపడ్డారు. మొత్తం జిల్లా కరవుతో దెబ్బతిందనీ, ఆత్మహత్యలు జరిగాయని మీరు చెప్పారు. ఆమె ఓదార్చారు. ఆరోజు మా పార్టీ వారూ రిక్వెస్ట్ చేశారు. నేను మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. మీ పార్టీ అధ్యక్షురాలి దగ్గరకు రావడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. నేను రావడానికి నాకు ఎటువంటి భేషజం లేదు. నేను రావడానికి సిద్ధంగా ఉన్నాను. మీరు రమ్మంటే కర్ణాటకకు పోదాం అంటే నేను వస్తాను. ఆంధ్ర రాష్ట్రం యొక్క హక్కులు కాపాడడానికి, మన రాష్ట్రానికి న్యాయం జరగడం కోసం నేను ఎటువంటి భేషజం లేకుండా మీతో సహకరిస్తాను. అన్ని విధాలుగా ఈ రోజు మీరు ఆలోచించుకుని ప్రోగ్రాము ఇవ్వండి. నన్ను లెటర్ రాయమన్నా రాస్తాను. కోర్టుకు పొమ్మన్నా పోతాను. ఫోన్‌లో మాట్లాడమన్నా మాట్లాడతాను. మీకు అనుమానం ఉంటే మిమ్ములను ప్రక్కన పెట్టుకుని ఫోన్‌లో మీ ముందు మాట్లాడతాను. అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తానని మరొకసారి తెలియజేస్తున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఈ ప్రభుత్వం నిద్రపోతోందా అన్న దానికి బాధపడ్డారు. నిద్రపోతోందా అనడం మా హుందాతనానికి ఎక్కువ తక్కువ అనే పద్ధతిలో మాట్లాడారు. నిద్రపోతున్నారా అనడం అన్ పార్లమెంటరీ అని మేము అనుకోవడం లేదు. ప్రభుత్వం సక్రమంగా పనిచేయకపోతే పని ఎందుకు చేయడం లేదని , మీరు నిద్రపోతున్నారాని అన్నాను. అది హుందాతనానికి సంబంధించిందా? అంటే sleeping over the matter నిద్రపోతున్నారా అనడం నా హుందాతనానికి ఇబ్బందట. ఇదంతా ప్రజలు చూస్తున్నారంటున్నారు. ప్రభుత్వాలు నిద్రపోతున్నాయా అనడం, అడగడం కూడా మేము చేయకపోతే ప్రతిపక్షంలో మేము ఎందుకు ఉండాలో, ఉన్నామో మాకు మరి అర్థం కావడం లేదు.

చరిత్రను ఎవరూ తిరిగి రాయలేరు అని వారన్నారు. చరిత్రను ఎవరూ తిరగ రాయలేరు. మీరు అప్పుడు అధికారంలో ఉన్నపుడు , దేవె గౌడ గారి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉంది. అప్పుడు ఆల్‌మట్టికి సంబంధించిన ఎత్తు పెంచే కార్యక్రమం జరిగిందా లేదా? ఆ చరిత్ర తిప్పి రాయలేము. దీనికి సంబంధించి ఎత్తు పెరుగుతోందన్న విషయం కూడా కాంగ్రెసు పార్టీ has brought it out. రాష్ట్రానికి సంబంధించిన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికి ఆల్‌మట్టికి

సంబంధించి ఎత్తు పెరుగుతూ ఉంటే అది ఎవరికీ తెలియలేదు. మేము చెప్పాము. అంటే అటువంటప్పుడు మీరు నిద్రపోతున్నారా లేదా అన్న విషయం వారు చెప్పాలి . ఆ విషయం మీకు తెలియకపోతే కాంగ్రెసు పార్టీ, శాసన సభా ప్రతి పక్షం మేము చెబితే , ఆ విషయాన్ని ఇక్కడ బయట పెడితే, కాంగ్రెసు పార్టీకి సంబంధించిన డెలిగేషన్ ముందుగా మేము వెళ్లి వస్తే మీరు దాని తర్వాత మేల్కొన్నారా, ముందే మేల్కొన్నారా? అంటే అంతకు ముందు మీరు నిద్రపోతున్నట్లే కదా, అంటే మీరు నిద్రపోయారా లేదా? మిమ్మల్ని కుంభకర్ణుడు అని నేను ఏమైనా అన్నానా? దయచేసి గమనించండి . ఉన్న మాట అంటే ఉలుకు ఎందుకు? సమస్యను రాజకీయం చేయకూడదు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ఇన్‌ట్రస్ట్‌ను కాపాడే విషయంలో ఇక్కడ ఉన్న రాజకీయ పార్టీలన్నీ ఒకటిగా ఉంటాయి. ఇంతకు ముందు కూడా ఒకటిగానే ఉన్నాము. ఇప్పుడు, రేపూ కూడా ఉంటాము. ఈ రోజు మేము ప్రతి పక్షంలో ఉండవచ్చు. టిడిడి ప్రభుత్వంలో ఉండవచ్చు. రాష్ట్రానికి సంబంధించి ఇన్‌ట్రస్ట్ విషయంలో అందరం ఒకటే. కర్ణాటకకు సంబంధించిన విషయంలో అక్కడి రాజకీయ పార్టీలన్నీ ఒకటే. మీరన్నట్లు సోనియా గాంధీ గారి , వారి గుడ్ ఆఫీసెస్‌ను వాడమని చెప్పడం లేదు. మీరు వాడుకుంటామంటే మాకు అభ్యంతరం లేదు. మేము తప్పకుండా వెళ్లి ఆమెకు చెబుతాము. ఆమె వారికి చెబుతారు. ఎటువంటి అనుమానం లేదు. ముఖ్యమంత్రి గారు వచ్చినా చెబుతారు. రాకపోయినా చెబుతారు. క్యాటగారికల్‌గా ముఖ్యమంత్రి గారు ఆమె వద్దకు రావలసిన అవసరం లేదు. మీ కౌంటర్ పార్ట్ ఇన్ కర్ణాటక , ముఖ్యమంత్రి ఎస్.ఎమ్. కృష్ణ వద్దకు మీరు ఎప్పుడు పోతారు? మీతోబాటు మమ్మల్ని రమ్మంటే మేము రావడానికి సిద్ధంగా ఉన్నాము. అందుకు మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. మీరు ఎప్పుడు వెళతారు? డేట్ ఫిక్స్ చేయండి. ఒక వారమా, రెండు వారాలా చెప్పండి.

ఉ.9.40

మేము తప్పనిసరిగా వస్తాము. శ్రీమతి సోనియాగాంధీగారి గుడ్ ఆఫీసెస్ ఎప్పుడు కూడా మనపై ఉంటాయి దాంట్లో ఏ మాత్రం తేడా ఉండదని మనవిచేస్తున్నాను. Let us not go into politics.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు రాజశేఖరరెడ్డిగారు ఈ ప్రభుత్వం నిద్రపోతున్నదా అని అన్నారు. ఈ ఆల్‌మట్టి డ్యామ్ 1972లో మొదలు పెట్టారు. పూజ్యులు ఎన్.టి.రామారావుగారు అధికారంలోకి రాకముందే కర్నాటక రాష్ట్రంలో దేవరాజ్‌అర్సు, గుండురావు, కృష్ణ, బంగారప్ప, కాంగ్రెస్‌పార్టీ ముఖ్య మంత్రులు ఉన్నప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ ప్రధానమంత్రులు ఉన్నప్పుడు, ప్లానింగ్ కమీషన్, సి.డబ్ల్యు.సి. క్లియరెన్సులు ఇస్తే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో వాటిని ఆపాము. ఆల్‌మట్టి డ్యామ్ 24 మీటర్ల ఎత్తుకు ప్లానింగ్ కమీషన్ పర్మిషన్ ఇస్తే 18 మీటర్ల ఎత్తుకు ఆపుతూ సుప్రీమ్ కోర్టు ద్వారా ఆర్డరు ఇప్పించింది ఈ తెలుగుదేశం ప్రభుత్వమే. 20 సంవత్సరాలు నిద్ర పోయింది కాంగ్రెస్ ప్రభుత్వాలే. కాంగ్రెస్ పార్టీ ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు ఇచ్చినటువంటి పర్మిషన్‌లు ఆపింది తెలుగుదేశం ప్రభుత్వమే. నిన్న గాక మొన్న వచ్చిన ఈ ప్రభుత్వాన్ని నిద్ర పోతున్నారా అని అన్నారు. ఎవరు నిద్రపోయారో, ఎవరి కాలంలో పర్మిషన్‌లు వచ్చాయో, ఎవరు ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులుగా ఉండగా పనులు జరిగాయో ఒక్కసారి వెనక్కుపోయి చరిత్ర చూసుకుంటే తెలుస్తుంది.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఆల్‌మట్టి డ్యామ్ ఎప్పుడు మొదలు పెట్టారో అనేది సమస్య కాదు. ఆల్‌మట్టి హైట్ ఎప్పుడు పెంచింది సమస్య. దేవగౌడ్ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు పెంచారు. ఆల్‌మట్టి డ్యామ్ 1972, 1962లో మొదలు పెట్టారు, ఏమిటి మాటలు. ఆల్‌మట్టి డ్యామ్ పెంచిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ముందుగానే గమనించి కాంగ్రెస్ పార్టీ శాసన సభ పక్షాన అక్కడికి పోయింది. వారు ఇష్టం వచ్చినట్లు చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేయవద్దు. ఆల్‌మట్టి డ్యామ్ 1972లో , 1962లో మొదలు పెట్టారు ఇది ఏమిటి సమస్య, this is not correct .

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:అధ్యక్షా, ఈ విషయంలో ప్రతిపక్షనాయకులు, ఎప్పుడు పోతున్నారు, ఒక వారం రోజులా, ఒక నెల రోజులా అని అడిగారు. నాకు ఏమి అభ్యంతరం లేదు ఈ రోజే లెటరు వ్రాస్తాను. కర్నాటక ముఖ్యమంత్రిగారు ఎప్పుడు ఇంటర్వ్యూ ఇస్తే ఆ రోజే పోవడానికి నేను సిద్దంగా ఉన్నాను. అదే మాదిరి మీరు కూడా ముందుకు వస్తే మీ ముందరే ఫోను చేస్తాను, ఎందుకంటే మీకు నమ్మకాలు లేవు కాబట్టి మీ ముందరే ఫోను చేద్దాము. వారు ఇంటర్వ్యూ ఇస్తే ఆల్ పార్టీ, అందరును తీసుకొని అందరం కర్నాటకకు పోదాము. ముఖ్యమంత్రిగారు అపాయింట్మెంటు ఇవ్వడానికి మీ ఇన్ఫ్లూయన్సు ఉపయోగిస్తే చాలా సంతోషం . ఎందుకంటే నా ప్రయత్నాలు ఫలించలేదు. ఆయన చాలా స్పష్టంగా ఉన్నారు. నేను ఇన్వెస్టిగేషన్కు అయినాసరే మీ పర్మిషన్ ఇవ్వమంటే దాని కూడా ఇవ్వకుండా మన మినిస్టర్గారి వాళ్ల మినిస్టరుగారితో మాట్లాడమంటే దానిని ఎవాయిడ్ చేస్తూ ముందుకు పోతున్నారు. ఈ రోజే నేను మాట్లాడతాను, లెటరు పంపుతాను. రేపు ఉదయం అసెంబ్లీకి 5 నిముషాలు ముందర వస్తే మీ ముందరే ఫోనుచేసి మాట్లాడదాము. ఆయన సమాధానం ఏమి చెబుతారో చూసుకొని దానిని బట్టి యాక్షన్ ప్లాన్ చేయాలో మనం అందరం కలసి చేద్దాము. కనీసం ఇప్పటికైనా మీరు అందరు కలసి వచ్చినందుకు చాలా సంతోషం అని మీకు తెలియచేసుకుంటున్నాను.

SRI D.SRINIVAS(Nizamabad): I am on a Point of Order.

MADAM SPEAKER: I will not allow. ఎందుకండీ అయిపోయింది కదా?

(అంతరాయం)

SRI D.SRINIVAS:I will make an appeal to the Hon'ble Chief Minister and to this august House.

మేడమ్ స్పీకర్: నేను ఇంకా సింగిల్ సప్లమెంటరీ తీసుకోనండీ.

(అంతరాయం)

శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి మనస్పూర్తిగా తెలియచేస్తున్నాను. మీరు మా ముఖ్యమంత్రిగారు మీరు టెలిఫోన్ చేస్తే ఆ ముఖ్యమంత్రిగారు టైమ్ ఇవ్వలేదంటే మా ముఖ్యమంత్రిగారు వీక్ అని మేము అనుకోవడానికి మేము సిద్దంగా లేము. We want our Chief Minister to be strong.

మేడమ్ స్పీకర్: మీరు మంచి మాటే చెప్పారు కదా కూర్చొండి. నవ్ ఆన్ వర్డ్సు సింగిల్ సప్లమెంటరీ.

(అంతరాయం)

శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా, వారు రాష్ట్రాభివృద్ధికి ఏ చర్యలు తీసుకున్నా మేము ఉన్నామని పదే,పదే చెబుతూ వచ్చాము. వారితో రిక్వెస్టు కాంగ్రేస్ పార్టీ పాలిత రాష్ట్రాలలో అక్కడ ఎవరు ముఖ్యమంత్రిగా ఉన్నా అక్కడ వాళ్లం మేము కాదు. మీరు మా ముఖ్యమంత్రి, ఈ రాష్ట్రం కొరకు మీరు ఏ చర్య తీసుకున్నా కేంద్ర ప్రభుత్వంతో కాని ఇతర కాంగ్రేస్పార్టీ పాలిత రాష్ట్రాలతో కాని, తమిళనాడు, వారితో ఏ ఇస్యూ వచ్చిన పోరాటంవల్ల we are all with you. We are part and parcel of this State. Our Party shall stand by you. మీ వెంటనే ఉన్నామని చెబుతున్నాను. We do not want our Chief Minister to be weak. We want our Chief Minister to be strong.

ఉ.9.50

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: శ్రీనివాస్‌గారూ, చాలా సంతోషం. ఈ ఇస్యూలో నేను ఏమి చెప్పానంటే, కర్ణాటక ముఖ్యమంత్రిగారికి నేను రెండుసార్లు ఫోన్ చేశానని చెప్పాను. వారి ఇరిగేషన్ మినిష్టర్‌గారికి చెబుతానని, మన ఇరిగేషన్ మినిష్టర్‌గారిని వారి ఇరిగేషన్ మినిష్టర్‌గారితో కోఆర్డినేట్ చేయమని వారు చెప్పారు. అప్పటినుండి కంటిన్యువస్‌గా మేము టచ్‌లో ఉన్నాము. ఇన్‌వెస్టిగేషన్‌కు పర్మిషన్ ఇవ్వమంటే ఇవ్వటంలేదు. మిగిలిన విషయాలన్నీ ఫోన్‌లో మాట్లాడతారు, ఇరిగేషన్ విషయానికి వచ్చేసరికి ఏవిధంగా అన్యాయం చేయాలో ఆవిధంగా అన్యాయం చేస్తున్నారు. శ్రీనివాస్‌గారు మాట్లాడుతూ ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి ఇతర రాష్ట్రాలతో సంబంధం లేదన్నారు. ఒక్క విషయం మీరు ఆలోచించండి. ఫుడ్ ఫర్ వర్క్ క్రింద మనం కొంత మొత్తం తెచ్చుకున్నాము. మనం రాష్ట్రం పెద్దయెత్తున నష్టపోయింది కనుక ఫుడ్ ఫర్ వర్క్ క్రింద కొంత మొత్తం తెచ్చుకున్నాము. అదేవిధంగా కర్ణాటకకు కూడా ఫుడ్ ఫర్ వర్క్ క్రింద కొంత ఇచ్చారు. ఈ విషయంలో మీ పార్టీ స్పోక్స్‌మన్ ఒక లెటర్ వ్రాశారు. ఆంధ్ర రాష్ట్రంలో ఇంత బియ్యం ఇచ్చారు, మీకు మాత్రం ఇవ్వటంలేదు, మీరు కూడా కేంద్రంపై పోరాడి ఏవిధంగా తెచ్చుకోవాలో ఆవిధంగా తెచ్చుకోవాలని లెటర్ వ్రాశారు. మీరు రాష్ట్ర ప్రయోజ నాలను కాపాడుతున్నారా? రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కల్పించే పరిస్థితికి వస్తున్నారు. మీరే ఆలోచించుకుని నిర్ణయం తీసుకోండి. ఆంధ్రపార్టీ ప్రెసిడెంట్, కర్ణాటక పార్టీ ప్రెసిడెంట్, ఆల్ ఇండియా పార్టీ ప్రెసిడెంట్ అని కాకుండా మీకు అన్యాయం జరిగినప్పుడు మీరు వారికి చెప్పి ఆ అన్యాయాన్ని సరిదిద్దవలసిన బాధ్యత ఉన్నది. నేను అవసరమైతే రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా మీ అధ్యక్షురాలివద్దకు కూడా వస్తానని హామీ ఇస్తున్నాను. ఆవిడ ఏదైనా సహాయం చేయగలిగితే ఆ సహాయాన్ని తీసుకోవటానికి నేను సిద్ధంగా ఉన్నాను. కనుక రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటం కోసం ముందుకురావలసినదిగా మరొకసారి విజ్ఞప్తిచేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: మా పార్టీకి చెందిన అఫిషియల్ స్పోక్స్‌మెన్ ఇతర రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రులకు ఒక ఉత్తరం వ్రాశారని గౌరవ ముఖ్యమంత్రిగారు అనటం జరిగింది. మా అఫిషియల్ స్పోక్స్‌మెన్ ఏమి వ్రాశారో ఈ రోజు ప్రెస్‌లో వచ్చింది. మరలా ఒకసారి చూసి క్లారిఫై చేసుకోండి, చూడండి. చూడకుండా మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రాష్ట్రానికి బియ్యం తీసుకురావటంలో ఏవిధమైన అభ్యంతరం లేదు. తీసుకువచ్చిన బియ్యం దోపిడీ దొంగలపాలవుతున్నదని, దోచుకుంటున్నారనే మేము అంటున్నాము. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మొన్నటిమొన్నటివరకు సైకిళ్ల మీద తిరిగేవారు ఇప్పుడు మోటారు సైకిళ్ల మీద తిరుగుతున్నారు. ఈమధ్యన క్వాలిస్, హోండావంటి పెద్దపెద్ద కార్లలో తిరుగుతున్నారు. చిన్నచిన్న కార్లలో కాదు, పెద్దపెద్ద కార్లలో తిరుగుతున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కోటీశ్వరులయ్యారు. ఈవిధంగా దోపిడీ జరుగుతుందని మేము చెబుతున్నాము. పనికి ఆహార పథకానికి సంబంధించి వచ్చిన బియ్యం సద్వినియోగమై రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగపడితే మాకేవిధమైన అభ్యంతరం లేదు. ఇప్పుడు కూడా కరువు వచ్చింది. కనుక ఆ పథకం ఇప్పుడు కూడా కంటిన్యూ చేయమని అడుగుతున్నాము. ఈ పథకంద్వారా ప్రజలకు మేలు జరగాలనే ఉద్దేశ్యంతోనే మాట్లాడుతున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: నేను గౌరవసభ్యులు శ్రీనివాస్‌గారు అడిగినదానికి సమాధానం చెప్పాను. ముఖ్యమంత్రిగా నేను ఏ నిర్ణయం తీసుకున్నా పూర్తి సహకారం అందిస్తామని అంటూంటే అపోజిషన్ లీడర్‌గారు దానిని కూడా వక్రీకరించి మాట్లాడుతున్నారు. ఆంధ్ర రాష్ట్రంతో పోరాడండి, ఆంధ్రరాష్ట్రానికి వచ్చే సహాయానికి అడ్డుపడండని చెబుతున్నారు. దీనిని మీపార్టీ విజ్ఞతకు, రాష్ట్ర ప్రజల నిర్ణయానికే వదిలేస్తున్నాను. ఇంట్లో ఎలుక ఉందంటే ఇల్లు తగులబెట్టిన చందాన ఉన్నది. వేరే రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లెటర్స్ వ్రాసి రెచ్చగొట్టే ప్రయత్నం చేసి మరలా సమర్థించుకుంటున్నారు. మేమేదైనా తప్పుచేస్తే, మేము తప్పులపై యాక్షన్ తీసుకోకపోతే ప్రజలు చూస్తున్నారు కాబట్టి నిర్ణయిస్తారు. రాష్ట్రానికి సహాయం అందకుండా చేయాలని వేరేవారిని రెచ్చగొట్టే ఈ రాష్ట్రంపై ఉసిగొల్పే ప్రయత్నం చేయటం మంచిది కాదు. మీరు ఎన్నిసార్లు రెచ్చగొట్టినా, ఎంత పౌరుషంగా

తిట్టినా మమ్మల్ని రెచ్చగొట్టలేరు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కలసి రమ్మని మరొకసారి కాంగ్రెస్‌పార్టీకి విజ్ఞప్తిచేస్తున్నాను. రాజశేఖరరెడ్డిగారు ఎంత రెచ్చగొట్టేవిధంగా మాట్లాడినా ప్రయోజనంలేదు. దీనిగురించి నేను ఎక్కువగా మాట్లాడను.

## రంగారెడ్డి జిల్లా, బాలాపూర్‌లో ఖన్‌జుల్-ఉలూం ధర్మ సంస్థచే అక్రమ నిర్మాణాలు

ప్రశ్న నెం.**4 (5012)**

**Sri N. Indrasena Reddy (Malakpet) -** Will the Minister for Revenue be pleased to state:

a) Whether it is a fact that the Kunzul-uloom Charitable Trust have taken up illegal and unauthorised constructions in submergence area of Yerrakunta Lake situated in Balapur Village, Saroornagar Mandal, Ranga Reddy District.

b) Whether it is also a fact that due to construction of structures in the said Lake the water level in that area is going to be badly affected; and,

c) If so, the action taken to safeguard the Lake?

**MINISTER FOR REVENUE (SRI P. ASHOK GAJAPATHI RAJU):**

a) Yes, Madam

b) Yes, Madam

c) Adequate steps are taken to stop the construction activity by deploying police force and the Task Force constituted for keeping vigil over the tanks and Government lands for the purpose of prevention of unauthorised construction activity. Action is also being initiated against the Trust for removal of tank bund under the Irrigation Act.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, సరూర్‌నగర్ మండలంలో కులీకుతుబ్‌షా నిర్మించిన ఫిరంగి నాళా 90 కిలోమీటర్ల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్నది. ఇది 45 చెరువులను నింపుతున్నది. పెద్ద చెరువైనటువంటి ఇబ్రహీంపట్నం చెరువు కూడా ఈ నాళా ద్వారానే నింపబడుతున్నది. ఇప్పుడు దీనిని త్రవ్వి అక్కడ కన్‌స్ట్రక్షన్స్ టేకప్ చేస్తున్నారు. ఈ విషయంలోఅంతకుముందు హుడావారు అబ్జక్ట్ చేశారు. తరువాత రాంగ్ సర్టిఫికెట్స్ పెట్టి పర్మిషన్ తీసుకుంటే దానిని సస్పెండ్ చేశారు. ఆ సస్పెన్షన్‌పై మునిసిపల్ మంత్రిగారు స్టే ఇచ్చి యధావిధిగా కన్‌స్ట్రక్షన్ యాక్టివిటి చేయమని చెబుతున్నారు. నీరు-మీరు క్రింద ముఖ్యమంత్రిగారు వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నారు. 45 చెరువులకు నీరందించే ఫిరంగి నాళాను మధ్యలో కూలగొట్టి కన్‌స్ట్రక్షన్స్ చేస్తుంటే చూస్తూ ఊరుకుంటున్నారు.

మనవద్ద అనేక చట్టాలు ఉన్నాయి, టాస్క్‌ఫోర్స్‌లు వేస్తున్నాము. వీటన్నింటినీ దేనికొరకు ఏర్పాటుచేసుకున్నాము? ఎక్కడ ఏమి చేస్తున్నామో నాకు అర్థంకావటంలేదు. అక్కడ 100 పిల్లర్స్‌తో కన్‌స్ట్రక్షన్ టేకప్ చేస్తున్నారు, ఆక్యుపై చేస్తున్నారు. అది శికం ల్యాండ్ అని ఎమ్.ఆర్.ఓ. స్టేట్‌మెంట్ ఇచ్చారు, రిపోర్ట్ కూడా ఇచ్చారు. శికం ల్యాండ్‌లో పర్మిషన్ ఇవ్వటానికి వీలులేదని హుడావారు కూడా చెప్పారు. ఇంత చెప్పినప్పటికీ, 45 చెరువులకు నీరు తీసుకెళ్లే ఆ కాలువకు గండికొడుతున్నారని చెబుతున్నప్పటికీ ఈ ప్రభుత్వం సింపుల్‌గా చర్య తీసుకుంటున్నామని చెబుతున్నది. మంత్రిగారు కన్‌స్ట్రక్షన్స్ చేసుకోండని స్టే ఇచ్చి ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా పోతున్నారు. రిజిస్టర్డ్ డాక్యుమెంట్ ఉన్నాయి, విలేజ్ ప్లాన్స్ ఉన్నాయి. ఇవన్నీ వారికి కన్పించటంలేదు. వారు మాత్రం కన్‌స్ట్రక్షన్స్ చేస్తున్నారు. చెరువులను కబ్జా చేస్తున్నారు. మనవద్ద టాస్క్‌ఫోర్స్ ఉన్నది. రంగారెడ్డి జిల్లాలో ఉన్న చెరువులన్నింటినీ కాపాడతామని చెప్పారు. ఎప్పుడు కాపాడతారు? ఎట్లా కాపాడతారు? కలెక్టర్‌గారు ఈ సంవత్సరం రూ.30 లక్షలతో త్రవ్వుతున్నామని అన్నారు. గండ్లు కొట్టటంవలన నీరు సక్రమంగా రావంలేదు. ఇబ్రహీంపట్నం చెరువు నిండకపోవటానికి ఈ గండ్లే కారణం కాదా? మంత్రిగారు ఇచ్చిన స్టే వెంటనే వెకేట్ చేయాలి. మనవద్ద చట్టాలు ఉన్నాయి.

వాటి ప్రకారం క్రిమినల్ యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాము. వారిని అరెస్ట్‌చేసి వారిపై యాక్షన్ తీసుకోనట్లయితే మొత్తం రంగారెడ్డి జిల్లాలోని చెరువులన్నీ కబ్జాకు గురవుతాయి. నీరు-మీరు ప్రోగ్రామ్‌యొక్క ఉద్దేశ్యం కూడా దెబ్బతింటుంది. శికం ల్యాండ్ కాబట్టి ల్యాండ్ సీలింగ్ అక్కర్లేదన్నారు. ఆవిధంగా ల్యాండ్ అమ్మారు. ఛేంజ్ ఆఫ్ ల్యాండ్ యూజ్ అవసరంలేదన్నారు. ఒకదానికొకటి మార్పుచేస్తూ వారు దొంగ పర్మిషన్ తెచ్చుకుంటున్నారు. ప్రభుత్వంలో ఉన్న కొంతమంది దీనిని సమర్థిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు దీనిపై కలుగచేసుకుని ఈ రకమైన ఫీడర్ ఛానెల్స్‌ను వెంటనే ప్రొటెక్ట్ చేయాలని మనవిచేస్తున్నాను. దీనికి బాధ్యులైన వారిపై వెంటనే క్రిమినల్ కేసులుపెట్టి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.
ఉ.10.00

శ్రీ పి. అశోకగజపతిరాజు: అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా ఇస్యూస్ రెయిజ్ చేశారు. ఫీడర్ ఛానల్స్‌గురించి, శికం ల్యాండ్స్ గురించి రకరకాల ఇస్యూస్ రెయిజ్ చేశారు. This is some land that the Trust has bought in the year 1999 i.e., as per the record. They have bought some land, which is above the FTL of a particular tank and they got permission for construction above the FTL of the tank.

SRI N. INDRASENA REDDY: Every thing is wrong.

SRI P. ASHOK GAJAPATHI RAJU: This is as per record.

MADAM SPEAKER: Let him complete his answer.

SRI P. ASHOK GAJAPATHI RAJU: A permission was given by the HUDA on 16-04-2002 to construct above the FTL. The Trust did construct within the FTL and that was demolished on 25-05-2002. So the illegal construction within the FTL is not there. It is a fact that the Municipal Administration department has given a stay on 19-06-2002. It is necessary to protect all our water bodies because if we do not protect our water bodies, definitely we will be committing suicide. So there is no question of not protecting our water bodies.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: హుడావారు సస్పెండ్ చేశారు. వారు ఇచ్చిన పర్మిషన్‌ను సస్పెండ్ చేశారు. ఫిరంగి నాళా 45 చెరువులను నింపుతుంది, ఇబ్రహీంపట్నంవంటి పెద్ద చెరువును కూడా ఇది నింపుతుంది. వారు దీనిని డిస్‌మాంటిల్ చేశారా, లేదా? దీనిని త్రవ్వే అవసరం ఉన్నదా, లేదా? ఇంత పెద్ద కెనాల్ గురించి అడుగుతుంటే ఏమీ సమాధానం చెప్పటంలేదు, ఎఫ్.టి.ఎల్. లెవెల్ అంటున్నారు. విలేజ్ మ్యాప్ మీవద్ద ఉన్నదా, లేదా? నావద్ద ఉన్నది, కావాలంటే చూపిస్తాను. మీకు తెలియకపోతే నేను ఇస్తాను. హుడా ఆర్డర్ ఇచ్చింది. శికం ల్యాండ్‌లో ఉంది, గ్రీన్‌బెల్ట్‌లో ఉంది కాబట్టి ఇవ్వటానికి వీలులేదని హుడావారు రిజక్ట్ చేసిన విషయం వాస్తవమా, కాదా? మానిప్యులేట్ చేసి తీసుకున్న తరువాత కూడా హుడావారు సస్పెండ్ చేసిన విషయం వాస్తవమా, కాదా? కలెక్టర్‌గారు ఇచ్చిన ఎన్.ఓ.సి. వయొలేట్ చేశారు కాబట్టి ఆ ఎన్.ఓ.సి.ని కేన్సిల్ చేసిన విషయం వాస్తవమా, కాదా? ఎఫ్.టి.ఎల్. లోపల కట్టారనే విషయం వాస్తవమా, కాదా? సర్వే ల్యాండ్స్ అన్నీ శికం ల్యాండ్స్‌లో ఉన్న విషయం వాస్తవమా, కాదా? చెరువుల క్రింద ఉన్న శికం ల్యాండ్ ఒక పార్ట్ , ఫిరంగి నాళా అనేది రెండవ పార్ట్. ఫిరంగి నాళాకు గండికొట్టారు. చెరువులలో కన్‌స్ట్రక్షన్స్ టేకప్ చేస్తున్నారు. దీనిపై ఏమి యాక్షన్ తీసుకున్నారో చెప్పండి. గవర్నమెంట్ ఇచ్చిన స్టే ఎత్తివేస్తారా, లేదా?

MADAM SPEAKER: I have given ample time.

SRI ASADUDDIN OWAISI(Charminar): Madam, you have allowed discussion between the Congress and T.D.P. Please give us permission.

MADAM SPEAKER: No, I will not allow.

SRI ASADUDDIN OWAISI: Do we have rights or not? Does this House belongs to Congress and T.D.P.? What about us? Shall we have to remain as spectators?

SRI P. ASHOK GAJAPATHI RAJU: It is a fact that there was an attempt for construction at the FTL and that is exactly what I mentioned. The demolition took place on 25-05-2002. It is also true that some bunds were disturbed and action is being initiated under the Irrigation Act and that is being taken up by the Irrigation Department. Further, it is also a fact that permissions are given under some rules and permissions are violated and demolitions have taken place. Lastly, it is also a fact that Municipal Administration Department has given stay. These are the facts.

SRI ASADUDDIN OWAISI: We are not getting the facts in this august House. You please get the facts.

MADAM SPEAKER: Shall I postpone this question?

SRI ASADUDDIN OWAISI: Postpone it, madam.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: పోస్ట్‌పోన్ చేయవలసిన అవసరం లేదు. యాక్షన్ కావాలి. 90 కిలోమీటర్స్ కెనాల్‌కు 45 కిలోమీటర్స్‌కు వచ్చిన తరువాత మధ్యలో గండిపెట్టారు. ఫిరంగి నాళాకు గండిపెట్టారా, లేదా అంటే ఆ విషయం మాట్లాడరు. వారిని చెప్పమనండి.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam, the question is about the unauthorised construction by the Trust. According to the Assembly records, the question has been written by Sri Indrasena Reddy. I will read out the question once again.

a) Whether it is a fact that the Kunzul-uloom Charitable Trust have taken up illegal and unauthorised constructions in submergence area of Yerrakunta Lake situated in Balapur Village, Saroornagar Mandal, Ranga Reddy District.

b) Whether it is also a fact that due to construction of structures in the said Lake the water level in that area is going to be badly affected; and,

c) If so, the action taken to safeguard the Lake?

For questions (a) and (b), I have answered " yes madam ". And for question (c), I have given answer about the action taken. ప్రాబ్లం ఎక్కడ వచ్చిందంటే స్కోప్ ఆఫ్ ది క్వశ్చన్‌ను చాలా ఎన్‌లార్జ్ చేశారు. we enlarge the scope of a question.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: మంత్రిగారు ఇంత అన్‌ప్రిపేర్డ్‌గా వస్తారని అనుకోలేదు. వారికి మ్యాప్ తెలియదు. వారు మ్యాప్ చూడకుండా వచ్చారు. He has not seen the map.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Do you want me to submit the map to you? I can submit it to you.

MADAM SPEAKER: What is this? I will not allow it.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: సబ్‌మెర్జిబుల్ ఏరియా అనేది తెలియకపోతే ఎట్లా? ఇంత అన్‌ప్రిపేర్డ్‌గా వస్తే ఎట్లా?

ఉ.10.10

శ్రీ టి. దేవేందర్ గౌడ్‌: మేడమ్ స్పీకర్, ఆ ఛారిటబులు ట్రస్ట్ వారు పేద విద్యార్థుల చదువు కోసం చాలా డబ్బు ఖర్చు చేస్తూ ఒక మంచి ఉద్దేశంతో ఈ స్కూలు కట్టే కార్యక్రమం చేస్తున్నారు. వాళ్లు చెరువులో పర్మిషన్ లేకుండా కొన్ని కట్టడాలను చేపట్టారని సరౌండింగ్ విలేజర్స్ చెప్పారు. వాళ్లు ఎఫ్.టి.ఎల్. లెవెల్‌లో స్కూల్ బిల్డింగ్ కడుతున్నారన్న విషయంలో కాంట్రవర్సీ స్టార్ట్ అయింది. ఆ విషయాన్ని తెలుసుకోడానికి నేను ఎమ్.ఆర్.ఓ.ను అడిగితే అది ఎఫ్.టి.ఎల్. లెవెల్‌లో లేదని చెప్పారు. విలేజర్స్ కంప్లెయింట్ చేస్తున్నదానిని బట్టి ఆ విషయాన్ని వెరిఫై చేయమని కలెక్టర్ గారికి చెప్పాను. కలెక్టర్ గారు వెరిఫై చేసిన తరువాత ఆ విషయంలో వాస్తవాలు తెలుసుకోవచ్చు. అవసరమయితే ఈ విషయంలో కలెక్టర్ గారిని సంబంధిత అధికారులను నా ఛాంబర్‌లో పిలిచి మాట్లాడి గౌ.సభ్యులకు వాస్తవాలు తెలియజేస్తాను. అంతేగాని ఈ విషయంలో వాళ్లను అరెస్ట్ చేయమని చెప్పడం లాంటి పదాలు వద్దు. If at all it is under FTL level, we can ask them to stop. They are good people. Definitely they will stop. We can convince them. We can resolve the issue.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: వాళ్లు అక్కడున్న ఫిరంగి నాళాను 150 అడుగులు త్రవ్వడం వల్ల, దానిపై స్కూల్ బిల్డింగ్ కట్టడం వల్ల అక్కడున్న కాలువకు నీరు రాకుండా పోతున్నది.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: ఆ ఫిరంగి నాళా మీద రాకుండా మేము చూస్తాము.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: వాళ్లు ఆ ఫిరంగి నాళాను త్రవ్వారా లేదా? అ లా త్రవ్వినందుకు వాళ్ల మీద ఏమి యాక్షన్ తీసుకున్నారు?

MADAM SPEAKER: I will not allow.

SRI ASADUDDIN OWAISI: Let the Minister call for a meeting in his chambers.

MADAM SPEAKER: The Minister will call for a meeting and discuss.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: నేను రేపు ఉదయం నేను కలెక్టర్ గారితోనూ మరియు సంబంధిత అధికారులతోనూ మాట్లాడి వాస్తవాలు తెలుసుకుంటాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: వాళ్లు ఈ ఫిరంగి నాళాను త్రవ్వడం వల్ల ఇబ్రహీంపట్నం చెరువుకు నీరు రావడం లేదు. వాళ్లు ఆ నాళా మీదనే కట్టారు.వాటికి సంబంధించిన మ్యాపులూ అవీ నాదగ్గరున్నాయి. వాటిని చూసినట్లయితే వాళ్లు ఆ నాళా మీద స్కూలు బిల్డింగ్ కట్టినట్లు స్పష్టంగా తెలుస్తుంది.

MADAM SPEAKER: I will not allow.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: దీనిమీద ఒక హౌస్ కమిటీని వేస్తే వాస్తవాలు బయటకు వస్తాయి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: మేడమ్ స్పీకర్, రేపు ఉదయం వాటికి సంబంధించిన మ్యాప్స్ తదితర డీటెయిల్స్‌తో రమ్మని కలెక్టర్ గారికి, ఇరిగేషన్ అధికారులకు చెప్పి నా ఛాంబర్‌లో ఒక మీటింగ్ ఏర్పాటు చేస్తాను. ఆ మీటింగ్‌లో వాస్తవాలు తెలుసుకోవచ్చు.

మేడమ్ స్పీకర్: హోమ్ మినిస్టర్ గారు కలెక్టర్ గారిని సంబంధిత అధికారులను మరియు మీ ఇద్దరు శాసనసభ్యులతోనూ ఒక మీటింగ్ కాల్‌ఫార్ చేస్తారు. అప్పుడు మీరు మీడౌట్స్ రెయిజ్ చేయండి.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: వాళ్లు అక్కడ నాళా మీద కట్టడాలు చేపట్టడం వల్ల ఆ చెరువుకు నీరు సరిగా రావడం లేదు. వాళ్లు అక్రమంగా కట్టడం వల్ల వాళ్ల మీద ఏమి చర్య తీసుకుంటారు?

మేడమ్ స్పీకర్: రేపు ఉదయం హోమ్ మినిస్టర్ గారు ఒక మీటింగ్ ఏర్పాటు చేస్తామంటున్నారు కదా. మీ డౌట్స్ అన్నీ అప్పుడు రెయిజ్ చెయ్యండి.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: మేడమ్ స్పీకర్? ఇప్పుడు చెబుతున్న చెరువు శిఖంకు సంబంధించి దానిలో కాలువ వుంది. ఆ కాలువ ముందుకు సాగకుండా వాళ్లు గండి కొట్టారు.దానివల్ల ఇంకా 40 కిలోమీటర్ల దూరం వెళ్లవలసిన కాలువ మధ్యలోనే ఆగిపోయింది. అందువల్ల వాళ్ల మీద యాక్షన్ తీసుకోవాలని మేము అడుగుతున్నాము.

మేడమ్ స్పీకర్: రేపు మీటింగ్‌లో మీరు ఈ విషయాలను లేవనెత్తవచ్చు కదా?ఇప్పుడెందుకు ఇష్యూను అనవసరంగా ప్రొలాంగ్ చేస్తారు?

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: నేను గొడవ చేయడం లేదు మేడమ్. వాళ్ల మీద చర్య తీసుకోమంటున్నాను.

మేడమ్ స్పీకర్: నేను మీరు గొడవ చేస్తున్నారనడం లేదు. ప్రొలాంగ్ చెయ్యవద్దన్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: ఈ విషయంలో మీరు కనీసం ఒక డైరెక్షన్ ఇవ్వండి మేడమ్.

మేడమ్ స్పీకర్: నేను డైరెక్షన్ ఇవ్వడం, దానికి మినిస్టర్ గారు అంగీకరించడం కూడా అయిపోయింది కదా.

## అనంతపురం జిల్లా, కోటపల్లి నుండి చీకటిమానే పల్లి వరకు రోడ్డు పనులు

ప్రశ్న నెం .5(4539F)

శ్రీ పల్లె రఘునాథరెడ్డి – గౌరవనీయులైన పంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గారుదయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. అనంతపురం జిల్లా నల్లమడ నియోజకవర్గంలోని కొత్తపల్లి నుండి చీకటి మానేపల్లికి పంచాయతిరాజ్ రోడ్డు పనిని చేపట్టే ప్రతిపాదన ఏదైనా వున్నదా?
ఆ. అయితే ఎప్పటిలోగా పనిని చేపడతారు?

**పంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి(శ్రీ పి.శ్రీనివాస రెడ్డి ):**

అ.	అవునండి.

ఆ.	ఈ ప్రతిపాదన పరిశీలనలో వుంది.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః  మేడమ్ స్పీకర్,  మా నియోజకవర్గంలోని కొత్తపల్లి నుండి చీకటి మానేపల్లికి వెళ్లే ఈ రోడ్డు చాలా ప్రధాన్యత సంతరించుకున్నది. అది దాదాపు 30 పల్లెలను కలుపుతూ వెళ్లేటటువంటి రోడ్డు మాత్రమే కాక ఆ ప్రాంతాలలోని గిరిజన తాండాలకు వెళ్లడానికి కాని, అక్కడి ఎమ్.ఆర్.ఓ. ఆఫీసు, ఎమ్.డి.ఓ. ఆఫీసు, ఇంకా స్కూళ్లు, ఆసుపత్రి తదితర ప్రధానమైనటువంటి వాటికి తొందరగా చేరుకోడానికి అనుకూలమైనటువంటి రోడ్డు. ఇంతటి ప్రాముఖ్యమైనటువంటి రోడ్డును త్వరలోనేప్రారంభించివలసిందిగా గౌ.మంత్రివర్యులను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.శ్రీనివాస రెడ్డిః మేడమ్ స్పీకర్,  గౌరవసభ్యులు చెప్పిన పనిని త్వరలోనే చేపట్టి  దానిని వెంటనే పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మేడమ్ స్పీకర్ః  ఇకమీదట నుండి  సింగిల్ సప్లిమెంటరీలు మాత్రమే అనుమతించబడతాయి. కాబట్టి సభ్యులు ఉపోద్ఘాతాలు లేకుండా సూటిగా తమ ప్రశ్నల గురించి మాట్లాడాలని కోరుతున్నాను.

## ఆర్.టి.ఎ. కార్యాలయంలో మధ్య దళారుల పాత్ర

ప్రశ్న నెం .6 (4932)

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల) – గౌరవనీయులైన రవాణా శాఖ  మంత్రి గారుదయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ.	ఆర్.టి.ఎ. కార్యాలయాల్లో దళారీలు ప్రధాన ప్రాత్ర వహిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ.	చాలా సంవత్సరాల నుండి ఆనవాయితీగా ఉన్నట్టి ఆర్.టి.ఎ. కార్యాలయాల్లో దళారుల పాత్రను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు  తీసుకుంటుందా?

**రవాణాశాఖ మంత్రి (శ్రీ బి.వి.మోహన రెడ్డి )ః**

అ.	లేదండి.

ఆ.	ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డిః మేడమ్ స్పీకర్,  మంత్రి గారు మొదటి ప్రశ్నకు సమాధానం చెబుతూ లేదండీ అన్నారు. ఇది నిజం కాదని సభలో చాలా గొప్పగా చెప్పారు. ఆర్.టి.ఓ.ఆఫీసుల్లో బ్రోకర్లు లేరని ఎవరైనా అంటే అది ఎవరూ నమ్మరు. ఆ బ్రోకర్స్ వ్యవస్థనే నేడు మరో రూపం దాల్చింది. కావాలంటే మంత్రి గారు వారి శాఖ ఉన్నతాధికారుల ద్వారా ఈ విషయాన్ని తెలుసుకోవచ్చు. ఈ ఆర్.టి.ఓ.ఆఫీసుల్లో బ్రోకర్ల వ్యవస్థ 1965 నుండి ప్రారంభమయ్యింది. తదనంతరం 11 సంవత్సరాల

తరువాత అంటే 1976లో ఆ వ్యవస్థ రద్దయ్యింది. తిరిగి ఈ వ్యవస్థను 1988లో రీయింట్రడ్యూస్ చేశారు. ఈ బ్రోకర్స్ వ్యవస్థకు సంబంధించిన వివరాలను నేను ఫిగర్స్‌తోనూ,డేట్లతోనూ చెబుతాను. కావాలంటే అధికారులతో మీ డౌట్లను క్లారిఫై చేసుకోవచ్చు. ఇప్పుడు రూపాంతరం చెందిన ఈ వ్యవస్థలో పదవ తరగతి మినిమమ్ క్వాలిఫికేషన్ పెట్టి, ఒక చిన్న టెస్ట్‌కాండక్ట్ చేసిరు.2500 డిపాజిట్ తీసుకొని అధికారికంగా వారికి లైసెన్సులిచ్చారు. ఈ విధంగా లైసెన్సులిచ్చి వారిని ఆథరైజ్డ్ ట్రాన్స్‌పోర్ట్ ఏజెంట్స్‌అనే పేరు పెట్టారు. ఆ విధంగా రూపాంతరం చెందిన బ్రోకర్ల వ్యవస్థ నేడు ఆర్.టి.ఏ.ఆఫీసుల్లో కొనసాగుతున్నది.
ఉ 10.20

ఆథరైజ్డ్ ట్రాన్స్‌పోర్ట్ ఏజంట్స్ పేరుతో ఆర్‌టిఓ ఆఫీసులో ఇప్పటికీ, ఈరోజు వరకూ ఈ వ్యవస్థ కొనసాగుతోంది. బ్రోకర్స్‌కు డిగ్నిఫైడ్‌గా ఏజంట్స్ అని పేరు పెట్టారే తప్ప ఈ బ్రోకర్స్ వ్యవస్థ లేదని అనడ ం నిజం కాదని మీదృష్టికి తీసుకొస్తున్నాను. ఈ బ్రోకర్స్ విషయం గురించి సభలో వున్న సభ్యులందరికీ కూడా తెలుసు, ఒక్క మంత్రిగారికి తప్ప . ఆయనకు కూడా తెలుసు గాని ప్రభుత్వంలో వున్నారు కనుక ఆవిధంగా చెబుతున్నారు.

అధ్యక్షా, లెర్నర్స్ లైసెన్స్ ఇవ్వడానికి ఫీజు క్రింద రూ. 60 లు వసూలు చేస్తారు. కాని అంతకు ముందు నాలుగు నెలల క్రితం కేవలం రూ. 38 లుండేది, దాన్ని నూరు శాతం పెంచుతూ రూ. 60లు చేశారు. ఫీజు క్రింద రూ. 60 లు చెల్లించి తిరిగి మామూలుగా ఎవరైతే ఏజంట్స్ వున్నారో వారికి రూ. 250లు ఇవ్వనిదే లెర్నర్స్ లైసెన్స్ రాదు. లెర్నర్స్ లైసెన్స్ ఇచ్చిన నాటి నుంచి మూడు నెలల తర్వాత పర్మనెంట్ లైసెన్స్ ఇస్తారు. లెర్నర్స్ లైసెన్స్ ఫీజు రూ. 60లుంటే, ఈనాడు దాన్ని రూ. 310లు చేశారు. పర్మనెంట్ లైసెన్స్ ఇవ్వడానికి రూ. 800లు తీసుకుంటున్నారు. రూ. 310లు కట్టి లెర్నర్స్ లైసెన్స్ తీసుకుంటే, మళ్లీ మరో వెయ్యి రూపాయలు ఏజంట్స్‌కు కడితేగాని పర్మనెంట్ డ్రైవింగ్ లైసెన్స్ రాదన్నది నగ్న సత్యం, నగ్న సత్యం .

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు రామకృష్ణా రెడ్డిగారు మాట్లాడుతూ, ఆర్‌టిఓ ఆఫీసులో మధ్య దళారీలు ప్రముఖ పాత్ర వహిస్తున్నారన్నారు. అది వాస్తవం కాదు. అక్కడ అధికారుల పాత్రే వుంటుంది గాని మధ్య దళారీల పాత్ర కాదు. రవాణా శాఖ లైసెన్సు ఇచ్చిన ఏజంట్స్ వారు. ఈ సిస్టం గత 1965 నుంచి వస్తోంది. మా ప్రభుత్వంలో వచ్చింది గాదు, మీ ప్రభుత్వంలో వచ్చింది కాదు. గతంలో నుంచి కూడా సిస్టం వుంది. ఆర్‌టిఓ ఆఫీసులో డ్రైవింగ్ లైసెన్సుల మంజూరీ, రెన్యువల్స్, రిజిస్ట్రేషన్, ఎన్‌ఓసి, వెహికల్ ట్రాన్స్‌ఫర్, ట్యాక్స్ పేమెంట్స్, ఇంటర్నేషనల్ డ్రైవింగ్ లైసెన్సులు ఇవ్వడం వంటి మొదలైన కార్యక్రమాలు జరుగుతుంటాయి. సెంట్రల్ యాక్ట్ ప్రకారం 58 రకాల అప్లికేషన్స్ వుంటాయి. స్టేట్ రూల్స్ ప్రకారం 64 రకాల అప్లికేషన్ ఫారాలుంటాయి. ఇవన్నీ కూడా చాలా టెక్నికల్‌తో కూడిన అప్లికేషన్స్. చాలా మందికి ఇవి అర్థం కావు. ఒక్కొక్క పనికి ఒక్కొక్క ఫారం వుంటుంది. ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారనే ఉద్దేశ్యంతో వారికి సహాయం చేయడానికి 1965 నుంచి కూడా ఈ ఏజంట్స్ వ్యవస్థను కొనసాగించడం జరుగుతోంది. కొంతమంది బిజీ పర్సన్స్ బ్యాంకుకు వెళ్లి డ్రాఫ్ట్‌లు తీయడం, ట్రెజరీస్‌కు వెళ్లి చాలానాలు కట్టలేరు కాబట్టి వారు ఆథరైజేషన్ ఇచ్చి ఏజంట్స్ ద్వారా పనులు చేసుకుంటారు. ఏజంట్స్ ద్వారానే ఆర్‌టిఓ ఆఫీసులో పనులు చేసుకోవాలనే నిబంధనలేమీ లేవు. డైరెక్ట్‌గా గాని, మీ బంధువుల ద్వారా గాని, కుటుంబ సభ్యులతో గాని, వీలు కాకపోతే ఏజంట్స్ ద్వారా గాని చేసుకోవచ్చు . ఏజంట్స్‌ను ఊరకే పెట్టుకోలేదు. వారికి కూడా పరీక్షలు పెట్టాం, రూ. 2500 లు డిపాజిట్ పెట్టుకున్నాం , ఇంటర్వ్యూలు పెడుతున్నాం . ఆర్‌టిఏ రూల్స్ తెలిసిన వాళ్లనే ఏజంట్స్‌గా ఎంపిక చేస్తున్నాము. కంప్యూటరీకరణ వచ్చింది కాబట్టి ఈ ఏజంట్స్ వ్యవస్థను కూడా తీసేయాలన్నది ప్రభుత్వ పరిశీలనలో వుంది. ఈ ఏజంట్స్ సిస్టంను త్వంలో తీసేస్తాం . దాదాపు 37 కార్యాలయాలలో కంప్యూటరీకరణ జరుగుతోంది. ఇప్పటికే 30 కార్యాలలో పూర్తి అయింది. ఈ ఆగస్టు మాసాంతానికి మొత్తం కార్యాలయాలను కంప్యూటరీకరించి ఏజంట్స్ వ్యవస్థను రద్దు చేస్తున్నాం . మాకు కూడా ఈ ఏజంట్స్ గురించి చాలా ఫిర్యాదులు వచ్చాయి. ఇప్పటికే దాదాపు 41 మంది

ఏజంట్స్‌ను తీసేశాం . 27 మంది సస్పెండ్ చేశాం . 16 మంది ఆఫీసర్లను ఎసిబి, విజిలెన్స్ నివేదికల ఆధారంగా సస్పెండ్ చేశాం . ఈ దిశలో ఇంకా గట్టి చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MADAM SPEAKER: Question Nos. 7 (4822) and Nos.8 (4554-X) are postponed at the request of the Members.

## కర్నూలు జిల్లాలోని అగిరివాగు వద్ద ఎత్తిపోతల పథకం

ప్రశ్న నెం .9 ( 4546-ఎం)

సర్వశ్రీ ఎం . మారెప్ప(అల్లూరు), ఎం . తిప్పేస్వామి - గౌరవనీయులైన చిన్నతరహా నీటిపారుదల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కర్నూలు జిల్లాలోని మార్లమెదకి, హొలగుండ మండలం లోని అదిరి వాగు వద్ద ఎత్తిపోతల సాగునీటి పథకానికి ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేసిన మాట వాస్తవమేనా?
ఆ) అయితే దాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారు?

**చిన్నతరహా నీటిపారుదల శాఖా మంత్రి( శ్రీ కె. ఇ. ప్రభాకర్):**

అ) అవునండీ
ఆ) హైడ్రలాజికల్ ఆమోదం కోసం చెక్‌స్లిప్‌తో బాటు అవసరమైన ప్రతిపాదలను హైదరాబాదులోని చిన్నతరహా సాగునీటి శాఖ చీఫ్ ఇంజినీర్‌కు ఇప్పటికే పంపించడమైంది. హైడ్రోలాజికల్ అనుమతి అందవలసివుంది. హైడ్రోలాజికల్ అనుమతి అందిన మీదట టెక్నికల్ వయబిలిటీ నివేదికలతోబాటు ప్రాజెక్టు అంచనాను సమర్పించడం జరుగుతుంది.

## రిజిస్ట్రేషన్ శాఖలో 'కార్డు' ప్రాజెక్టు ప్రవేశ పెట్టుట

ప్రశ్న నెం. 10( 4544-E)

Sarvasi P.Pulla Rao (Chilakaluripet), K.Atchannaidu(Harichandrapuram), Gadde Babu Rao, G. Appala Suryanarayana(Srikakulam), R.P.Bhanj Dev(Salur) and B. Satyananda Rao(Kothapet) - Will the Minister for Revenue be pleased to state

a) Whether it is a fact that Government has introduced the CARD Project in the Registration and Stamps Department for speedy registrations;

b) If so, the number of places covered under the project;

c) Whether the public transactions are being operated manually after the introduction of CARD Project; and

d) If so, the time by which all the transactions will be computerised?

**SRI P. ASHOK GAJAPATHI RAJU :**

a) Yes, Madam.

b) The CARD Project covers 239 Sub Registrar Offices out of 387 Sub Registrar Offices.

c) In 148 Sub Registrar Offices the transactions are being done manually.

d) Compuerisation of remaining offices is being taken up in phased manner.

శ్రీ పి. పుల్లారావు: అధ్యక్షా, రిజిస్ట్రేషన్లు చురుకుగా, వేగవంతంగా జరగడానికి రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖలో ఈ కార్డ్ సిస్టంను ప్రవేశపెట్టింది. అయితే ఈ కార్డ్ ప్రాజెక్టు ఎన్ని ప్రదేశాలలో అమలవుతోంది? మిగిలిన ప్రదేశాలలో ఎప్పటివరకు అమలు చేస్తారు? ఈ సిస్టం అమలు జరుగుతున్న ప్రదేశాలలో ఇ.సి. జారీ చేయడం, డాక్యుమెంట్స్ రిజిస్ట్రేషన్ తదితర పనులన్నీ కంప్యూటరీకరణ ద్వారా జరుగుతున్నాయి. ఈ కంప్యూటరీకరణ ద్వారా వినియోగదారులకు కలుగుతున్న ప్రయోజనాలను తెలియజేయవలసిందిగా గౌరవ రెవెన్యూ శాఖా మాత్యులను మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు: అధ్యక్షా, ఈ కంప్యూటరైజేషన్ వల్ల యూజర్స్‌కు చాలా మేలు జరుగుతోంది. The time for Registration which was taking earlier one day has now come down to an hour. The time for Encumbrance Certificate which was taking earlier one to five days has come down to five minutes and for Certified copies which was taking one to four days has come down to ten minutes. It is working very well. We are trying to cover up all the offices in a phased manner.

ఉ 10.30

## సంతాప ప్రతిపాదన

## మాజీ ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ మృతి పట్ల

SRI N. CHANDRABABU NAIDU: Madam, I beg to move:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Bhavanam Venkatram, former Chief Minister of Andhra Pradesh and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

MADAM SPEAKER: Motion moved.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, భవనం వెంకట్రామ్ గారు 1931, జూలై 18న గుంటూరు జిల్లా ముప్పాల లో జన్మించారు. భవనం వెంకట్రామిరెడ్డి గారి తండ్రి భవనం చంద్రమౌళి రెడ్డిగారిది గుంటూరు జిల్లా, సత్తుపల్లి తాలుకా, ముప్పాల గ్రామం . ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు. భవనం వెంకట్రామ్‌గారు గుంటూరు జిల్లాలోని యునైటెడ్ లూథరిన్ చర్చి మిషన్ హైస్కూల్‌లో పాఠశాల విద్యనభ్యసించారు. ఆ సమయంలో కులమత సామరస్యానికి సంబంధించి భవనం వెంకట్రామ్‌గారి మనసులో చాలా స్ట్రాంగ్‌గా బీజాలు పడ్డాయి. గురజాలలో ఆయన ఎస్ఎస్ఎల్‌సి చేశారు. అదే సమయంలో మెట్ట ప్రాంతాల రైతుల కన్నీటి గాథలు, మానసిక వ్యథలను చూసి ఆయన అనేకసార్లు చాలా బాధపడి మనసు చలించడం, అప్పటి నుంచి ఈ మెట్ట ప్రాంతాలకు ఏదైనా చేయాలనే తపన ఆయనలో రావడం జరిగింది.

1946లో గుంటూరులో ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో ఆయన ఇంటర్మీడియేట్ చదువుకున్నారు. అప్పటినుంచి కూడా ఆయన ఫ్రీడం మూవ్‌మెంట్స్‌లో పార్టిసిపేట్ చేయడం, అదే విధంగా బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ఎజిటేషన్స్ చేసి లాఠీ ఛార్జీలు కూడా అనుభవించారు. అదే మాదిరిగా ఎన్నోసార్లు జైళ్లకు కూడా వెళ్లారు. ఆవిధంగా దేశ స్వాతంత్ర్య పోరాటంలో

పాల్గొంటూ విదేశీ వస్త్ర బహిష్కరణ వంటి కార్యక్రమాలలో భాగస్వాములు కావడం జరిగింది. బ్రిటీష్ వారు చేసే దౌర్జన్యాలను ఎప్పటికప్పుడు కండెమ్న్ చేస్తూ, పోరాటాన్ని ఉధృతం చేశారు. 17 సంవత్సరాల చిన్న వయసులో భవనం వెంకట్రామ్‌రెడ్డి గారు అనేక సార్లు జైళుకు వెళ్లారు. అనేక సార్లు అరెస్ట్ కూడా అయ్యారు. ఆవిధంగా అప్పటిలోనే ఆయన తన దేశభక్తిని చాటుకోవడం జరిగింది.

1951 నాటికి ఎంఏ, 1953లో నాగ్‌పూర్ విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బి పూర్తి చేశారు. న్యాయవాదిగా పని చేస్తూనే ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో 1970 నుంచి 1978 వరకు పార్ట్‌టైమ్ లెక్చరర్‌గా పని చేశారు. అదే సమయంలో అదే కళాశాలలో చదువుతున్నటువంటి జయప్రద గారిని కులాంతర వివాహం చేసుకోవడం జరిగింది. ఆమె తర్వాత వినుకొండ శాసనసభ్యురాలిగా ఎన్నికయ్యారు. భవనం వెంకట్రామ్ గారు మొదటిసారిగా 1978 మార్చిలో మర్రి చెన్నారెడ్డి గారి మంత్రి వర్గంలో విద్యాశాఖ మంత్రిగా చేరడం జరిగింది. అప్పుడు ఆయన ఏ హౌస్‌లోనూ సభ్యులు కాదు. తర్వాత ఎంఎల్‌సి గా పోటీ చేసి గెలిచారు. ఆ తర్వాత 1980 అక్టోబరులో టంగుటూరి అంజయ్యగారి మంత్రివర్గంలో రవాణా శాఖా మంత్రిగా చేరారు. తర్వాత ఆ మంత్రి వర్గంలోనే విద్యాశాఖా మంత్రిగా వున్నపుడు, రెండేళ్ల ఇంటర్మీడియేట్ కోర్సుకు సంబంధించి ఆయన హయాంలోనే ఇయర్లీ ఎగ్జామినేషన్స్ ప్రవేశపెట్టడం జరిగింది. 1982లో ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రి అయిన వెంటనే నాగార్జున సాగర్‌లో బుద్ధ జ్యోతి పథకాన్ని ప్రారంభించారు.

ఏడు నెలలు ముఖ్యమంత్రిగా వుండడం, మొట్టమొదటిసారిగా దేశంలో ఓపెన్ యూనివర్శిటీ కాన్సెప్ట్‌ను తీసుకొచ్చి, ప్రస్తుతం వున్న అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీని ఆయన హయాంలోనే ప్రారంభించడం జరిగింది. అప్పటి నుంచి రాజకీయాలలో అనేక మార్పులు రావడం, ఆయన వి.పి. సింగ్ నేతృత్వంలో జనతాదల్‌లో చేరడం, ఆ సమయంలోనే పార్లమెంటరీ బోర్డు సభ్యులుగా కూడా పని చేశారు. 2001, మార్చి 23న లోక్ జనశక్తి పార్టీలో చేరి రాష్ట్ర అధ్యక్షులుగా కూడా వున్నారు. ఆయన ఈ సంవత్సరం ఏప్రిల్ 6 వ తారీఖున మహావీర్ హాస్పిటల్‌లో మరణించారు. ఆయనకు చనిపోయే నాటికి 71 సంవత్సరాల వయసు . ఆయనతో నాకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఈ హౌస్‌లో వున్న ప్రతిపక్షనాయకులకు, అదే విధంగా చాలా మందికి ఆయనతో సన్నిహిత సంబంధాలున్నాయి. ఆయన పేద ప్రజల కోసం, గ్రామీణ ప్రజల కోసం, మెట్ట ప్రాంతాల రైతుల కోసం అనేక సేవలందించారు. అలాంటి వ్యక్తి ఈరోజు మన మధ్యలో లేరు. విధిని ఎవ్వరూ కూడా తప్పించలేరు. ఆయన మృతి ఈ రాష్ట్రానికి, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల వారికి చాలా తీరని లోటని తెలియజేసుకుంటున్నాను. ఆ మహనీయుని ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని కాంగ్రెస్ శాసనసభా పక్షం తరపున బలపరుస్తున్నాను. భవనం వెంకట్రామ్‌గారు ఒక ప్రత్యేకమైన వ్యక్తిత్వం గల మనిషి . స్వాతంత్ర్య సమరంలో ప్రముఖంగా పాల్గొన్న భవనం వెంకట్రామ్‌గారు తనకంటూ ఒక ప్రత్యేకమైన రాజకీయ గుర్తింపు కావాలని ఏ ఒక్క రోజు కూడా ఆలోచన చేయలేదు. తాను నమ్ముకున్న సిద్ధాంతాల పట్ల చాలా గట్టిగా విశ్వాసం వున్న వ్యక్తి. ఆ సిద్ధాంతాలను ఆచరణలోకి తీసుకరావడానికి చాలా కష్టపడ్డ వ్యక్తి. ఆయన గురించి మాట్లాడ వలసివస్తే, శ్రీమతి ఇందిరాగాంధీ గారు అధికారంలో లేనపుడు 1977 వ సంవత్సరంలో ఆమె ఇక్కడికి వచ్చినపుడు ఆమెకు సక్రమమైన పోలీసు సెక్యూరిటీ లేకుంటే భవనం వెంకట్రామ్‌గారు తన కారులో ఆమెను ఎక్కించుకుని డ్రైవర్‌గా వ్యవహరించి, ఆమె పర్యటనలో అన్ని విధాలుగా ముందుండి ప్రత్యేకమైన శ్రద్ధాశక్తులు కనబరిచారు.

1978లో మేమందరమూ కూడా కొత్తగా శాసనసభ్యులం అయ్యాం . 1978లోనే ఆయన నాకు తెలుసు . ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా, భవనం వెంకట్రామ్ గారు శాసనసభలో గాని, శాసనమండలిలో గాని సభ్యులు కాకపోయినా ఆయన అంతకుముందు పార్టీకి చేసిన సేవలను దృష్టిలో పెట్టుకుని మర్రి చెన్నారెడ్డి గారు తన మంత్రివర్గంలోకి తీసుకోవడం జరిగింది. మంత్రివర్గంలోకి తీసుకున్న తర్వాత భవనం వెంకట్రామ్‌గారు శాసన మండలికి ఎన్నిక కావడం జరిగింది. ఆయనకు ఒక ప్రముఖమైన న్యాయవాదిగా గుంటూరులో ప్రత్యేకమైన గుర్తింపు వుండేది. ఆయన మంత్రిగా అయిన తర్వాత, ముఖ్యంగా ఎడ్యుకేషన్ మినిస్టర్‌గా అయిన తర్వాత, ఆ శాఖకే ఒక ప్రత్యేకమైన ప్రతిపత్తిని తీసుకొచ్చారు. ఓపెన్ యూనివర్శిటీ కాన్‌సెప్ట్‌ను ఈ రాష్ట్రంలో తీసుకొచ్చి, ఆ బిల్లు ఫార్మ్‌లేట్ కావడానికి ప్రత్యేకమైన కృషి చేశారు. ఆ బిల్లు తీరా యాక్ట్ అయ్యేసరికి ఆయన ముఖ్యమంత్రిగా వున్నారు.

నాగార్జున సాగర్‌కు సంబంధించిన కెనాల్స్ గ్రామాల ద్వారా వెళుతున్నాయి, ఆ గ్రామాల్లో వుండే బావుల లోతు కంటె కెనాల్స్ లోతు ఎక్కువగా వుండడం వల్ల బావుల్లో నీరు లేకుండా పోయింది. రైతాంగానికి పంటలు పండించుకునే అవకాశం పోయింది గనుక ఆ ప్రాంతాలకు సంబంధించి ప్రత్యేకమైన లిఫ్ట్ ఇరిగేషన్ కార్యక్రమాలు తీసుకొచ్చిన వ్యక్తి ఆయన. ఆయన ముఖ్యమంత్రిగా వుండగా, నేను అదేవిధంగా ప్రస్తుత మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, మేమిద్దరమూ ఆయన మంత్రివర్గంలో మంత్రులుగా వున్నాము. ఆయనకున్న విశిష్టమైన వ్యక్తిత్వాన్ని చాలా సార్లు చూశాం . ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన పేరులో కులాన్ని గుర్తించడానికి అవకాశం వున్న అంశాన్ని తొలగించడం కోసం గజిట్‌లో భవనం వెంకట్రామ్‌రెడ్డి అని కాకుండా తన పేరును భవనం వెంకట్రామ్ గా మార్చుకున్న విశిష్టమైన వ్యక్తిత్వం గల మనిషి ఆయన. ఆయన వ్యక్తిత్వం గురించి ఇంకా మాట్లాడవలసి వస్తే, చనిపోయిన తర్వాత తాను పది మందికి ఉపయోగపడాలని చెప్పి తన రెండు కళ్లను డొనేట్ చేసిన విశిష్టమైన వ్యక్తి ఆయన. ఆయన సంస్మరణ సభకు వచ్చినపుడు, నాగార్జునసాగర్‌లో ఆయన పేరు మీద ఒక డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడానికి మన ముఖ్యమంత్రిగారు అంగీకరించారు. ఆయన విగ్రహాన్ని గుంటూరులో ఆవిష్కరించడానికి ఏర్పాట్లు చేస్తామన్నారు. అలాగే అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో భవనం వెంకట్రామ్‌గారి పేరుమీద ఒక ప్రత్యేక వింగ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు.
ఉ.10.40

ఈ పాటికి దానికి సంబంధించిన ఉత్తర్వులు జారీ అయితే మంచిది. కాకుంటే వాటి గురించి ప్రకటించి, వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతున్నాను. ఈ రోజు ఆయన మనతో లేకపోవడం వల్ల మన రాష్ట్రం ఒక విశిష్టమైన వ్యక్తిని కోల్పోయింది. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు. ఆయన మృతి పట్ల కాంగ్రెసు శాసనసభాపక్షం సంపూర్ణమైన విచారాన్ని ప్రకటిస్తూ , ఆయన కుటుంబానికి భగవంతుడు అన్ని విధాల మేలు చేయాలని కోరుకుంటూ , ఆయన ఆత్మకు శాంతి కలిగించాలని కోరుకుంటూ, ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, భవనం వెంకట్రామ్‌గారు చిన్నప్పటి నుండి ఉన్న ఆశయాలను, అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని ఇంప్లిమెంట్ చేసి చూపెట్టారు. చదువుకోవడానికి అవకాశం లేని వారికి, కాలేజీకి వెళ్లడానికి అవకాశం లేనటువంటి వారికి ఇంటిలో ఉండి పని చేసుకుంటూ డిగ్రీ సంపాదించే అవకాశాన్ని , వారు అధికారంలోకి వచ్చిన తరువాత కల్పించారు. అదేరకంగా చిన్నప్పటి నుండి మత వివక్ష, కుల వివక్ష ఉండకూడదని మాట్లాడుతూ , ముఖ్యమంత్రి అయిన తరువాత నన్ను భవనం వెంకట్రామ్‌గా పిలవాలని, రెడ్డి అని పిలవవద్దని ఆచరణలో చేసి చూపించిన వ్యక్తి ఆయన. అదేరకంగా డ్రైఫామ్, అగ్రికల్చర్ గురించి ప్రచారం చేయడమే కాకుండా ఆచరిస్తూ నల్గొండలో తోటలను పెంచారు. దేవరకొండలో వారు వచ్చిన తరువాత బత్తాయి తోటలకు ప్రాముఖ్యత ఏర్పడిందని ఈ సంధర్భంగా మనవి చేస్తున్నాను. వారు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటిది తక్కువ సమయమే అయినా రాష్ట్రంలో అన్ని జిల్లాలు తిరిగి వారు అనుకున్న దానిని పాటించడంలో అక్షరాల వారికి

వారే సాటి అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని , వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కలిగించాలని భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్): అధ్యక్షా, రాష్ట్ర మాజి ముఖ్యమంత్రి భవనం వెంకట్రామ్‌గారి మృతి పట్ల మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. భవనం వెంకట్రామ్‌గారు తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డిగ్రీ ఓపెన్ యూనివర్సిటీకి సంబంధించి శ్రద్ధ తీసుకోవడం జరిగింది. ముఖ్యమంత్రిగా దిగిపోయిన తరువాత హార్టీ కల్చర్ , ఇతర వ్యవసాయ సంబంధమైన విషయాలలో నిమగ్నుడై, తనకు పెద్ద హోదా ఉందని మరిచిపోయి పనిచేసిన నిరాడంబరుడు ఆయన. వారి ఆత్మకు శాంతి చేకూరాలని మా సిపిఐఎమ్ పార్టీ తరపున సంతాపాన్ని తెలియ చేస్తూ , వారి కుటుంబానికి సానుభూతిని తెలియ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు(సిద్ధిపేట): మాజి ముఖ్యమంత్రి భవనం వెంకట్రామ్‌గారి మృతి చాలా విచారకరం. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని మేము బలపరుస్తున్నాము. వారు అత్యున్నతమైన ముఖ్యమంత్రి పదవిని చేపట్టినప్పటికీ ముఖ్యమంత్రి పదవి వదలి పెట్టిన తరువాత ఆయన గడపిన జీవితం నేటి రాజకీయవాదులకు చాలా ఆదర్శం . రైతు కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి అయినప్పటికీ స్వాతంత్ర్య సమరయోధులకు స్ఫూర్తి మంతుడైన వ్యక్తి ఆయన. పెద్ద పదవి చేపట్టిన తరువాత సామాన్య రైతుగా సామాన్యమైన జీవితాన్ని సాగించి అందరికీ ఆద ర్శంగా నిలిచారు. వారి మృతి మనందరికీ తీరని లోటు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియ చేస్తున్నాను.

శ్రీ జి. వెంకటరెడ్డి(దుగ్గిరాల): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన భవనం వెంకట్రామ్‌గారి సంతాప తీర్మానాన్ని మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. నేను గుంటూరు కాలేజీలో ఉన్నప్పుడు వారు అడ్వకేటుగా ఉండేవారు . అప్పటి నుండి వారితో నాకు బాగా దగ్గరి సన్నిహిత సంబంధం ఉంది. జయప్రదగారు , ఈయన గుంటూరులో ప్రాక్టీసు చేసేవారు. జయప్రదగారు వినుకొండ నుండి ఎన్నికై ఎలక్ట్రిసిటీ మంత్రిగా అయ్యారు. భవనం వెంకట్రామ్‌గారు ఎమ్.ఎల్.సి., ఎమ్.ఎల్.ఎ. కాకుండా చెన్నారెడ్డిగారి హయాంలో ఎడ్యుకేషన్ మినిస్టరుగా అపాయింట్ అవ్వడం జరిగింది. అప్పుడు నేను వారితో చాలా దగ్గరిగా ఉండే వాడిని. అప్పుడు ఎడ్యుకేషన్‌లో ఏ ఇష్యూస్ వచ్చినా ఆఫీసర్సును పిలిచి కాన్ఫరెన్సు పెట్టి స్టూడెంట్సుకు ఇబ్బంది లేకుండా ఎన్నో సంస్కరణలకు ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు. వారు ప్రతిరోజు ఇంగ్లీషు బుక్స్ చదువుకుంటూ ఉండేవారు. మంచి నాలెడ్జ్ సేకరించిన, మంచి విజన్ ఉన్న వ్యక్తి ఆయన. అటువంటి వ్యక్తి మన రాష్ట్రంలో ఎడ్యుకేషన్ మినిస్టరుగా ఉండి చాలా సంస్కరణలు చేశారు. అటువంటి వ్యక్తి మనకు లేక పోవడం చాలా విచారకరం . వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సంతాపాన్ని తెలియ చేస్తూ , ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

మేడమ్ స్పీకర్: ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్‌గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ , శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియ చేస్తున్నది. ఆయన 1931 జూలై 18వ తేదిన గుంటూరు జిల్లా ముప్పాళలో జన్మించారు. న్యాయశాస్త్ర పట్టభద్రుడై ఆయన న్యాయవాదిగా చేశారు. 1978వ సంవత్సరంలో మాజి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డిగారి మంత్రి వర్గంలో విద్యాశాఖా మంత్రిగా చేరి ఎమ్.ఎల్.సి.గా ఎన్నికయ్యారు. అంజయ్యగారి మంత్రి వర్గంలో రవాణా శాఖామంత్రిగా చేశారు. ఆయన 1982వ సంవత్సరం ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. వారు మంచి వక్త. దేశంలో మొట్టమొదటి సార్వత్రిక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పిన ఖ్యాతి భవనం వెంకట్రామ్‌గారికి దక్కుతుంది. వారు 2002 ఏప్రిల్ 6వ తేదిని మరణించారు. వారి వయస్సు 71 సంవత్సరాలు .

వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషాలు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిముషాలు మౌనం పాటించింది)

MADAM SPEAKER: As a mark of respect to of Sri Bhavanam Venkatram, the House is adjourned for half-an-hour.

(The House then adjourned for half-an-hour at 10.49 a.m.)

సభ తిరిగి గం . 11.24 ని.లకు సమావేశమైంది

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

**సంతాప ప్రతిపాదనలు**

(1) ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ పి. చెంచురామయ్య మృతిపట్ల

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ''ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసన సభా సభ్యులు శ్రీ పి. చెంచురామయ్యగారి మృతిపట్ల రు సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

శ్రీ పి. చెంచు రామయ్యగారు 1972-78 సంవత్సరాలలో నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గమునకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు నెల్లూరు జిల్లా కొఆపరేటివ్ బ్యాంకు డైరెక్టరుగాల కోస్టల్ బొర్డులో మెంబరుగా, అసెంబ్లీ ఫైనాన్షియల్ కమిటీ చైర్మన్‌గా పని చేసారు. వీరు రాష్ట్ర యాదవ సంఘ అధ్యక్షులుగా యాదవుల అభ్యున్నతికి మరియు గండిపాలెం ప్రాజెక్టు కొరకు విశేషంగా కృషి చేసారు.

వీరు 2002, ఏప్రిల్ 14వ తేదీన మరణించారు. వీరి వయసున 74 సంవత్సరాలు.

(2) ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ కుడుపూడి ప్రభాకరరావు మృతిపట్ల

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ''ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసన సభా సభ్యులు శ్రీ కుడిపూడి ప్రభాకరరావుగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ , శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

శ్రీ కుడుపూడి ప్రభాకరరావుగారు 1967-72, 1972-78, 1985-89 మరియు 1989-94 సంవత్సరాలలో తూర్పు గోదావరి జిల్లా అమలాపురం నియోజక వర్గమునకు శాసన సభా సభుగనిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు కృష్ణా-గోదావరి డెల్టా బోర్డు మెంబర్‌గా , ఎ.పి. స్పోర్ట్స్ కౌన్సిల్ వైస్-ప్రెసిడెంట్‌గా, ఆంధ్రా యూనివర్సిటీ సెనేట్ మెంబరుగా పని చేశారు. వీరు కాంగ్రెస్ శాసన సభా పక్షం ఉప నేతగా, పబ్లిక్ అకౌంట్స్ కమిటి, సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీల చైర్మన్‌గా పనిచేసారు. వీరు తమ పదవీ కాలంలో వాణిజ్య పన్నుల శాఖా మంత్రిగా పని చేసారు. వీరు శాసన సభా సమావేశాలలో మరియు కమిటీలలో చురుకుగా పాల్గొనేవారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎంతో కృషిచేసారు. వీరు 2002, ఏప్రిల్ 26 వ తేదీన మరణించారు. వీరి వయస్సు 69 సంవత్సరాలు.

(3) ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసన సభా సభ్యులు శ్రీ కారుమూరి లక్మీనారాయణరెడ్డి మృతిపట్ల

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ''ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ కారుమూరి లక్ష్మీనారాయణ రెడ్డి గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

శ్రీ లక్ష్మీనారాయణరెడ్డిగారు 1978-83 సంవత్సరాలలో గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గమునకు శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు పేద మరియు అట్టడుగు వర్గాల అభ్యున్నతికై ఎంతో కృషి చేసారు.

వీరు 2002, మే 14వ తేదీన మరణించారు. వీరి వయస్సు 55 సంవత్సరాలు.

(4) ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభా సభ్యులు శ్రీ ఎల్.బి. దుక్కుగారి మృతిపట్ల

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ''ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ ఎల్.బి. దుక్కుగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ , శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

శ్రీ ఎల్.బి. దుక్కుగారు 1983-85చ 1985-89, 1989-94 మరియు 1994-99 సంవత్సరాలలో విజయనగరం జిల్లా శృంగవరపుకోట నియోజక వర్గమునకు శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు అరకువ్యాలీ పంచాయతీ సమితి ప్రెసిడెంట్‌గా, అరకు వ్యాలీ వ్యవసాయాభివృద్ధి బ్యాంకు అధ్యక్షుడిగా , గ్రామ పంచాయతీ సర్పంచుగా మరియు శాసన సలో వివిధ కమిటీలకు సభ్యునిగా, ఛైర్మన్‌గా పని చేసారు. వీరు పేద మరియు ఎస్.టి . వర్గాల అభ్యున్నతికై ఎంతొ కృషి చేసారు.

వీరు కొంత కాలంగా అస్వస్తులుగా ఉంటూ 2002, మే 17 వ తేదీన మరణించారు. వీరి వయస్సు 61 సంవత్సరాలు.

(5) పూర్వపు హైదరాబాదు లెజిస్లేటివ్ అసెంబ్లీ సభ్యులు శ్రీ బద్దం మల్లారెడ్డి మృతిపట్ల

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ''పూర్వపు హైదరాబాద్ లెజిస్లేటివ్ అసెంబ్లీ, శాసన సభా సభ్యులు శ్రీ బద్దం మల్లారెడ్డిగారి మృతి పట్ల''

శ్రీ మల్లారెడ్డిగారు 1952-57 సంవత్సరాలలో కరీంనగర్ జిల్లా బుగ్గారం నియోజకవర్గమునకు శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు గాలిపల్లి గ్రామ సర్పంచ్‌గా పనిచేసారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేసారు.

వీరు 2002, మే 20వ తేదీన మరణించారు. వీరి వయస్సు 90 సంవత్సరాలు.

(6) ''ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ పి. సుధీర్ కుమార్ మృతి పట్ల''

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసన సభా సభ్యులు శ్రీ పి. సుధీర్ కుమార్ గారి మృతిపట్ల ఈ సుభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

శ్రీ సుధీర్ కుమార్‌గారు 1989-94 సంవత్సరాలలో హైదరాబాదు జిల్లా మలక్‌పేట నియోజకవర్గమునకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు సుమారు 7 సంవత్సరాలపాటు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా పనిచేసారు. వీరు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఎంతో కృషిచేసారు.

వీరు గత కొంత కాలంగా అస్వస్థులుగా ఉంటూ 2002, మే 26 వ తేదీన మరణించారు. వీరి వయస్సు

42 సంవత్సరాలు.

(7) '' ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ వై. ఆది నారాయణ రెడ్డి మృతిపట్ల''

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ''ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభా సభ్యులు శ్రీ వై. ఆదినారాయణరెడ్డిగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ , శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

కాంగ్రెస్ నాయకుడైన శ్రీ ఆదినారాయణరెడ్డి గారు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు. వీరు క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకుగా పాల్గొని మూడు సంవత్సరాల పాటు జైలు శిక్ష అనుభవించారు మరియు 1952-57 , 1957-62 సంవత్సరాలలో కడప జిల్లా రాయచోటి నియోజకవర్గమునకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు రెండు పర్యాయములు విధాన పరిషత్ సభ్యునిగా మరియు రాజ్యసభ సభ్యునిగా ఉన్నారు. వీరు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులుగా పనిచేసారు.

వీరు కొంత కాలంగా అస్వస్థులుగా ఉంటూ 2002, జూన్ 8వ తేదీన మరణించారు. వీరి వయస్సు 86 సంవత్సరములు.

(8) ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభా సభ్యులు శ్రీ చేబ్రోలు హనుమయ్య మృతి పట్ల

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : '' ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ చేబ్రోలు హనుమయ్యగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

శ్రీ హనుమయ్యగారు 1962-67 సం. లో గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గమునకు , 1967-72 సం . లో గుంటూరు నియోజక వర్గమునకు శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. 1976 సం .లో విధాన పరిషత్ సభ్యునిగా ఎన్నికయ్యారు. వీరు గుంటూరు మున్సిపాలిటీ ఛైర్మన్‌గా పనిచేసారు. వీరు తమ పదవీ కాలంలో రవాణా శాఖా మంత్రిగా, మార్కెటింగ్ శాఖా మంత్రిగా పని చేసారు. వీరు క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. గుంటూరుకు మంచినీటిని అందించే ''సంగం జాగర్లమూడి మంచినీటి పథకం '' కొరకు తీవ్రంగా కృషి చేసారు.

వీరు కొంత కాలంగా అస్వస్థులుగా ఉంటూ 2002, జూన్ 20వ తేదీన మరణించారు. వీరి వయస్సు 78 సంవత్సరములు.

ఉ.11.30

(9) ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ టి.నర్సింహారెడ్డి మృతి పట్ల

ఆంధ్రప్రదేశ్ విధానసభ మాజీ శాసన సభ్యులు శ్రీ టి . న ర్సింహారెడ్డిగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది . శ్రీ నర్సింహారెడ్డిగారు 1962- 67,

1972-78 లో కడప జిల్లా, జమ్మలమడుగు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు . జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాల కమిటి ఛైర్మన్‌గా వున్నారు . ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ బోర్డు సభ్యులుగా కూడా పనిచేశారు . జూలై 11, 2002 న మరణించారు . ఆయన వయస్సు 74 సంవత్సరాలు .

వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషాలు మౌనం పాటించాలని కోరుతున్నాను .

(సభ్యులందరూ రెండు నిముషాలు మౌనం పాటించడం జరిగింది . )

## ప్రకటన
## ప్యానెల్ ఛైర్మన్ నియామకం గురించి

MADAM SPEAKER: I am to announce to the House that the Hon'ble Speaker has nominated the following Members to be on the panel of Chairmen for the Eighth Session.

1. Sri M.V.Krishna Rao
2. Smt.B.Sobha Nagi Reddy
3. Sri K.Jayaram
4. Sri C.Muthyam Reddy
5. Sri D.S.Redya Naik
6. Sri K.Hari Babu

MADAM SPEAKER: All the papers are deemed to have been laid and placed on the Table.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy in each of the following Ordinances, as required under Clause 2(a) of article 213 of the Constitution of Inida:

i) The Andhra Pradesh Municipalities (Second Amendment) Ordinance, 2002 (A.P.Ordinance No.2 of 2002)

ii)The Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Ordinance, 2002 (A.P.Ordinance No.4 of 2002).

2. A copy of the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) (Amendment) Ordinance, 2002 (A.P.Ordinance No.3 of 2002), as required under clause 2 (a) of article 213 of the Constitution of India.

3. A copy of the Andhra Pradesh Panchayat Raj (Amendment) Ordinance, 2002 (A.P.Ordinance No.5 of 2002), as required under clause 2 (a) of article 213 of the Constitution of India.

4. A copy of the Andhra Pradesh Industrial Single Window Clearance Ordinance, 2002 (A.P.Ordinance No.6 of 2002), as required under Clause 2 (a) of article 213 of the Constitution of India.

## సభా సమక్షంలో పెట్టిన పత్రములు

A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 15th July, 2002.

## జీరో అవర్

శ్రీ ఎన్ . వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు)– నా కాన్‌స్టిట్యుయెన్సీలో 32 ఎకరాలు గల ఆసామి – శ్రీ వెంకటసుబ్బారెడ్డి మరియు శ్రీమతి ఈశ్వరమ్మ పురుగుల మందు త్రాగి చనిపోయారు . 15 సంవత్సరాల నుంచి వ్యవసాయం చేస్తూ పత్తి పండిస్తున్నారు . దాని వల్ల తీవ్ర నష్టానికి గురి అవుతూ, ప్రతి సంవత్సరం రెండు, మూడు ఎకరాలు అమ్ముతూ, అప్పులు కడుతూ వచ్చారు . ప్రభుత్వం సరఫరా చేసే విత్తనాలు సరిగా కాపుకు రాకుండా వుండడం వల్ల వున్న భూమిని , ఇళ్లు అమ్ముకుని తాను బ్రతికేది కష్టమని భావించి, ఆ పరిస్థితుల్లో వారి తల్లిదండ్రుల సమాధి దగ్గరకు పోయి పురుగుల మందు తాగి చనిపోయారు . వారికి చాలా చిన్న పిల్లలు వున్నారు . కొడుకులు, కోడండ్లు వున్నారు . చాలా దుర్బ ర పరిస్థితుల్లో వున్నారు . భూమి, ఇళ్లు పోయింది . చాలా తీవ్రనష్టానికి గురి అయ్యారు . ఊరుకు ఊరు అంతా కూడావారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరాలని చెప్పారు . మీద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను . వారికి, చెరొక లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ఇవాలని కోరుతున్నాను.. గతంలో 1999 వరకూ అక్కడ చనిపోయిన రైతులకు ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు . ఈ మధ్య కాలంలో ప్రభుత్వం అలసత్వం వల్ల చనిపోతున్నారు . ఇది చాలా పిటీ కేసు . ప్రజలు అందరూ చూశారు . వారు చాలా మంచి రైతులు . ఎలాంటి దుర్గుణాలు లేవు . అటువంటి ఇ రైతులు దీనావస్థలో వున్నారు . చాలా మంది రైతులు ఇబ్బంధికర పరిస్థితుల్లో వున్నారు . ప్రభుత్వం దీనిని గుర్తించి, దయతో ఈ కేసును దృష్టిలో వుంచుకుని శ్రీ వెంకటసుబ్బారెడ్డి మరియు శ్రీమతి ఈశ్వరమ్మకు చెరొక లక్షరూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను .

శ్రీ పి . అశోకగజపతిరాజు – అధ్యక్షా, నోటు చేస్తున్నాను . సూసైడ్‌కు మాత్రం ex-gratia వుండదు .

(అంతరాయం )

శ్రీ ఎన్ . వరదరాజులు రెడ్డి – వారు చాలా ఇబ్బంధికర పరిస్థితిలో వున్నారు . రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు .-----

శ్రీ అయ్యాజి వేమ, మానేపల్లి (నగరం)– అధ్యక్షా, నా నియోజకవర్గంలో మామిడిపల్లి మండలంలో ప్రభుత్వం జూనియర్ కళాశాల శాంక్షన్ అయింది . జిల్లా పరిషత్తు హైస్కూలులో రెండూ కలిపి నడుపుతున్నారు . ఆ సైటును జిల్లా పరిషత్తు స్థలాన్ని జూనియర్ కళాశాలకు కెటాయించాలని ఇప్పటికె 13 సంవత్సరాల క్రితం ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నారు . పంచాయతిరాజ్ శాఖాధికారుల చుట్టూ తిరుగుతున్నారు . మార్కెట్ కమిటి కార్యాలయం కూడా వుంది . అక్కడ అధికారులు పనిచెయడం లేదు . పైగా మార్కెట్ కమిటి ఛైర్మన్‌గారు వెళితే నానా మాటలు అనడం జరిగింది . 13 సంవత్సరాలుగా ప్రభుత్వ అధికారుల వద్ద ఫైలు పెండింగులో వుంది . ఇరుకు భవనాల్లో హైస్కూలు, జూనియర్ కాజేజిని నడపడం చాలా కష్టంగా వుంది . వెంటనే ప్రభుత్వ అధికారులు బైఫర్‌కేషన్ ఫైలును ఇమ్మిడియేట్‌గా క్లియర్ చేసి , జూనియర్

కళాశాలకు స్థలాన్ని కేటాయించడం వల్ల, మార్కెట్ కమిటి స్థలాన్ని కేటాయించచడం వల్ల రెండు భవనాలు కట్టుకుని వేరువెరుగా ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించుకుని విద్యార్థులు విద్యను అభ్యసించడానికి వీలుంటుంది . మార్కెట్ కమిటి కూడా రైతులకు సేవచేయడానికి అవికాశం వుంటుంది . పంచాయతిరాజ్ అధికారులు ఇమ్మిడియేట్‌గా స్పంధించి చర్య తీసుకోవాలి . ఇది పంచాయతిరాజ్ మంత్రిగారికి సంబంధించిని విషయం . వారు వినాలి . మార్కెట్ కమిటి ఛైర్మన్‌గారు వెళితే అధికారులు వినడం లేదు . ఇక్కడ మంత్రిగారు వినడం లేదు . 13 సంవత్సరాల నుంచి ఇరుకు గదుల్లో పిల్లలు చదువుతున్నారు . ఇది నా నియోజకవర్గంలో వుంది . ఇప్పుడు అయినా కళ్ళు తెరచి, బైఫర్‌కేషన్ ఫైలు క్లియర్ చెసి, జూనియంౕ కాలేజీ భవనం , మార్కెట్ కమిటి భవనం నిర్మించుకోవడానికి చర్యలు తీసుకోవాలి . మంత్రిగారు స్పంధించి ఫైలు క్లియంౕ చెస్తారాయని మిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ పి. శ్రీనివాస్ రెడ్డి – గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోటు చేసుకున్నాము . తగిన చర్య తీసుకుంటాము .

శ్రీ నోముల నర్సింహయ్య – ఇది ప్రత్యేకించి ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం వైపు నుంచి పెద్దలందరూ ఆలోచించవలసిన అంశం . ఇంతకు ముందు 34 సంవత్సరాలు వున్న వయోపరిమితిని, నిరుద్యోగులకు సంబంధించి 28 సంవత్సరాలకు చేశారు . 6 సంవత్సరాలు తగ్గించారు . లక్షలాది మంది నిరుద్యోగులు అనర్హులు అయ్యారు . ఏరకమైన పోటీ పరీక్ష లెకుండా పోయారు . దీనికి సంబంధించి, అధ్యక్షా, ఒక వైపు నుంచి ప్రపంచ బ్యాంకు తీర్థం పుచ్చుకుని తగ్గించాలని వుంది . ఇది నిజం . వయోపరిమితిని తగ్గించడం వల్ల జిల్లాలలో వేలకు వేల మంది నిరుద్యోగులు ఉద్యోగ అర్హ త కోల్పోయారు . ప్రత్యేకించి ఎజిబిఎస్‌సి చేయడానికి 24 –25 సంవత్సరాలు పడుతుంది . వారిని కాంట్రాక్టు బెసిసంలో పని చేయించుకుంటునాసరు . 6 సంవత్సరాలు నుంచి రిక్రూట్‌మెంటు లేదు . వారు అప్లయి చెసుకోవడానికి వీలు లేదని డెసై చెస్తె ఎంత ఇబ్బంధిగా వుంటుందో ఒకసారి ఆలోచించాలని తమద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను .
ఉ.11.40

ఎస్.సి, ఎస్.టి, బి.సి లకు చెంది గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రతి వారు 24 సంవత్సరాలకు ముందు ఎప్పుడూ కూడా డిగ్రీ పూర్తి చెయ్యడానికి వీలు లేకుండా ఉంది. 24 సంవత్సరాలకు డిగ్రీ అయిన తరువాత మిగతా 4 సంవత్సరాలలో ఉద్యోగం దొరికే పరిస్థితి తక్కువ. పోటీ పరీక్షలు 10 సంవత్సరాలకు ఒకసారి పెడుతున్నారు. 1990 తరువాత 1999లో గ్రూప్–1 కానీ గ్రూప్–11లకు కానీ పోటీ పరీక్షలు నిర్వహించారు. ఒక వైపున ఉద్యోగ అవకాశాలు లేవు. గతంలో కూడా 1967 నుంచి 1975 వరకూ పోటీ పరీక్షలు నిర్వహించలేదు. ఆరు సంవత్సరాలకు ఒకసారి ఖచ్చితంగా నిర్వహించాలి. నిరుద్యోగులకు వయోపరిమితిని పెంచుతూ 1976లో జి.వొ ఇచ్చారు. తరువాత ప్రపంచ బ్యాంకు చెప్పిందో, ఎవరు చెప్పారో కానీ ఒక్క వేటుతో దానిని పోగొట్టారు. ప్రపంచ బ్యాంకుకు స్వామి కార్యం నెరవేరింది. ప్రభుత్వానికి డబ్బు లేదని అంటున్నారు కనుక స్వకార్యం నెరవేరినట్లు అయింది. నిరుద్యోగులు ఆందోళనతో ఉన్నారు. ఇది అందరి సభ్యులకు చెందిన విషయం. కార్యం వెళ్లదీసుకునే పరిస్థితి ఉంది. కాంట్రాక్ట్ బేసిస్‌లో ఉద్యోగులను తీసుకున్నారు. వారు సర్వీసులో ఉన్నారు. సి.సి.ఎ రూల్స్ అప్లయ్ అవుతాయి. వారిని ఉద్యోగాల లోకి తీసుకోక పోవడం వల్ల అన్యాయం జరుగుతోంది. తీవ్రమైన పరిస్థితి ఉంది. దయచేసి పరిశీలించాలి. ఆందోళనతో ఉన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలి.

శ్రీ కె. విజయరామారావుః నోట్ చేసుకున్నాను. తగిన యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ కె. చంద్రశేఖర రావుః అధ్యక్షా, గత సంవత్సరం రాష్ట్రమంతటా కూడా తీవ్రమైన దుర్భిక్షాన్ని మనందరం చూశాము. 900 లకు పైగా మండలాలను రాష్ట్ర ప్రభుత్వం కరువు క్రింద ప్రకటించింది. ఈ సంవత్సరం కూడా ఎక్కడా చినుకు లేదు.

రైతులకు కునుకు లేదు. ఈ తరుణంలో నిర్బంధ రుణ వసూలు పేరుతో ఆటవికంగా, దుర్మార్గంగా వసూళ్లు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా సహకార బ్యాంకులలో రుణ వసూళ్లు చాలా దారుణంగా చేస్తున్నారు. రైతులను మానసికంగా ఆందోళనకు, వత్తిడికి గురి చేసి, రైతుల ఆత్మహత్యలకు దారి తీసే విధానంగా ఉంది. వరంగల్ జిల్లాలో నిర్బంధంగా రుణ వసూళ్లు చేసే విధానం చాలా దారుణంగా ఉంది. కుటుంబ యజమాని ఇంట్లో లేకపోయినా, అధికారులు వారి ఇంటి ముందే పడుకోవడం, తాళాలు వెయ్యడం ద్వారా మానసికంగా వారిని వత్తిడికి గురి చేస్తున్నారు. కరవు పరిస్థితి ఎక్కడ పోయిందని, ఎక్కడ వర్షాలు బాగా పడ్డాయని, ఎక్కడ పంటలు బాగా పండాయని, ఎక్కడ రై తులు ఆర్థికంగా బలపడ్డారని చెప్పి రుణాలు బలవంతంగా వసూలు చేస్తున్నారో అర్థం కావడం లేదు. ఒకసారి ఖచ్చితంగా కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందంటే, ఆటోమేటిక్‌గా రుణాల రీషెడ్యూల్ జరగాలి. కానీ ఆ రకంగా జరగడం లేదు. కరెంటును గ్రామాలకు గ్రామాలకే నిలుపుదల చేస్తున్నారు. దాని వల్ల అక్కడ చెల్లించిన రైతులు కూడా నష్టపోయే పరిస్థితి ఉంటోంది. మూడు, నాలుగు గంటల పాటు కరెంటు లేకుండా చెయ్యడం వల్ల మంచి నీటికి, సాగు నీటికి కూడా ఇబ్బంది కలిగి, ప్రజలు తీవ్రమైన ఆందోళనకు గురి అవుతున్నారు. నిర్బంధ రుణ వసూలు తీవ్రమైన విషయం. ప్రభుత్వం వెంటనే స్పందించి, అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చి, నిలుపుదల చెయ్యాలని టి.ఆర్.ఎస్ తరఫున డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్ర రావుః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీమ ఆర్. శోభ(మదనపల్లె)ః అధ్యక్షా, ట్రాన్స్‌పోర్ట్ మంత్రిగారికి సంబంధించినది. మా మదనపల్లి నియోజక వర్గంలో అన్ని మండలాల కంటే బి. కొత్తకోట మండలంలో జనాభా ఎక్కువ. అక్కడ బస్ స్టేషన్ లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. షెల్టర్ లేక, రోడ్ల మీద నిలబడి బస్సులు ఎక్కుతున్నారు. ట్రాఫిక్ మూవ్‌మెంట్‌కు కూడా చాలా ఇబ్బందిగా తయారయింది. రెండున్నర సంవత్సరాల క్రితమే మంత్రిగారికి దీని మీద దృష్టి పెట్టాలని ప్రతిపాదన పెట్టాము. అక్కడి ప్రజలు కూడా విరాళంగా స్థలం ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. కానీ ఇంత వరకూ ఏ విధంగానూ చర్యలు తీసుకోలేదు. అతి త్వరగా దీని మీద చర్య తీసుకోవాలని, కార్యరూపం దాల్చేలా చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ టి. శ్రీనివాస్‌యాదవ్ః నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారు రాగానే వారి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది.

డా. ఎస్. అరుణ( గుంటూరు -2)ః అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్నటువంటి రైతు బజార్లలో గుంటూరు-2 లో ఉన్న రైతు బజారు చాలా చక్కగా జరిగే రైతు బజారు. మేము విదేశీ పర్యటనకు వెళ్లినప్పుడు సౌత్ కొరియా, థాయ్‌ల్యాండ్‌లలోచూశాము. రైతు బజార్లు చాలా కన్వీనియెంట్‌గా, ఉపయోగించే విధంగా ఉన్నాయి. మా రైతు బజారు గురించి లాస్ట్ టైం అసెంబ్లీలో మార్కెటింగ్ మంత్రిగారికి చెప్పాము. వెంటనే చేస్తామని వారన్నారు. కనీస వసతులు కూడా లేకుండా రైతులు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే మంత్రిగారు నోట్ చేసుకుని తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వడ్డె శోభనాద్రీశ్వర రావుః వారు చెప్పింది నోట్ చేసుకున్నాను. మార్కెటింగ్ మంత్రిగారి దృష్టికి తెచ్చి, తగిన చర్యలు తీసుకునేలా చేస్తాము.

## అర్జీల సమర్పణ

శ్రీ ఎం.వి. కృష్ణారావు(ఇచ్చాపురం)ః అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలోని కొన్ని మండలాలలో బెంతొరియా అని చెప్పబడే ట్రైబల్ జాతి ఉంది. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం తయారు చేసిన ఎ.పి ఎస్.టి లిస్ట్‌లో నమోదయింది. మన ప్రభుత్వం జి.వొ ఇచ్చింది. వారిని ఏ విధంగా గుర్తించాలి, ఏ ఏ మండలాలలో ఉన్నారు అనే విషయంలో జి.వొ ఇచ్చిన తరువాత ఎస్.టి సర్టిఫికేట్స్ వారికి

కొంత కాలం ఇచ్చారు. కానీ టెక్కలి రెవెన్యూ డివిజన్‌లో ఈ నాడు ఇవ్వడం మానేశారు. మానేయడమే కాకుండా రెవెన్యూ రికార్డ్స్‌లో బెంతొరియా పేరు ఉన్న చోట ఒ.సి. ఒరియా బ్రాహ్మిన్ అని వ్రాయడం మొదలు పెట్టారు. అంటే వారిని దెబ్బతీయడానికి ఏదో కుతంత్రం జరుగుతోంది. ఆ జాతిని బలహీనపరచడానికి చూస్తున్నారు. వారు బలహీన వర్గాల వారు. తగిన చర్య తీసుకుని, తిరిగి వారికి ఎస్.టి ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని కోరుతున్నాను.

(అర్జీని గౌ. ఉపాధ్యక్షుల వారికి సమర్పించారు.)

శ్రీ అర్. శ్రీనివాస్ : ఇది ఆర్ అండ్ బికి సంబంధించిన విషయం. మిర్యాలగుడా నుంచి కోదాడ వరకూ రోడ్డును విస్తరించారు. కానీ కల్వర్టులను మరిచిపోయారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. కల్వర్ట్‌లను పెంచే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆర్ అండ్ బి మంత్రిగారిని కోరుతున్నాను.

(అర్జీని గౌ. ఉపాధ్యక్షుల వారికి సమర్పించారు.)

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం): హైదరాబాద్ నగరంలోని బడీచౌడీ ప్రాంతంలోని పని చేసి రిటైర్ అయిన స్థానిక ఉద్యోగులకు డి.ఎ ఇవ్వడం లేదు. వారు అభ్యర్థిస్తున్నారు. వెంటనే ఇవ్వాలి.

(అర్జీని గౌ. ఉపాధ్యక్షుల వారికి సమర్పించారు.)

## 304 నియమం క్రింద ప్రస్తావించబడిన అంశం.
## రాష్ట్రంలో నీరు–మీరు కార్యక్రమం అమలును గూర్చి.

...

శ్రీ జి. జైపాల్ యాదవ్(కల్వకుర్తి): ఈ రోజు నీరు–మీరు పథకం మీద చర్చ తీసుకోవడం చాలా హర్షదాయకమైన విషయం. వర్షాభావంతో, కరువు కాటకాలతో సతమతం అవుతున్న ఈ తరుణంలోప్రభుత్వం దీనిపై చర్చించడానికి అవకాశం ఇవ్వడం వల్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి దోహదపడుతున్నది. పంచభూతాలలో అతి ప్రధానమైనది నీరు. సకల చరాచర ప్రాణికోటికి ప్రాణాధారం నీరు. నీరు లేకపోతే ప్రాణి కోటి మనుగడే ఉండదు. ప్రపంచం మనుగడే ఉండదు. కాబట్టి నీటి సంరక్షణ మన సంరక్షణ. నీటిని కాపాడుకోకపోతే, రాష్ట్రం మొత్తం కరువు కాటకాలతో సతమతమయ్యే అవకాశం ఉంటుంది. అందుకోసం పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని, నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని, భూగర్భ జలాలను కాపాడుతూ, నదులలోని నీరు సముద్రం పాలు కాకుండా కాపాడుకోవలసిన అవసరం ఉంది.
ఉ.11.50

ఈరోజు సరస్సులు కాని, నదులు కాని కాలుష్యం బారిన పడి త్రాగడానికి నీరు ఉపయోగపడడం లేదు అన్న సత్యాన్ని అందరూ గ్రహించిన వాస్తవం. మనకు భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే నీటిని అన్ని విధాలా కాపాడుకోవడం అవసరం. అదే విధంగా 2025 నాటికి ప్రపంచంలో ఉన్న జనాభాలో మూడింట రెండు వంతులు తీవ్రంగా నీటి కొరతను ఎదుర్కొనే అవకాశం ఉందని చెప్పి ఈ రోజు నిపుణులు చెబుతున్న అభిప్రాయం. అదే విధంగా మన దేశంలో సంవత్సరంలో సగటున 100 గంటల పాటు వర్షం కురిస్తే మిగతా 8660 గంటలు చినుకు పడకుండా ఈ రోజు ఉన్న పరిస్థితి.

అదే విధంగా మన దేశంలో అత్యధిక వర్షపాతం నమోదైన చిరపుంజిలో ఏటా 11 మీటర్ల వర్షం నమోదవుతున్నది. అక్కడ కూడా త్రాగడానికి నీటి సమస్యలు ఏర్పడుతున్నాయి. ఏటా 20 నుంచి 30 ఎమ్.హెచ్.ఏ.ఎమ్ వర్షపు నీటిని సంరక్షించగలిగితే అనేక నీటి సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. అదే విధంగా భూగర్భ ఉపరితల జల వనరులపై వత్తిడి తగ్గడానికి గణనీయమైన అవకాశం ఉంది. భారత దేశంలో 1974 లో జలవనరుల వినియోగం 38 ఎమ్.హెచ్.ఏ.ఎమ్‌లు ఉండగా 2025 నాటికి 105 ఎమ్.హెచ్.ఏ.ఎమ్‌లు నీరు అవసరం అవుతుందని అంచనా ఉంది. సాగునీరు 35 నుంచి 77 ఎమ్.హెచ్.ఏ.ఎమ్ లు అవసరం ఉంది. పారిశ్రామిక గృహ అవసరాలకు 3 నుంచి 28 ఎమ్.హెచ్.ఏ.ఎమ్ లు అవసరం ఉంది. ప్రపంచంలో మొత్తం 25.5 కోట్ల హెక్టార్ల భూమికి నీటి పారుదల సౌకర్యం ఉంటే అందులో భారత దేశంలో 5.1 శాతం హెక్టార్లకు నీరు ఉపయోగపడుతున్నదని అంచనా ఉంది. ఆంధ్ర రాష్ట్రంలో 3.93 కోట్ల ఎకరాలు వ్యవసాయ యోగ్యమైన భూమి ఉంది. అందులో 1.28 కోట్ల ఎకరాలకు సాగునీటి సౌకర్యం ఉంది. ఇంకా 17.2 కోట్ల భూమికి నీరు అవసరం ఉంది. దానికి నీటి వసతి కల్పించవలసిన బాధ్యత కూడా ఈ రోజు మన అందరిపైన ఉంది అని తెలియజేస్తున్నాను. అదే విధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి పెన్నా, కృష్ణా, గోదావరి తదితర నదులలో 2746 టి.ఎమ్.సి ల నీరు నిలువ ఉంచడానికి అవకాశం ఉంది. ఈ రోజు 1800 టిఎమ్‌సిల నీరు ఉపయోగించుకుంటున్నాము. ఇంకా సుమారు 1000 టిఎమ్‌సిల నీరు సముద్రం పాలవుతున్నాయి. కనుక ప్రభుత్వం కొత్తగా చేపట్టిన పథకాలు పుర్తి చేసినట్లయితే 292 టిఎమ్‌సిల నీరు ఉపయోగించుకోవడానికి అవకాశం ఉంది. ఇంకా 654 టి.ఎమ్.సిల వాటర్ ప్లాన్ చేయవలసిన అవసరం ఉంది.

అదే విధంగా ఈ రోజు ఎంతో అభివృద్ధి చెందిన దేశాలలో ఈ నీటి కొరత ఏర్పడింది. ఇండోనేషియా లో భూగోళ నగరంలో అదుపుతప్పిన నీటిని పొదుపు ద్వారా నిలువ చేసినందువల్ల మూడు నెలల్లో సత్ఫలితాలు సాధించి అక్కడ మంచి నీటి సౌకర్యం కల్పించడానికి అవకాశం ఏర్పడింది అని మనకు రిపోర్ట్స్ ఉన్నాయి. బంగ్లాదేశ్‌లో నీటి సంరక్షణ పద్ధతులు అనుసరించడం వల్ల మెరుగైన ఫలితాలు కలిగించడానికి అవకాశం ఏర్పడింది. ఇజ్రాయిల్ లేటెస్ట్ టెక్నాలజీ అభివృద్ధి చెందిన దేశంలో నీటి సాధారణ వర్షపాతం తక్కువ ఉన్నా కూడా అక్కడ నీటిని బంగారంకన్నా ఎక్కువగా కాపాడుకుంటూ అక్కడి వ్యవసాయాన్ని స్ప్రింక్లర్స్ ద్వారా, డ్రిప్ ఇరిగేషన్ సిస్టం ద్వారా నీరు వృధా కాకుండా కాపాడుకుంటూ నీరు స్వయంసంవృద్ధి సాధించడానికి అవకాశం ఏర్పడింది. సింగపూర్ దేశాలలో నదులు లేనప్పటికీ అక్కడున్న 50 శాతం క్యాచ్‌మెంట్ ఏరియాగా మార్చుకుని అక్కడ భవనాలపై కురిసిన నీటిని స్టోర్ చేసుకుని నీటి కొరత తీర్చడానికి అవకాశం ఏర్పరుస్తున్నారు. అనేక దేశాలలో చైనా మైదాన ప్రాంతాలలో 1970–74 మధ్య కాలంలో నీటి గుంతలు నిర్మించారు. ఆ దేశంలో నీటి అవసరాన్ని గుర్తించి వారు పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

గత శతాబ్ద కాలంలో ప్రపంచ జనాభా నాలుగు రెట్లు పెరిగి నీటి అవసరాలు 6 నుంచి 7 శాతం పెరుగుతున్నందువల్ల ఈ రోజు నీటిని ఏ విధంగా స్టోర్ చేసుకోవాలనే విషయంలో మనం కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. తాగడానికి పరిశుభ్రమైన నీరు కావాలి. అభివృద్ధి చెందిన వర్ధమాన దేశాలలో 120 కోట్ల మందికి అంటే 20 శాతం మందికి ఇప్పుడున్న లెక్కల ప్రకారం తీసుకున్నా తాగునీటి వసతి అందడం లేదు అని సర్వే రిపోర్టులు తెలియజేస్తున్న వాస్తవాలను మనం గ్రహించాలి. దాదాపు 300 కోట్లు అంటే 50 శాతం మందికి పారిశుధ్య సౌకర్యం లేదు. అది కూడా ప్రపంచం మొత్తం మీద ఉన్న సమస్య. మన దేశంలో మన రాష్ట్రంలో 40 లక్షల మందికి ఈ రోజు రక్షిత మంచినీరు సరఫరా కానందువల్ల గ్యాస్ట్రో ఎంట్రిటైస్ బారిన పడి ప్రతసంవత్సరం చనిపోయే సందర్భం ఈ నీటి కాలుష్యం వల్ల ఏర్పడింది. అది కూడా మనం పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉంది.

నీటి కోసం వివిధ రాష్ట్రాల మధ్య, దేశాల మధ్య తగాదాలు తలఎత్తడానికి అవకాశం ఉంది. ఒకవేళ మూడవ ప్రపంచ యుద్ధం వస్తే కేవలం నీటి కోసం కావచ్చని ఈ రోజు నిపుణులు వ్యాఖ్యానించడం జరుగుతున్నది. అదే విధంగా రానున్న దుష్పరిణామాలను ఎదుర్కొనే ఉద్దేశంతో నీటికాలుష్యం అరికట్టడానికి జలవనరులను మేలైన పద్ధతిలో ఉపయోగించుకుంటే

బాగుంటుందని ఆలోచిస్తున్నారు. అదే విధంగా వాననీటిని రక్షించడానికి భూగర్భ జల వనరులను రీఛార్జి చేసుకుంటూ నదుల ప్రక్షాళనకు నడుము బిగించి రీ సైక్లింగ్ ప్రక్రియ ను వాడుకోవచ్చని తెలియజేయడం జరుగుతున్నది. ఎండిపోయిన బావులను రీఛార్జ్ చేసుకుంటూ నీటి ని నింపుకుంటే కొంతవరకు వాటర్ పర్క్యులేషన్ ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవడానికి అవకాశం ఉంది. ఆ విధంగా ఆధునిక సంప్రదాయ పద్ధతులతో సరికొత్త పద్ధతులను రూపొందించుకుని జలాన్ని రక్షించుకోవలసిన బాధ్యత ఉంది. అదే విధంగా నీరు మీరు కార్యక్రమం, జల యజ్ఞం రెండూ కూడా రెండు భాగాలు. నీటితోబాటు జలయజ్ఞం, వన యజ్ఞం ఈ రెండిటికీ ఎంతో అనుబంధం ఉంది. జలాన్ని కాపాడుకుంటే చెట్లు పెంచుకోవడానికి అడవులు పెంచుకోవడానికి అవకాశం ఉంది. ఆ విధంగా పచ్చదనం, పరిశుభ్రత కాపాడుకోవడానికి అవకాశం ఉంది. అదే విధంగా చెట్లు పెంచుకున్నట్లయితే ఈ రోజు అడవులు 30 శాతం భూభాగంలో పెంచుకున్నట్లయితే మేఘాలు ఆకర్షించబడి సకాలంలో వర్షాలు కురిసి అన్ని కాలాలు సమతుల్యంగా ఉంటాయి. వర్షా కాలం, వేసవి కాలం, సీతా కాలం అన్ని కాలాలు సమతుల్యంగా ఉండే విధంగా ఉంటుంది. అందుచేత ఈ నీరు మీరు కార్యక్రమం ఉద్యమ స్థాయిలో నీటి యాజమాన్యం సమర్థవంతంగా పటిష్టం చెందాలి. ప్రభుత్వం కూడా ఈరోజు సంబంధిత శాఖలను జల సంరక్షణ విధానాన్ని సమన్వయం చేశాయి. రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో , మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో వాటర్ కన్జర్వేషన్ కమిటీలు ఏర్పాటు చేసి నీటిని ఏ విధంగా ఉపయోగించుకోవాలో, సముద్రం పాలు కాకుండా, వృధా కాకుండా ఎక్కడి నీరు అక్కడ స్టోర్ చేసుకోవడానికి దీనికి అన్ని చర్యలు తీసుకోవడానికి ఈ రోజు ప్రభుత్వం అన్ని శాఖల వారిని, ఇందులో భాగస్వాములను చేసి నీటిని కాపాడుకోవడానికి కార్యక్రమాలు రూపొందించి చట్టాలు తీసుకు రావడం జరిగింది.

మ.12.00

ఇందులో భాగంగా సమాజంలో వున్న అందరిని సమన్వయపరిచి వారిలో అవగాహన కల్పించడానికి 12వ విడత జన్మభూమిలో కూడా ప్రత్యేకంగా ఈ "నీరు-మీరు " కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. అదే విధంగా 2 వేల సంవత్సరములో ప్రారంభించిన ఈ నీరు-మీరు కార్యక్రమం నాలుగవ విడతలో 12 వందల 3 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 7 వేల 234 లక్షల క్యూబిక్ మీటర్ల ఏరియాలో నీటిని నిల్వ చేసుకోడానికి, తద్వారా ఆ భూగర్భ జలాలు పెంపొందడానికి ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగింది. అదే విధంగా ఈ సంవత్సరం 5వ విడత కార్యక్రమంలో సుమారు 865 లక్షల క్యూబిక్ మీటర్ల ఏరియాలో నీటిని నిల్వ చేసుకోడానికి అనేక వనరులు సమీకరించుకోవడం జరిగింది. ఈ రోజు అటవీ బంజరు భూములు, కొండవాలు ప్రాంతాలలో సి.సి.టి. పనులు చేసి గుట్టల పైన పడ్డ వర్షాన్ని కూడా ఆ కందకాలలో నిల్వ చేసుకుని ఆ విధంగా సంవత్సరములో రెండు, మూడు సార్లు వర్షం పడ్డప్పుడు భూగర్భ జలాలను పెంపొందించుకోడానికి అవకాశం ఏర్పడడం వలన ఈ రోజు మెట్ట ప్రాంతాలలోని బోర్‌లలో కానీ, బావులలో కానీ నీటి మట్టం పెరిగి వ్యవసాయదారులు ఎక్కువ విస్తీర్ణంలో వ్యవసాయం సాగు చేసుకుని వారు ఎక్కువ పంటలు పండించుకుని, ఎక్కువ ఆదాయం రావడానికి అవకాశాలు ఏర్పడ్డాయి. అదే విధంగా పడ్డటువంటి ప్రతి వర్షపు చినుకు వాగులలో, వంకలలో కలిసి సముద్రంలో కలవకుండా నిరోధించడానికి ఇది చక్కటి అవకాశం. దానితోబాటు ఈ రోజు ఊట చెరువులు, చెక్ డామ్‌లు , పంట పొలాలలో గట్లు వేయడం , సేద్యపు నీటి కుంటలు , దిగుడు కుంటలు , చిన్న నీటి చెరువులు , రాక్ ఫిల్డ్ డామ్‌లు కానీ, పంట కాల్వలు అదే విధంగా ఇరిగేషన్ ఛానల్స్, డీసిల్టింగ్ ప్రోగ్రాము, చెరువులను మరమ్మత్తులు చేయడం , అలుగులు , తూములను పటిష్టపరచడం, చెరువుల గండ్లు పూడ్చడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది. దాని వలన ఈ రోజు ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ ప్రోగ్రాము ఒక ఉద్యమం మాదిరిగా కొనసాగి రాష్ట్రంలో మనకు తక్కువ వర్షపాతం వున్నప్పటికి కొంత వరకు భూగర్భ జలాలు పెంపొందించడానికి అవకాశం ఏర్పడి ఈ రోజు త్రాగు నీటికి సమస్య లేకుండా ఇప్పటి వరకు వర్షం పడనప్పటికి కూడా త్రాగు నీరు , సాగు నీరు కూడా ఈ నీరు-మీరు ప్రోగ్రాము రెండు వేల సంవత్సరంలో ప్రారంభించిన దాని ఫలితాలు ఇప్పుడు కూడా మనందరికి అందించడానికి అవకాశం ఏర్పడింది.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, మామూలుగా 304లో ముఖ్యమైన, అర్జంట్ మ్యాటర్ ఏదైనా వుంటే ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తారు. కానీ సభ్యుడు మాత్రం మంత్రిగారు రిప్లయ్ ఇచ్చినట్లు ఇస్తున్నారు. మాకైతే మంత్రిగారి రిప్లయా లేక ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నారా ఏమైనది మాకు అర్థం కావడం లేదు. అది కొంచెము క్లారిఫై చేస్తే బాగుంటుంది.

శ్రీ జి. జైపాల్ యాదవ్:- వున్న మాటే చెబుతున్నాను. ఈ విధంగా వర్షపాతం తగ్గినప్పటికి కూడా గత రెండు, మూడు సంవత్సరాలలో ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం సత్ఫలితాలు ఇచ్చినందువలన ఈ రోజు ఇంకా వర్షాలు కాడా మనకు రాకున్నప్పటికి ఈ రాష్ట్రంలో మంచి నీటికి కానీ, కొంత వరకు సేద్యం చేసుకోడానికి కూడా ఈ పథకం ద్వారా అవకాశం లభించిందని చెప్పడం జరుగుతున్నది. మైసూరారెడ్డిగారికి వున్న వాస్తవాలు కూడా తెలుసు. ఇందులో వేరే విషయాలు కానీ, అబద్ధాలు చెప్పడం కానీ జరగదని సభ ద్వారా తమరికి తెలియజేస్తున్నాను. గతంలో ఈ నీరు-మీరు కార్యక్రమం చేపట్టకముందు మా మహబూబ్‌నగర్ జిల్లా కూడా వెనుకబడ్డ జిల్లా. సగటు వర్షపాతం తక్కువ. గత 10 సంవత్సరాల నుంచీ ఒకసారి వివరాలు తీసుకుంటే 8 సార్లు మహబూబ్‌నగర్ జిల్లాలో వర్షపాతం తక్కువగా వున్నది. 8 సార్లు కరువు ప్రాంతంగా ప్రకటించడం జరిగింది. అయినప్పటికి కూడా మా జిల్లాలో ఈ నీరు-మీరు కార్యక్రమం ద్వారా వేలాది పనులు చేపట్టడం వలన ఈ రోజున సి.సి.టి. పనులు కానీ లేకుంటే చెరువులు కానీ, మిగతా పనులు డీసిల్టింగ్ పనులు చేపట్టినందువలన మా జిల్లాలో మంచి నీటి కొరత ఏర్పడకుండా వున్నది. అదే విధంగా 12,351 సీజనల్ బోర్‌వెల్స్ వుంటే ఇప్పటి వరకు వున్న లెక్కల ప్రకారంగా 4,249 వరకు తగ్గడం జరిగింది. మంచి నీటి రవాణా జరిగే 502 గ్రామలు వుంటే ఈ రోజు 279 గ్రామాలకు అది తగ్గడం జరిగింది. అదే విధంగా పనుల అమలులో పారదర్శకత, జవాబుదారీతనం, నీటి వినియోగంఆడిట్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతున్నందువలన ఈ రోజు ఈ కార్యక్రమం చాలా సాఫీగా, సజావుగా సాగుతున్నది. నీరు-మీరు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఒక చట్టాన్ని అసెంబ్లీలో తీసుకురావడం జరిగింది. నీరు-మీరు చెట్ల చట్టం 2002 సంవత్సరములో అమలు చేసినందువలన జల సంరక్షణ, మొక్కల పెంపకం, పచ్చదనాన్ని పెంచడం ఈ చట్టం యొక్క ఉద్దేశ్యం. కాబట్టి ఈ చట్టం వలన మన రాష్ట్రంలో దీనికి మంచి ఉపయోగం కలిగింది. అదే విధంగా నీరు-మీరు బహుళ ప్రాచుర్యాన్ని పొంది, ఈ రాష్ట్రంలో ప్రతి అంగుళంలో కూడా మనకు నీరు ఉపయోగించుకోడానికి అవకాశం వుంటే చెట్లు పెంచుకోడానికి అవకాశం ఏర్పడుతుంది. రాష్ట్రప్రభుత్వం చేసిన ఈ ప్రోగ్రాములో ప్రతి ఒక్కరు పాల్గొని ఇందులో భాగస్వామ్యులై మన ప్రాంతాలలో చేసినట్లయితే భవిష్యత్తులో ఈ కరువుకాటకాల నుంచి కాపాడడానికిఅవకాశం ఏర్పడుతుంది. ప్రభుత్వం తీసుకున్న చర్యల వలన గత మూడు సంవత్సరాల నుంచి ఈ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కూడా కాంటూర్ కందకాలు 5,76,900 త్రవ్వడం జరిగింది. అదే విధంగా చెక్‌డ్యామ్‌ల నిర్మాణం కొరకు 20,607 పనులు చేపట్టడం జరిగింది. ఊట చెరువులు 17,527, ఫార్మ్‌పాండ్స్ 13,972, కుంటల త్రవ్వకం నిర్మాణంలో 12,796, ఎండిపోయిన కుంటలు 22,162కు ఈ నీరు-మీరు ద్వారా నీరు రావడానికి అవకాశం ఏర్పడింది. అదే విధంగా అన్ని ప్రాంతాలలో కట్టిన రాతి కట్టడాలు కూడా 3,83,000. ఈ రోజు అందరికి అవసరం వచ్చే విధంగా 3,83,650 వరకు నిర్మాణం చేసినందువలన అందరికి ఉపయోగపడుతున్నది. అదే విధంగా అన్ని ప్రాంతాలలో ఫీడర్ ఛానల్స్ సప్లయ్ ఛానల్స్ 1,75,320, 62,373 ఇవి కూడా నిర్మాణం చేయించడం జరిగింది. చెరువుల పూడిక తీతలు 21,782 , చెరువుల పునర్నిర్మాణం 16,805, గండ్లు పూడ్చివేత 6,141, వర్షపునీటి నిల్వ పనులు 79,672, ఇతర 7,92,941 పనులు చేపట్టి భవిష్యత్తు కొరకు ఆందరికి త్రాగు నీరు కాని, సాగు నీరు అందించడం రాష్ట్రప్రభుత్వం చేపట్టినందువలన రాష్ట్రప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అదే విధంగా క్షామ పీడిత ప్రాంతాలలో ఈ రోజు ప్రభుత్వం తీసుకున్న బృహత్తర కార్యక్రమం వాటర్‌షెడ్ కార్యక్రమం. 1997వ సంవత్సరములో ప్రారంభించిన ఈ కార్యక్రమం సుమారు వంద లక్షల హెక్టార్లలో ఈ వాటర్ షెడ్ కార్యక్రమాన్ని డెవలప్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందువలన వెనుకబడ్డ జిల్లాలైన అనేక జిల్లాలు ఈ రోజు మహబూబ్‌నగర్ కానీ, అనంతపురం కానీ, శ్రీకాకుళం కానీ, విజయనగరం కానీ , అదే విధంగా నల్గొండ కానీ, మెదక్ కానీ సస్యశ్యామలం అయ్యే అవకాశం వున్నది.

మ.12.10

ఈనాడు 32.20 లక్షల హెక్టార్ల నిరుపయోగమైన బంజరుభూమిని 8057 వాటర్ షెడ్ కమిటీల ద్వారా సాగులోకి తీసుకురావడం జరిగింది. ఈ కమిటీల ద్వారా వాలుగట్లు వేయడం, సిడి వర్క్స్, పిటి వర్క్స్ చేపట్టడం జరిగింది. రైతులు పండ్ల తోటలు పెంచడానికి కూడా అవకాశం కల్పించడం జరిగింది. ఇది చాలా మహత్తరమైన ప్రోగ్రామ్. దీనివల్ల రాష్ట్రంలో వున్నటువంటి మెట్టప్రాంతాలకు, క్షామపీడిత ప్రాంతాలకు ఎంతో ఉపయోగం కలుగుతుందనే విషయం తమ ద్వారా మనవి చేస్తున్నాను. మా మహబూబ్‌నగర్ జిల్లాలో యిప్పటివరకు 900 గ్రామాలలో 900 వాటర్ షెడ్ ప్రోగ్రామ్స్‌ను ప్రవేశపెట్టడం వల్ల సుమారు 3 మీటర్ల లోతువరకు భూగర్భ జలం పెరగడానికి అవకాశం ఏర్పడింది. అదేవిధంగా 16.88 లక్షల హెక్టార్ల బంజరు, అటవీ భూములకు గాను 6726 వనసంరక్షణ సమితులను ప్రభుత్వం ఏర్పాటుచేయడం వల్ల , అడవులలో నివశించే ప్రజలకు కూడా సమృద్ధిగా నీటివసతి ఏర్పాటయింది. అంతే కాకుండా రాష్ట్రంలోని 494 మండలాల్లో భూగర్భ జల శాతం పెరిగినట్లుగా గుర్తించడం జరిగింది.

(బెల్)

భూగర్భ జలం 10 మీటర్ల కంటే లోతుగా వున్నచోట్ల వాటర్ షెడ్ కార్యక్రమం అమలుచేయాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంది. రైతులకు, ప్రజలకు అందువల్ల ఎంతో ఉపయోగం చేకూరింది. అందువల్ల ''నీరు– మీరు''కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వాములను చేసి రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో, మునిసిపాలిటీ స్థాయిలో, గ్రామ స్థాయిలో కూడా కమిటీలను వేసి, ప్రభుత్వం మార్గదర్శక సూత్రాలను తదనుగుణంగా రూపొందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులో కూడా పెద్ద ఎత్తున చేపట్టి రాష్ట్రంలోని వెనుకబడిన మండలాలను, మెట్టప్రాంతాలను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు ఈ కార్యక్రమాల వల్ల చాలావరకు ఉపయోగం చేకూరుతుంది. ఈ కార్యక్రమం అనేక ప్రాంతాలలో సక్సెస్ అయినట్లుగా కథనాలు వినిపిస్తున్నాయి. యజ్జవరం, తురకచెరువు మొదలైన శ్రీకాకుళం జిల్లాలోని గ్రామాలు విజయవంతంగా ''నీరు – మీరు '' కార్యక్రమాన్ని నిర్వహించాయి. ''నీరు – మీరు'' ''జలయజ్ఞం '' కార్యక్రమాల వల్ల, భవిష్యత్తులో వర్షాభావ పరిస్థితులు ఏర్పడినా నీరు నిల్వచేసి, నీటిని వృధా కాకుండా వాడుకొని, ఆ నీటి ద్వారా రెండవ పంటను పండించడానికి, గ్రామీణులకు ఎండాకాలంలో కూడా త్రాగునీటిని అందించడానికి అవకాశం ఏర్పడింది. నేను ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులో యింకా పెద్ద ఎత్తున చేపట్టి నిర్వహించాలని, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని దీన్నొక మహత్తర యజ్ఞంగా కొనసాగించాలని కోరుతున్నాను. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేసి, ప్రజలకు, రైతాంగానికి తద్వారా సత్ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయవలసిందిగా ఈ సందర్భంగా తమ ద్వారా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్(ఇందుర్తి): అధ్యక్షా, '' నీరు – మీరు'' కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం . అందులో ఎవరూ విబేధించడం లేదు. ఈ పేరు పెట్టకముందు కూడా ఈ కార్యక్రమం వున్నది. ఇది చాలా పురాతనమైన కార్యక్రమం . చెరువులు, కుంటలు త్రవ్వడం అనేది చరిత్రలో చదివాము. ప్రభుత్వాలు నడిపిన వారికి యిది కొత్త కాదు. నీటి ప్రాముఖ్యత, ఆవశ్యకత గురించి మనందరికీ బాగా తెలుసు. దీనికి అత్యంత ప్రాముఖ్యత వున్నది. పర్యావరణ పరిరక్షణకు, వ్యవసాయానికి, త్రాగునీటికి, పారిశ్రామికాభి వృద్ధికి తద్వారా ఆర్థికాభివృద్ధికి, చిన్న నీటి వనరులను పెంచడానికి ఈ కార్యక్రమం చాలా అవసరం . దీని ప్రాముఖ్యతను ఏమాత్రం తక్కువ చేయడానికి వీలులేదు. వచ్చిన చిక్కల్లా ఏమిటంటే చెప్పేది ఎక్కువ, చేసేది తక్కువగా వుంది. నాకు తెలిసినంతవరకు ఈ కార్యక్రమం పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించింది. ఇందులో మంత్రిగారు ఒక్కరు కృషి చేసినంతమాత్రాన , రిజల్ట్స్ ఎలా వుంటాయనేది ఆలోచించవలసి వున్నది. ప్రభుత్వం ఇంత పబ్లిసిటీ చేసి, ఇంత చేస్తున్నప్పటికీ ఎంతమటుకు ఫలితాలను సాధిస్తున్నదనేది ఒకసారి ఆలోచించవలసి వుంటుంది. నీటిలో 41 శాతం వరకు ఎవాపరేట్

అవుతుందని స్టాటిస్టిక్స్ చెబుతున్నాయి. ఇంజనీర్స్, సైంటిస్ట్స్ చెబుతున్నారు. అదే విధంగా మరొక 40 శాతం ఉపరితలం లాసెస్ క్రింద పోతుంది. 10 శాతం సాయిల్ మాయిశ్చర్ క్రింద పోగా 9 శాతం వాటర్ మాత్రమే వాటర్ రీఛార్జ్ అవుతుంది. ఈ 9 శాతం వాటర్ రీఛార్జ్ కొరకు ప్రభుత్వం ఎంతవరకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటోందనేది ముఖ్య విషయం . పర్మనెంట్ నేచర్‌తో చేసే కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టడం లేదు. కుంటలు, చెరువుల డిసిల్టింగ్‌ను టెంపరరీగా చేస్తున్నారు. ప్రభుత్వం కొత్తగా తవ్విన చెరువులు, కుంటలు ఏవీ లేవు. నిర్మించిన ప్రాజెక్టులు లేవు. మంజూరీ వ్యవస్థ కూడా సక్రమంగా లేదు. ప్రతి దానికి మంత్రులు కానీయండి, ముఖ్యమంత్రి కానీయండి ఆదేశాలు యివ్వడం వరకే వుంటుంది. అధికారికంగా జీవోలు యిస్యూ చేయాలంటే ఛీఫ్ సెక్రటరీనో, ప్రిన్సిపల్ సెక్రటరీనో, జిల్లా కలెక్టరో –ట్రూ రిప్రజెంటేటివ్ ఆఫ్ ది గవర్నమెంట్ క్రింద– యిస్తున్నారు. మంత్రులకు జీవోలు యిచ్చే అధికారం వుంది. దురదృష్టం ఏమిటంటే వారు ఆ అధికారం ఉపయోగించకుండా బ్యూరోక్రాట్స్‌పై ఆధారపడుతున్నారు. డియస్‌పిని హోమ్ మినిస్టర్ గారు ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు. డిజిపినే ఎందుకు ఆ ఉత్తర్వులు యివ్వాలి? ఛీఫ్ ఇంజనీర్స్‌ను మేజర్ యిరిగేషన్ మినిస్టర్ ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు. కానీ ఆ రకంగా చేయకుండా జిల్లా యిన్‌ఛార్జ్ మంత్రిగారిని పెట్టి మీరే రాజకీయం చేస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో వున్నా ఆ పార్టీ పట్ల పార్షియాలిటీ చూపుతున్నారనే అనుమానం కలుగుతోంది. ఆ రకంగా చేయనట్లయితే సంతోషం . జిల్లా మంత్రి తన అనుయాయులకు , తన పార్టీ వారికి యిచ్చుకుంటూ పోతే కార్యక్రమం దుర్వినియోగం అవుతుంది. అవసరమైన చోట "నీరు – మీరు" రాదు. గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ ద్వారా గ్రేడ్–1, గ్రేడ్–2, డార్క్ మండల్స్, గ్రే మండల్స్, క్యాటగిరీ వన్, క్యాటగిరీ టు, క్యాటగిరీ త్రీ అంటూ పెట్టారు. మా దృష్టిలో క్యాటగిరీ వన్ అంటే తెలుగుదేశం ఎంఎల్‌ఏలు, క్యాటగిరీ టు అంటే తెలుగుదేశం ఎంఎల్‌ఏలు, క్యాటగిరీ త్రీ అంటే తెలుగుదేశం ఎంఎల్‌ఏలు. క్యాటగిరీ ఫోర్ అండ్ ఫైవ్ అంటే నాన్‌తెలుగుదేశం ఎంఎల్‌ఏలు. ఆ అనుమానం మాకు వస్తోంది. ఎందుకు చెబుతున్నానంటే మంత్రులు శాంక్షన్ చేసినా, ఎన్ని ఆదేశాలు యిచ్చినా, ఎంఎల్‌ఏ కాన్‌స్టిట్యుయెన్సీ లెవెల్‌లో ఛైర్మన్ అయినా , జిల్లా లెవెల్ మీటింగ్స్‌కు ఎంఎల్‌ఏలను పిలవడం లేదు. వారిని కన్సల్ట్ చేయడం లేదు. అధికారికంగా రాజకీయ జోక్యంతో, రాజకీయ లబ్ధికోసం చేస్తున్న పని అనిపించుకోకుండా చిత్తశుద్ధితో అమలుచేయవలసిన అవసరం వుంది. " నీరు – మీరు " కార్యక్రమాన్ని ప్రభుత్వం చేసినా, అధికారులు చేసినా దీని ఫలితం ఎలా వుంటుందనేది ఆలోచించి చేయవలసి వుంటుంది. మనం మానవ ప్రయత్నంగా చేసిన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్లానింగ్ కమిషన్ వారు చాలా తక్కువ ప్రాధాన్యత యిచ్చారు. డైరెక్టరేట్ ఆఫ్ ఎకనమిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ వారు యిచ్చిన రిపోర్టును గురించి చెబుతాను. 1983–84 సంవత్సరాల తరువాత కెనాల్స్‌కు సంబంధించి మనం చేసింది ఏమీ లేదు. ట్యాంక్స్ క్రింద యిరిగేట్ అయిన ఏరియాను చూస్తే 1983–84 సంవత్సరాల్లో 10 లక్షల 87 వేల ఎకరాలు . 1988– 89లో 22 లక్షల 4 వేల ఎకరాలు వుంది. 1990– 91లో 10.26 లక్షల ఎకరాలు వున్నది. ఆ త రువాత 9.69 లక్షల ఎకరాలు వున్నది. మనం చేసింది ఏమీ లేదు. భగవంతుని మీద, నేచర్ మీద ఆధారపడి పంటలు పండించాము. భగవంతుని దయవల్ల వర్షాలు పడితే పంటలు పండతాయి. భగవంతుని దయలేక వర్షాలు లేకపోతే ఎవరు చేయగలిగింది ఏమీ లేదు. ఇప్పుడు వర్షాలు లేవు. రాష్ట్రంలో " నీరు – మీరు " కార్యక్రమం మొదలుపెట్టి రెండు, మూడు సంవత్సరాలు అయింది. 1989 నుండి 1992 వరకు ట్యాంక్స్ క్రింద 22 లక్షల హెక్టార్స్ భూమి యిరిగేట్ అయింది. " నీరు – మీరు " కార్యక్రమం మొదలుపెట్టిన తరువాత 1999 నుండి 2001 వరకు చూసినట్లయితే 6 లక్షల 72 వేల హెక్టార్లు సాగయింది. గవర్నమెంట్ " నీరు – మీరు" కార్యక్రమాన్ని సక్సెస్‌ఫుల్‌గా అమలుజరిపినట్లుగా అనుకుంటే పొరబాటు. ఈ కార్యక్రమం లేకుండానే 1989 నుండి 1991 వరకు ఎక్కువ హెక్టార్స్ భూమి ఎట్లా యిరిగేట్ అయింది? అప్పుడు భగవంతుని దయవల్ల బాగా వర్షాలు పడడంవల్ల ఎక్కువ భూమి యిరిగేట్ అయింది. 1999 నుండి 2001 వరకు 6 లక్షల 72 వేల ఎకరాల భూమి సాగయింది. మీరు లెక్కలు వేసినట్లయితే " నీరు – మీరు " కార్యక్రమం పెట్టిన తరువాత కూడా ప్రకృతి సహకరించనట్లయితే మీరు చేయగలిగింది ఏమీ లేదు. ఎంత డిసిల్టింగ్ కార్యక్రమం చేసినా, ఇతరత్రా కార్యక్రమాలు చేసినా కేవలం పబ్లిసిటీ కోసం చేస్తున్నట్లుగా అనిపిస్తుంది. రిజల్ట్స్ పరంగా ఫలితాలు సంతృప్తికరంగా లేవు. ఈ కార్యక్రమాల కోసం ప్రభుత్వ పరంగా పది శాతం డబ్బు ఖర్చు చేస్తున్నారు. ట్రాన్స్‌పోర్ట్ ఖర్చుం, ట్రాక్టర్స్, బండ్లు, లారీలు రైతులే తెచ్చుకుంటున్నారు. భూమిసారవంతంగా వున్నచోట డిసిల్టింగ్ పని సక్సెస్ అవుతోంది. ఆ భూమిని తవ్వి రైతులు తమ పొలాల్లో వేసుకుంటున్నారు.

భూమి సారవంతంగా లేని చోట ఈ కార్యక్రమం సక్సెస్ కావడం లేదు. మంత్రిగారి వద్ద ఈ ప్రశ్నకు సమాధానం లేదు. రైతులు ఆ మట్టిని షిఫ్ట్ చేయని చోట ప్రభుత్వం ఈ కార్యక్రమం టేకప్ చేయడం లేదు. డిసిల్టింగ్ చేయని చోట వాటర్ స్టోరేజ్ కెపాసిటీ పెరగడం లేదు. ఇవన్నీ మంత్రివర్యులు దృష్టిలో వుంచుకోవాలి. ప్రభుత్వం పర్మనెంట్ నేచర్ గల కార్యక్రమాలను టేకప్ చేయడంలేదు. ప్రభుత్వం రు. 35.407 లక్షలు ఖర్చు చేయాలని టార్గెట్‌గా పెట్టుకుంది. ఆరు నెలల పీరియడ్‌లో రు. 29.37 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. ఈ ధనంతో పర్మనెంట్ ప్రాజెక్టులను చేపట్టినట్లయితే ఫలితాలు ఎలా వుంటాయన్నది ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం వుంది. మిమ్మల్ని ఎంతో అభిమానించి, గౌరవించే ఈనాడు పత్రికలోనే ఈ కార్యక్రమం విజయవంతం కానట్లుగా వచ్చింది.

మ.12.20

నెట్ ఇరిగ్రేటెడ్ ఏరియా ఇన్‌క్రీజ్ కాలేదు. అయితే నీరు మీరు కార్యక్రమం వల్ల తగ్గిందని మాత్రం చెప్పడం లేదు. కాని పెరిగిందీ కూడలేదు. ఒకవేళ పెరిగిందన్నప్పుడు దాని మీద మీరు ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు? దాని మీద అంత ఖర్చు పెట్టడం అవసరమా? ఒకవేళ పెట్టినట్లయితే, అసలు కెనాల్ ఏరియా నుండి నాన్ కమాండ్ ఏరియాకు ఏమైన డిఫరెన్షియేషన్ ఉందా? గ్రేడ్ 1, గ్రేడ్ 2 లను పొలిటికలైజేషన్‌తో కాకుండా, గ్రౌండ్ వాటర్ లెవల్ ప్రకారం వర్గీకరణ చేస్తే బాగుంటుంది. కరవు రాబోతున్నది, దాని గురించి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నదో దయచేసి విచారించవలసిందిగా కోరుతున్నాను. వృథాగా పోతున్న నీటిని కాపాడుకొనేందుకు ప్రాజెక్టులు కాని, డామ్స్ కాని , ఇంకా ఇతర పద్ధతుల్లో కాని సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఉంది. మొన్ననే మనం ల్యాండ్, ట్రీస్, ఫారెస్టుకు సంబంధించి యాక్ట్‌ను అమల్లోకి తెచ్చాం . నాకు తెలిసినంతవరకు యాక్ట్‌ను ఇంటర్‌డ్యూస్ చేసిన తరువాత దాని క్రింద ఒక్క కేసు కూడ పెట్టినట్లుగా గుర్తులు, చిహ్నాలు లేవనే చెప్పాలి. చట్టాల్ని చేసుకొంటూ పోవడమే మన పని, వాటిని అమలుచేయవలసిన అధికారులు ఎక్కడ ఉంటున్నారో ప్రభుత్వం ఆలోచించాలి. ఉదయమే ఒక ప్రశ్న గురించి చర్చించుకున్నాం . ఫారెస్టు డిపార్టుమెంట్‌లో ఒక ప్లేస్‌లో ఉద్యోగం చేస్తూ సస్పెండ్ అయిన అధికారిని తిరిగి అక్కడే పోస్టు చేస్తున్నారంటే ప్రభుత్వం దాని గురించి ఆలోచించడం లేదా? లేక తెలిసి ఈ ప్రభుత్వం చేస్తున్నదా? ఇటువంటి పనులు చేసి, ప్రజల్ని మభ్యపెట్టినంత మాత్రాన సమస్య పరిష్కారం కాదు. నిజంగా చిత్తశుద్ధితో ఉన్నట్లయితే, తప్పకుండా రాష్ట్రంలో చిన్న నీటి వనరులు కానివ్వండి, చెరువులు, కుంటలు నిర్లాక్ష్యానికి గురి కాకుండా వెంటనే పూడ్చాలి. వర్షాలు పడినపుడు తెగిపోయిన కుంటల్ని, బ్రీచ్ అయిన కెనాల్స్‌కు వెంటనే రిపేర్లు చేయడం వంటి కార్యక్రమాలన్ని వెంటనే తీసుకోవాలి. నీటి నిలువ సామర్థ్యాన్ని కోల్పోతున్న కుంటలకు ప్రయార్టీ ఇవ్వాలి. ఈ ప్రయార్టీలను ఫిక్స్ చేయడంలో పొలిటికల్ పార్టీలతో నిమిత్తం లేకుండా, డిజర్వింగ్ చూడాలి. పర్టిక్యులర్ నియోజకవర్గం అని కాని, పర్టిక్యులర్ ప్లేస్ అని గాని , బై హూమ్ ఇట్ ఈజ్ రిప్రజెంటెడ్ అని కాకుండా, వెదర్ ఇట్ ఈజ్ డిజర్వుడ్ అనే దానిని క్రైటేరియాగా తీసుకొంటె బాగుంటుందేమో అని నేను ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

అదే విధంగా శాంక్షనింగ్ అథారిటి విషయానికి వస్తే, కలెక్టరును చేస్తేనే బాగుటుంది. రాజకీయంగా మనం నిందలు పడవలసి వస్తుందేమో అని అనుకొన్నప్పుడు కలెక్టరును కొన్ని పథకాలకు శాంక్షనింగ్ అథారిటీగా నియమిస్తున్నాం, ఎప్పుడయితే మనం లబ్ది పొందగలము అని అనుకొన్నప్పుడు శాంక్షనింగ్ అథారిటీగా మన వాళ్లనే పెట్టుకొని మన వాళ్లకే బెనిఫిట్ కలుగచేస్తున్నాం . దీనకి మంత్రుల్ని ఇన్‌ఛార్జ్‌గా చేయడం మంచిది కాదు. మంత్రుల్ని సూపర్‌వైజ్ చేయమనండి. కలెక్టర్లకు గైడ్‌లైన్స్ ఇవ్వమనండి. కాబట్టి శాంక్షనింగ్ అథారిటీగా జిల్లా కలెక్టర్లు ఉంటేనే బాగుంటుందని మీ ద్వారా మంత్రిగారికి సూచిస్తున్నాను.

రాష్ట్రంలో 82 వేల చెరువులుంటే, అందులో ఇరిగేటేడ్ ల్యాండ్ ఏరియా వచ్చి 11 లక్షల 49 వేల హెక్టార్లు ఇప్పుడు ఉంది. కాని దురదృష్టవశాత్తు ఏమిటంటే, 7 క్షల 88 వేల హెక్టార్లుకు అది తగ్గిపోయింది. యక్స్‌పెక్టెడ్ కెపాసిటీ లేదా ఇంటెండెడ్ కెపాసిటీకి చేరుకోవాలంటే, నీరు--మీరు కార్యక్రమాన్ని ఫుల్‌ఫిల్ చేసిన తరువాత, ఇంకా రెండు, మూడేళ్లు పడుతుంది. కాబట్టి

దీని మీద ఇంకా ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టవలసిందో మంత్రిగారు దయచేసి చెప్పవలసిందిగా కోరుతున్నాను. గతంలో మనం ఫిక్స్‌చేసిన టార్గెట్ కన్నా ఒక్కహెక్టారు కూడ కొత్తగా ఆయకట్టు క్రిందకు తీసుకొని రాలేదు. ఈ రోజున రాష్ట్రంలో తీవ్ర కరవు పరిస్థితులేర్పడబోతున్నాయి. దాని గురించి ప్రభుత్వం ఎక్కువుగా విచారించవలసిన అవసరం ఉంది. మరో ప్రక్క ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ వాళ్లు ఏమంటున్నారంటే, ఆరు తడి పంటలే వేసుకోండి, వేరే పంటలు వేస్తే నీళ్లు ఇవ్వలేమని అంటున్నారు. నీళ్లు ఇవ్వమని ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ వాళ్లు చెప్పడం ఏమిటండీ? మన అగ్రికల్చర్ డిపార్టుమెంట్ ఏమయింది? నీటిపారుదల శాఖ ఏమయింది? ఎలక్ట్రిసిటీని ఇవ్వగల్గుతామో లేదో ఆ డిపార్టుమెంట్ వాళ్లు చెపితే సమంజసంగా ఉంటుంది. దయచేసి, డిస్‌ఓనింగ్ ది రెస్పాన్సిబిలిటీ కాకుండా, జనరల్ మరియు సెవరల్ రెస్పాన్సిబిలిటీగా అన్ని డిపార్టుమెంట్లు కోఆర్డినేషన్‌తో పనిచేసుకొంటే ఫలితాలు వస్తాయి. ఇప్పుడు మీరు "నీరు మీరు " కార్యక్రమం అమలు గురించి చాల డిపార్టుమెంట్లను ఇన్‌వాల్వ్ చేశారు. వీటిలో కోఆర్డినేషన్ ఉందని నేను అనుకోవడం లేదు. ఇందులో ఇంప్లిమెంటింగ్ అథారిటీగా మీరు పి.డి., డిఆర్‌డిఏను చేశారు. నాకు తెలిసినంతవరకు అతను ఒక డి.ఎఫ్.ఓ. స్థాయి అధికారి ఉంటాడు. కాబట్టి ఆయన ఎస్.ఇ.పంచాయితీరాజ్‌ను కాని, ఆర్.డబ్ల్యూ.ఎస్.ఎస్.ఇ.ను పిలిస్తే రారు. ఆర్.డబ్ల్యూ.ఎస్. ఆయన పిలిస్తే, రూరల్ డెవలప్‌మెంట్ ఆయన రాడు. పంచాయితీరాజ్ ఆయన పిలిస్తే మైనర్ ఇరిగేషన్ ఆయన రాడు. ఈ విధంగా సమన్వయం లేదు. ఇది నీటికి సంబంధించిన వ్యవహారం . కాబట్టి జిల్లా కలెక్టరు లేదా జిల్లాలోని సీనియర్ అధికారులోనో ఇంప్లిమెంటింగ్ అథారిటీగా నియమిస్తే, అన్ని శాఖాధికారులు ఒక టేబుల్ దగ్గరకు రాగల్గుతారు, డిస్‌కస్ చేయగల్గుతారు. వారందరినీ ఒక వేదిక మీదకు తీసుకొని వచ్చి, చర్చించి, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ తీసుకోవాలే తప్ప, జిల్లాల్లో సమస్యలు అవే పరిష్కారమవుతాయనుకొంటే పొరపాటు ........

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : కన్‌క్లూడ్ చేయండి. ఇంకా చాల మంది మాట్లాడవలసిన వారు ఉన్నారు.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ :- కాబట్టి, కార్యక్రమ ఉద్దేశ్యం మంచిదే. అయితే కేవలం పేరు మార్చినంత మాత్రాన , ప్రజలకు నీళ్లు వస్తాయనుకొంటే పొరపాటే. అట్లా కాకుండా చిత్తశుద్ధితో పనిచేయవలసిన అవసరం ఉంది. అందులో ఎక్స్‌పర్ట్స్‌ను ఇన్‌వాల్వ్ చేయడం లేదు. గతంలో 1985లో నియమింపబడిన ఎక్స్‌పర్ట్స్ కమిటీ ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించింది. ఆ నివేదికలో ఉన్న విషయాలు ప్రభుత్వానికి తెలుసో లేదో గాని, దాని అడ్రస్ మాత్రం దొరకడం లేదు. దయచేసి ఆ రిపోర్టు చూసి, వారు చేసిన సూచనల్ని పట్టించుకోండి. దీనిని కేవలం పొలిటికల్ ప్రాజెక్టుగా కాకుండా, ప్రజల్ని మభ్యపెట్టేదిగా కాకుండా, నిజంగా సమస్యను పరిష్కరించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అదే విధంగా మీరు ఎస్టిమేట్స్‌ను కూడ కరక్టుగా వేయడం లేదు. ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీ మన వాడు ఉంటే, ఒక రకంగా ఎస్టిమేట్,మనవాడు లేకపోతే ఇంకొక రకంగా ఎస్టిమేట్స్ వేస్తున్నారు. ఈ విధంగా మండలానికి మండలానికి మధ్య వేరియేషన్స్ వస్తున్నాయి. కేవలం ప్రాపగాండా కోసం కాకుండా, చిత్తశుద్ధితో పనిచేయవలసిన అవసరం ఉంది. మీరు ఇచ్చిన రిపోర్టులోనే ఉంది 3060 ఘనపుటడుగుల నీటిని నిలువ సామర్థ్యం కొరకు 650 కోట్ల రూ.లు ఖర్చు పెట్టినట్లు చెప్పారు.

మ.12.30

ఈ లెక్క ప్రకారం ఒక్కొక్క ఘనపుటడుగుకు రూ.65.5 కోట్లు ఖర్చవుతుంది. This figure was arrived at as per the expert opinion and as per the statement made by the Head of the Department. రూ.38 కోట్లకు ఒక టిఎంసి నీళ్లు కావాలి. ఈ లెక్క ప్రకారం చూస్తే టిఎంసి ఒక్కింటికి నీళ్లు ఇచ్చిన రూ.10.8 కోట్లు ప్రకారం రూ.65.5 కోట్లు ఏదైతే ఖర్చయిందో దానిలో నెట్ రిజల్టు రూ.38 కోట్లు . 100 పర్సెంట్ ఎక్సెస్ ఎస్టిమేట్సు ఉన్నాయి. రావాల్సిన రిజల్ట్సు రావడం లేదు. దీనిలో తప్పకుండా ఇర్రెగ్యులారిటీస్, గోల్‌మాల్ జరిగాయి. ఏ లెవెల్లో జరిగిందనేది మీ విజ్ఞతకు వదిలేస్తున్నాను. చూడండి.

దీనిలో లూప్‌హోల్సు ఉంటే దయచేసి రెక్టిఫై చేయండి. అట్లా కాకుండా హౌసులో ఏదో రిపోర్టు ఇచ్చి, మేము చూస్తాం అనుకుంటే సరిపోదు.

గత 2 సంవత్సరాలనుంచి 3 లక్షల 61 వేల హెక్టార్సులో .. it was told that 40% of the irrigated land is under desilting programme... అని ఉంది. దాని ప్రకారం చూస్తే, .... 60% area should be brought under cultivation. దీని కోసం చర్యలు తీసుకుంటే, ఇంకా చేయాల్సింది ఉంటుంది. ముఖ్యమంత్రి గారు చెప్పేదాని ప్రకారం 'నీరు-మీరు' కి డబ్బు కొరత లేదంటున్నారు. పని చేసే వాళ్లకు కూడా కొరత లేదు. నీటి సంఘాలు వచ్చినప్పటి నుంచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు, ఐ.పి. స్టాఫ్‌కు పని లేకుండా పోయింది. పంచాయతీరాజ్‌లో, నాబార్డులో, ఆర్ఐడిఎఫ్‌లో తప్ప పని లేదు. ఎక్కడైతే ఈ పి.డి. ని సూపర్‌వైజర్‌గా పెట్టారో అక్కడి వారికి తగిన స్టాఫ్, పరికరాలు లేవు. ఎగ్జిక్యూట్ చేయడానికి చిత్తశుద్ధి లేదు. ప్రభుత్వం నుంచి సహకారం లేదు. ఎక్స్‌పర్ట్సును తీసుకుని డిస్ట్రిక్ట్ వాటర్ మేనేజ్‌మెంటు ఏజెన్సీ కింద పెడితే కోఆర్డినేషను ఉంటే అవగాహన పెరిగి, పనులయ్యే అవకాశం ఉంటుంది. డబ్బు కొరత లేనపుడు మేజర్ ప్రాజెక్ట్సు, కుంటలు, చెరువులు, కరువు ప్రాంతాలలో, వర్షపాతం తక్కువ ఉన్నచోట్ల పెరమనెంటుగా చేస్తే వారిని అభినందిస్తాము. జరిగే ఇర్రెగ్యులారిటీస్ విషయంలో ప్రభుత్వం పప్పులో కాలేసింది.

శ్రీ ఎం.ఎస్. పార్థసారథి :- అధ్యక్షా, ఈ 'నీరు-మీరు' కార్యక్రమానికి సంబంధించి ఇప్పటికే అనేకసార్లు చర్చలు జరిగాయి. అనేక సూచనలు, సలహాలు వచ్చినప్పటికీ వాటిని పాటించే విషయంలో ఇంకా చాలా 'లాప్సెస్' ఉన్నాయని భావిస్తున్నాను. దానికి ఉదాహరణగా, ఇంతకు ముందు గౌ.సభ్యులు చెప్పినట్లు, దీని వల్ల మంచి డెవలప్‌మెంట్సు జరిగినట్లు రికార్డుల్లో ఉంది గాని, ఒక్క ఎకరం కూడా ఇరిగేషను సామర్థ్యం పెరగలేదు. ఇది వాస్తవం. కారణం ఏమిటంటే ఎంతయితే ఛార్జి అవుతుందో దానిని 'ఓవర్ ఎక్స్‌ప్లాయిటేషన్' చేసి బోర్లు వేసుకోవడం జరుగుతోంది. అక్కడ ఎవాపరేషను పరిస్థితి వస్తోంది. నేను విమర్శల వైపు వెళ్లడం లేదు. మంచి రెగ్యులారిటీస్ తీసుకురావాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వాన్ని ఒకందుకు అభినందిస్తున్నాను. గత సంవత్సరం ఒక ఆర్డర్‌ఆఫ్ ప్రయారిటీ పెట్టారు. గత ప్రభుత్వాలు కూడా ఖర్చు చేశాయి. కాని లెక్కల వరకే. అవినీతికి మంచి అవకాశం వచ్చింది. అవినీతి గురించి చెప్పాలంటే, నా వద్దకు ఒక కాంట్రాక్టరు వచ్చాడు. ఫలానా చెరువుకు లక్ష రూపాయలిస్తే, మీకు రూ. 30 వేలు పార్టీఫండ్ ఇస్తానన్నాడు. నాకాశ్చర్యం వేసింది. ఏ విధంగా ఇస్తావయ్యా, చట్టాలు చాలా స్ట్రింజెంట్‌గా ఉన్నాయి, కలెక్టర్సు ఉన్నారు అన్నాను. ఆ ఇబ్బందులేం లేవని చెప్పి రెండు ఫొటోలు తెచ్చి, ముందు ఒక ఫొటో చూపించాడు. ఇంజనీరు, గ్రామస్థులు, సర్పంచి అందరూ తీయించుకున్న ఫొటో అది. ల్యాండ్ చాలా ప్లెయిన్‌గా ఉంది. రెండవ ఫొటోలో అదే సర్పంచి, అదే ఇంజనీరు అక్కడున్న గ్రామస్థులు ఉండగా, మొత్తం పూడిక తీసి ఉంది. గవర్నమెంటు ఆ పని చేయలేదు. ఆ ఫొటో, ఈ ఫొటో పెట్టి లక్ష రూపాయలు వర్కు చేసినట్టు చూపించి, అందులో రూ.30 వేలు మీకు ఇస్తామని చెప్పాడు. ఇది ప్రాక్టికల్‌గా జరుగుతున్నది. ఈ రకంగా రూ.లక్ష , 50 వేలు, 30 వేలు ఖర్చుచేశామని చెప్పి, చెరువులకు పూడికల పేరు చెప్పి డబ్బు మట్టిపాలు అవుతోంది. ప్రతి సంవత్సరం మన కెపాసిటీని బట్టి మండలానికి ఒకటి రెండు చెరువులకు పూడికలు తీసుకునేలా నిర్ణయించుకోవాలి. 50-60 సంవత్సరాలు కాదు, 300 సంవత్సరాల నుంచి పూడికలు తీయనివి ఉన్నాయి. కాబట్టి పెద్ద ఎత్తున మళ్లీ 40-50 ఏళ్ల వరకూ అవసరం లేకుండా పూడికలు తీసుకుంటూ, వర్కు చేసుకుంటూ వస్తే అవినీతి తగ్గుతుంది. వర్షపు నీరు నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. 'పీస్‌మీల్ ' గా పనులు చేస్తే అవి ' పీస్ ' లుగా అవుతుంది.

అలాగే పట్టణాలలో, ఇంతకు ముందు సభ్యులు చెప్పారు, మునిసిపల్ ప్రాంతాలలో ఖచ్చితంగా ఇంకుడు గుంతలు తీసుకుంటే తప్ప ప్లాను శాంక్షన్సు ఇవ్వబోమని అన్నారు. ఒక్కసారి వెరిఫై చేస్తే, నా మునిసిపాలిటీలో అధికారులకు అసలు ఆ ఆలోచనే వచ్చినట్లు లేదు. ప్లాను ఇచ్చేటప్పుడు గాని, అమలు చేసేటప్పుడు గాని, టాక్సేషన్ ఫిక్సు చేసేటప్పుడు గాని ఇంకుడు గుంతలు తీసుకునే హౌసెస్ ఎక్కడా కనిపించే పరిస్థితి లేదు. కేవలం చట్టాలలో ఉండటం కాదు. దానిని ఇంప్లిమెంటు

చేసుకున్నపుడే దానికి సామాజిక గుర్తింపు వస్తుంది. చట్టాలు స్ట్రింజెంట్‌గా అమలు చేయాల్సిన అవసరం ప్రజలకు తెలియజేయాలి. ఎందుకంటే ఇవి సమాజంతో ముడిపడి ఉన్న సమస్యలు. కొన్ని మునిసిపాలిటీలలో నాలుగైదు రోజులకు కూడా నీళ్లు రావు. అవే మునిసిపాలిటీలలో నీళ్లు వచ్చినపుడు రోడ్ల మీద వరదలా పోతాయి. నీటి మేనేజ్‌మెంటు సక్రమంగా లేని కారణంగా ఈ వేస్టేజి ఎక్కువగా ఉంటోంది.

మొన్న మా చైనా పర్యటనలో థాయిలాండ్ వెళ్లాము. వాళ్లు రైట్ డైరెక్షన్‌లో వెళ్లారు. స్ట్రింజెంట్‌గా చట్టాలు తెచ్చారు. వర్షపాతం లేని చోట ఒక ప్రాజెక్టులకు 5-6 సంవత్సరాల ప్రాజెక్టుగా తీసుకుని 30 శాతం ఏరియాను నీటి నిల్వ కోసం కేటాయించారు. మరో 30 శాతం ఏరియాను వెట్ ఇరిగేషను కోసం కేటాయించారు. మిగిలిన 40 శాతం డ్రై ఇరిగేషను కోసం కేటాయించారు. గవర్నమెంటు సబ్సిడీస్ ఫ్రీగా ఇవ్వకుండా గ్రూప్‌గా చేసి, అతి తక్కువ పర్సంటేజీ అంటే 2 శాతం నామమాత్రంగా ఇచ్చి, చెరువు పూడికలు తీసి, కొన్ని కొత్తగా నిర్మించి, 30 శాతం వాటర్ స్టోరేజి చేశారు. ముఖ్యంగా వారు పండించే పంటలు కాకుండా కూరగాయలు కూడా పండిస్తూ, మామూలు పంట కంటే 40 శాతం అదనంగా పండించుకునే పరిస్థితి ఉందక్కడ. స్టాటిస్టిక్సు చూపించారు. ఈ ప్రాజెక్టు చేయడం ద్వారా గతంలో ఒక పంట ద్వారా వెయ్యి రూపాయలు వస్తే, మొక్కజొన్న వంటి పంటలు వేసి వాటి ద్వారా 8 వేల రూపాయలు వరకూ సంపాదిస్తున్నట్లు స్టాటిస్టిక్సు ఉన్నాయి. వారు ప్రణాళికాబద్ధంగా ఇటువంటి పథకాలను చేపట్టారు. ఆ విధంగా థాయిలాండ్ విదేశాలకు బియ్యాన్ని ఎగుమతి చేసే పరిస్థితికి వచ్చింది.

మ . 12 . 40

ఒకప్పుడు పూర్తి కరువులో థాయిలాండ్ పరిస్థితి ఈ రోజు ఆ విధంగా మారింది . మనం ఇక్కడ ప్రభుత్వంలో కూడా చూస్తున్నాము . మ్యాగ్జిమం ప్రెషర్ ప్రోగ్రాంగా, నీరు మీరు కార్యక్రమం వచ్చింది రెండు మూడు నెలల్లో ఐపోవాలని డబ్బులు ప్రభుత్వం ఇచ్చినా అధికారుల అలసత్వం ఉంటుంది . అ శాంక్షన్ అయిన తరువాత నీటి వినియోగదారుల సంఘం సమస్యలు ఉంటాయి . కొంతమంది ఉద్యోగులు సక్రమంగా ఉండరు . లీవ్‌లో ఉంటారు . చివరి సమయంలో ప్రెషర్ కారణంగా అనేకరకాలయిన అవినీతి పెరుగుతోంది . దీనిని స్ట్రీమ్‌లైన్ చేయాల్సిన అవసరం ఉంది . చెరువు ఒకసారి తెగిపోయిన తరువాత లక్షలు, కోట్లు ఖర్చు చేయవలసిన పరిస్థితి వస్తుంది . గండి పడడానికి కారణం రెండు రాళ్లు తొలగిపోయిన సరైన సమయంలో స్పందించకపోతే చెరువు ప్రమాదానికి గురై కొన్ని లక్షలు ఖర్చు చేయవలసిన పరిస్థితి ఉంటుంది . గతంలో బ్రిటిష్ హయాంలో చక్కటి సైక్లింగ్ వ్యవస్థ ఉండేది . దానివలన ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి చెరువు పూర్తి మరమ్మతు చేస్తూ, కలక్టరు ఇతర అధికారులు పర్యవేక్షించేవారు . ఈ రోజు ఆ అవకాశం లేదు . చెరువుల పరిస్థితి ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం బాగుందా లేదా ప్రాక్టికల్‌గా అవసరం అయితే డిజిటల్ వీడియోగ్రాఫ్‌ను తీసి , చెరువు భౌగోళిక పరిస్థితి, ఆక్రమణలకు గురి అవుతోందా ? కాకుండా చెరువు ఆనకట్టల బలం ఏమిటి అనే విషయం ప్రత్యేకంగా చూడాల్సిన విధానం రూపొందించాల్సిన అవసరం ఉంది . దీనికి ప్రచారం అవసరం చాలా ఎక్కువగా ఉంది . ప్రజలలో చైతన్యం రానంతవరకు నీళ్లు లేవు అని ఉద్యమం చేసే ప్రజానీకం ఎక్కువ అవుతోంది గానీ అదే ప్రజానీకం స్వంత భూముల్లో నీళ్లు కాపాడుకోవాలనే బాధ్యత మర్చిపోయిన పరిస్థితి ఉంది . గుజరాత్‌లో ఒక సామెత ఉంది . డెవలప్‌మెంట్ కొరకు ప్రతి గ్రామంలో ఒకమాట '' ఘర్ కా పానీ ఘర్ మే, ఖేత్‌కా పాని ఖేత్ మే, గావ్‌గా పాని గావ్ మే '' అని చెబుతారు . నా ఇంట్లో పడ్డ వర్షం ఒక్క చుక్కను కూడా బయటకు పోనివ్వను, నా పొలంలో పడ్డ వర్షం చుక్కను బయటకు పోనివ్వను, నా గ్రామంలో పడ్డ వర్షం ఒక్క చుక్కను కూడా బయటకు పోనివ్వను అని వారి సిద్ధాంతం గుజరాత్‌లో అమలుచేస్తున్నారు . వేరుశనగ అనంతపూర్ లాంటి ప్రాంతంలో దెబ్బతింటే, గుజరాత్‌లో అదే వేరుశనగ వస్తుందంటే వర్షపాతం వలన భూగర్భ జల వనరుల అభివృద్ధి పెరుగుతోంది . నీరు భూమిలో ఎంత ఇంకుతోందో, దానిని బయటకు తోడే వ్యవస్థ సగానికి సగం తగ్గించాలి . దానిని ముఖ్యంగా ప్రభుత్వం చేస్తున్న పెద్ద పొరబాటు డ్రిప్ ఇరిగేషన్‌ను ఇతోధికంగా ప్రోత్సహించడానికి బదులు గత 4 సంవత్సరాల నుండి ఒక్క పైసా కూడా దానిపై ఖర్చు చేయడంలేదు .

నీళ్లు సంపాదించుకోవడం కంటే ఉన్నవాటిని సక్రమంగా వినియోగించడం చాలా అవసరం . ప్రత్యేకించి ఎడారి ప్రాంతాలుగా మారిపోతున్న అనంతపూర్, మెదక్, మహబూబ్ నగర్ నంటి ప్రాంతాలలో ఖచ్చితంగా డ్రిప్ ఇరిగేషన్ బాధ్యత స్వీకరించి అవసరం అయితే చట్టం చేసి వీలయినంత ఎక్కువ సబ్సిడీలు ఇచ్చి ప్రతి ఒక్కరు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పంటలు పండించాలని చట్టం తేవాలి . అఖిలపక్ష సమావేశంలో పెద్దలు రాజశేఖర రెడ్డిగారు చాలా చక్కటి సూచనలు చేశారు . నీరు మీరు కార్యక్రమం క్రింద చెరువుల పూడికలు తీస్తున్నాము గానీ వర్షం రాక పోతే ఏమీ చేయలేమని ఇంతకుముందే బొమ్మా వెంకన్నగారు చెప్పినట్లుగా, ఒకవైపు ఈ కార్యక్రమాలు చేస్తూనే పెద్ద ప్రాజెక్టులు కనీసం సంవత్సరానికి 2, 3 వందల కోట్ల రూపాయలు కేటాయించి ప్రాజెక్టు మొదలు నుండీ వాటిని తీసుకుని ఎక్కడ అవసరం అయితే అక్కడ చెరువులలో నీటిని నింపే బాధ్యత తీసుకోవాలి . నీరు మీరు సత్ఫలితాలు ఇస్తున్నది . అనంతపూర్ జిల్లాలో జిల్లా కలక్టరు, శాసనసభ్యుల సహకారంతో తెగిపోయిన చెరువులు దాదాపు రు 3 కోట్లతో పూర్తిచేయడం జరిగింది . నా నియోజకవర్గంలో నేను ఎం . ఎల్ . ఏ అయినప్పుడు 28 చెరువులు తెగిపోతే అవి ఇప్పుడు పూర్తిగా బాగయి, రు 4 కోట్ల ఖర్చుతో 14 వేల ఎకరాలకు ఇరిగేషన్ వచ్చే పరిస్థితి ఉంది . మా ప్రాంతాలలో వెట్ ఇరిగేషన్‌ను పూర్తిగా డిస్కరేజ్ చేయాలి . 100 ఎకరాల వెట్‌కు ఇరిగేషన్ చేసే వాటర్ స్ప్రింక్లర్స్ ద్వారా , డ్రిప్ ఇరిగేషన్ ద్వారా 800 ఎకరాల వరకు పండ్ల మొక్కలు సాగు చేసే అవకాశం ఉంది . కాబట్టి ప్రభుత్వం ఆ వెట్ భూమిరైతులకు ఇన్సెంటివ్స్ ఇచ్చిగానీ, కొనుగోలు చేసి గానీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తే ఆ నీటిని 800 ఎకరాల్లో కమర్షియల్ క్రాప్స్‌కు, పండ్ల తోటలకు వినియోగించితే జాతీయాదాయం పెరుగుతుంది . రైతు తలసరి ఆదాయం కూడా పెరుగుతుంది . ఈ ప్రయత్నం ప్రభుత్వం చేయాలి . దీనిని ప్రభుత్వాధికారులు చేస్తారంటే నాకు విశ్వాసం లేదు . వారిలో కోఆర్డినేషన్ లేదు . ప్రత్యేకించి దీని కొరకు మండలస్థాయిలో ఒక కమిటీని ఏర్పాటుచేసి అందులో సర్పంచి, ఎం ఎల్ ఏ, ఇంజనీరు ను కూడా సభ్యులుగా చేసి ప్రతి సంవత్సరం రిపోర్టు తెప్పించుకుని వీటి నీటి అవసరాలకు తగు విధంగా చర్యలు తీసుకోవాలి . నీరు మిరు కార్యక్రమానికి ఇప్పుడు ఇస్తున్న నిధుల కంటె రెండు మూడు రెట్లు పెంచితే ఇంతకంటే లాభసాటి కార్యక్రమం మరొకటి ఉండదు . ప్రభుత్వం చేస్తున్న మంచి పని ఇది . ఇప్పటికే అనేక రకాలుగా ఆలస్యం జరిగి 40 అడుగుల నీరు 400 అడుగులకు వెళ్లి న పరిస్థితిలో మేలుకోకపోతే గ్రామానకి రోడ్ ఉన్నా, మంచి బిల్డింగులు ఉన్నా, కరంటు వున్నా, ఉద్యానవనాలు ఉన్నా, నీటిచుక్క లేకపోతే ఎడారిగా మారుతుంది తప్ప అక్కడ మనిషి ఉండే పరిస్థితి ఉండదు .

( అధ్యక్షస్థానంలో శ్రీ ఎం వి కృష్ణా రావు వున్నారు )

నీటి వినియోగానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చి అవసరం అయితే మిగతా రంగాలను కొంతకాలం పక్కన పెట్టి దీనికి శాశ్వత ప్రాతిపదికన సమాంతర కాలువలు గాని, గాలేరు, నగరి, తెలుగుగంగ వంటి వాటికి అత్యధిక నిధులు కేటాయించినప్పుడు వ్యవసాయోత్పత్తి పెరుగుతుంది . అన్ని దేశాలకు వెళ్లినా ఒకటే మాట . వ్యవసాయోత్పత్తి పెరగనంతవరకు ఇండస్ట్రియలైజేషన్ ఉపయోగపడదు . వ్యవసాయోత్పత్తి పెరగాలి . ప్రతి రైతుకు పని దొరకాలి . అపుడే ఇండస్ట్రియలైజేషన్ బాగుంటుందని చెప్పారు . నీరు మీరులో జరిగే అవినీతిని అరికట్టేందుకు ప్రభుత్వం ఇంకా స్ట్రింజెంట్ రూల్స్ ఇంప్లిమెంట్ చేయాలి . ఎక్కువ నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ మొత్తం పరిశీలించితే, గత రెండు మూడుసార్లు చర్చించాము . నీరు మీరుకు సంబంధించి సోదరుడు పార్థసారథిగారు చెప్పినట్లు కొన్ని సూచనలు చేశాము . ఆ సూచనలకు సంబంధించి అమలుచేసినట్లు గానీ, దాని ఫలితాలు గాని కనిపించడంలేదు . మనం చేస్తున్న ఈ ప్రయాస అంతా మనం మాట్లాడుకుంటూ, చర్చించుతూ, మనం అనేక విషయాలు అములులోక రాకపోతే చిత్తశుద్ధి లేని శివపూజ లాగా ఉంది . నేను ఎందుకు ఇంత పెద్ద మాట అంటున్నాను అంటే మంత్రిగారు గాని ఇంకా అక్కడ ఉన్న

ఎక్కువమంది పెద్దలు రైతు కుటుంబాల నుండి వచ్చారు . ప్రత్యేకించి అన్ని మండల సమావేశాలకు హాజరు అవుతున్న పరిస్థితి ఉంది . వరుసగా మూడు సంవత్సరాల నుండి ప్రతి మండలానికి రు 6 లక్షలు, ఇంతకుముందు 5 లక్షలు, ఈసారి రు 8 లక్షలు కేటాయించారు . రు 5 లక్షలు కేటాయించింది ఒక్కొక్క చెరువుకు రు 40, 30, 20 వేల చొప్పున ఇస్తూ వచ్చారు . తీరా కలక్టరు గారు రెవ్యూ చేసినప్పుడు ఫిబ్రవరి నుండి జూన్ వరకు ఐపోవాలని చెప్పి మా దగ్గర ఖర్చు కాలేదు పంపామని అంటే ఖర్చు అయింది రు 4 లక్షలు, ఇంకా మండలానికి రు 3 లక్షలు వస్తుంది . ఈ పరిస్థితిలో ఈ పద్ధతిలో చెరువులు మీరు అనుకున్న లక్ష్యం చేరడంలేదు . మేము సూచించాము . కాకినాడ ఏరియాలో పరిశీలించితే వారు మండలం మొత్తంలో కూడా ఒక్క చెరువు తీసుకున్నారు . అది ప్రయోజనకరంగా ఉంది . లేకపోతే గ్రామానికి ఇస్తూ పోతే కార్యకర్తలు చేసుకున్న వారిని చేసుకున్నంత గ్రాసం మాదిరిగా తయారయింది . ఏదో ఒక చెరువు ఇవ్వడం వలన ప్రాక్టికల్‌గా మంచి ఫలితం వచ్చింది . మీకు చేయాలనే ఆలోచన ఉంటే ఒక చెరువు తీసుకోండి . మొత్తం మండలానికి అది పూర్తి చేయండి . మళ్లీ పూడకుండే ఉండేందుకు ఏర్పాట్లు చేయండి . లేకపోతే కార్యకర్తలకు గ్రాసం అవుతున్నది అంటే కొంతమందికి బాధగా ఉంది . అది కాకుండా చూడాలని తమరి ద్వారా మనవిచేస్తున్నాను .

మ.12.50

ఇంకొక విషయం అధ్యక్షా, ఇప్పుడు ప్రకృతి ఏ విధంగా వుందో మనం చర్చించి, 'నీరు-మీరు' కార్యక్రమం ప్లస్ ప్రస్తుతం వున్న ప్రకృతి - ఈ రెండింటినీ జోడించి చూడవలసిన అవసరం వుంది. ఈ రకమైన వర్షాభావ పరిస్థితులలో ప్రతి సంవత్సరమూ మనం 'నీరు-మీరు' జపం చేస్తున్నాము. 'నీరు-మీరు' కార్యక్రమం మంచిదే. కాని జపం చేయడంవల్ల ప్రయోజనం ఏముంది? దీనికి పరిష్కార మార్గాలను అన్వేషించాలి. మనం నిన్ననో, మొన్ననో చూసాము దుమ్ముగూడెం వద్ద గోదావరి పొంగి పొర్లుతున్న విష యం. మరి దానికోసం మనం చేస్తున్న ప్రయత్నం ఏమిటి ? ఈ ప్రయత్నం బాగానే వుంది కాని, దాని కోసం ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది.

ఆ ప్రయత్నంలో తగిన విధమైన ఆలోచన కాని, ఆసక్తి కాని లేకపోవడంవల్లనే సహజంగా వచ్చే నదీ జలాలు సముద్రాల పాలవుతున్నాయి. దాని గురించి ఆలోచించి ఆ నదీ జలాలను వాడుకోడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది. ఇప్పుడు మనం అనుభవిస్తున్న పరిస్థితిని అధిగమించడానికి ప్రయత్నం చేయాలి.

ఇంకొక విషయం, ఇప్పుడు వున్న 'నీరు-మీరు' కార్యక్రమానికి సంబంధించి నేను చెప్పే లెక్కలు కరెక్ట్ అయితే మంత్రిగారు ఆలోచించాలి. నాకు తెలిసినంతవరకు 1 టి.ఎం.సి. నీరు, 'నీరు-మీరు' ద్వారా కాని, మరొక రకంగా కాని భూగర్భంలోకి ఇంకడం కోసం అయ్యే ఖర్చు రు.75.00 కోట్లు. కాని అది ప్రాజక్ట్‌ల ద్వారా మళ్లించడానికి అయ్యే ఖర్చు రు.34.00 కోట్ల కంటె ఎక్కువ అవడం లేదు అని లెక్కలు చెబుతున్నాయి. సాధ్యమైనంతవరకు రాష్ట్రంలో ఆ విధంగా చేసుకోవడానికి వనరులు వున్నాయని చెబుతున్నారు. ఈ విషయాలను కూడా పరిశీలిస్తే ఇక్కడ ఈ రకమైన వర్షాభావ పరిస్థితులు వచ్చినా తట్టుకోవడానికి వీలుంటుంది. ఏది ఏమైనా సరే, నేను తమరి ద్వారా మనవి చేసేది, మంత్రిగారు రైతు కుటుంబం నుంచి వచ్చారు. మీరు ఇచ్చిన లెక్ కల ప్రకారం చూస్తే, 'మే' వరకు కోస్తా జిల్లాలలో 2.67 మీటర్లు నీటిమట్టం పెరిగింది, రాయలసీమలో 3.5 మీటర్లు నీటిమట్టం పెరిగింది, తెలంగాణాకు వచ్చేసరికి ఇది చాలా పెరిగి 3.97 మీటర్లు పెరిగింది. ఇది ఏ విధమైన లెక్కో నాకు అర్థం కాలేదు.

ఫిబ్రవరి నుంచి ఎండలు విపరీతంగా పెరిగి బోర్లు ఎండిపోయి అల్లాడిపోయిన రైతాంగాన్ని నా సొంత అనుభవంలో చూసాను. అందువల్ల ఈ లెక్క కరెక్ట్ కాదని నేను అనుకుంటున్నాను. అయితే నీటిని గురించి ఆలోచించమని నేను కోరుతున్నాను. ప్రత్యేకించి ప్రతిసారి తెగిన కుంటలకు మళ్లీ గట్లు వేయించడం, ఫీడర్ ఛానల్స్‌ను వేయించడం, పూడికలు

తీయించడం చేస్తున్నాము. గత 3 సంవత్సరాల కాలంలో అన్ని మండలాలలో దాదాపు అన్నీ పూర్తయిపోయాయి. అందువల్ల అటువైపు పోకుండా కొన్ని చెరువులకు సంబంధించి ఎంక్వైరీలు పెట్టమని అన్నాము.

మంత్రిగారు ఆలోచించాలి. ఎక్కడైనా దోషులు దొరికితే ఒదిలిపెట్టబోమని అన్నారు. 'నీరు–మీరు' కార్యక్రమానికి సంబంధించి ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారి ఆస్తులను స్వాధీనం చేసుకుంటామని మీరు చెప్పారు. అటువంటి అక్రమాలకు సంబంధించి ఎవరైనా ఫిర్యాదులు చేస్తే, వారు ఎంతలోతు త్రవ్వారో చూడండి అని మేము చెబితే, మీరు చర్యలు తీసుకునేసరికి ఆ చెరువులలోకి నీళ్లు వచ్చేసాయి. అందులో నీరు వుండగా ఎంత లోతు త్రవ్వారో తెలుసుకునే వీలు లేదు. చెరువులో బర్రెను పెట్టి బేరం పెట్టినట్లుగా వుంది. అందుకని ఆ విధానం బాగోలేదు.

నేను తమరి ద్వారా ఒక విజ్ఞప్తిని ప్రభుత్వానికి చేయదలచుకున్నాను. దానిని మిరు విమర్శగా స్వీకరించవద్దు. ఇవి నేను చెప్పే మాటలు కాదు. అన్నా హజారే చెప్పారు. 'మాటలు తప్ప చేతలలో లేవు – అన్నా హజారే చంద్రబాబుపై విమర్శ'. మీరు దీనిని విమర్శగా తీసుకుంటే కొంతవరకు ఉపయోగం జరుగుతుంది. దీంట్లో జరుగుతున్న అనేక రకాలైన అవకతవకలకు సంబంధించి ఎక్స్‌పర్ట్‌లు, ఎమినెంట్ పర్సన్స్ ఈ విషయాలను చెబుతున్నారు. వీటిని గమనించండి, వాటిని పరిగణనలోకి తీసుకోండి. ఇక్కడ జరిగిన చర్చల్లో చెప్పిన విషయాలను కూడా మీరు పాటించినట్లుగా లేదు. అలాగే ఎమినెంట్ పర్సన్స్ చెప్పినవి కూడా పట్టించుకోవడం లేదు.

మీరు ఫిబ్రవరి నుంచి జూన్ దాకా అమలు చేస్తున్నామంటున్న కార్యక్రమం. ఏమైనా అంటే 'నీరు–మీరు', జల యజ్ఞం అంటున్నారు. మంత్రిగారూ, మా శాసన సభ్యులు అందరమూ తిరుగుతున్నాము. ఇది మంచి కార్యక్రమమే, కాదని అనడం లేదు కాని లోపాలను పట్టించుకోకపోవడం అనేది ఎంతవరకూ కరెక్ట్ ? అలా పట్టించుకోకపోగా, దీనిని మీరు ప్రచారానికి వాడుకుంటున్నారు. ఆ విధంగా చేయకండి. సద్విమర్శలు చేసిన అన్నా హజారే గారు బాగా చెప్పారు. '' గ్రామీణ రైతుల హక్కులను చైతన్యపరచడం ద్వారా మహారాష్ట్రలో సాధ్యమైనంత అభివృద్ధిని అక్కడి రైతులు ప్రభుత్వ యంత్రాంగాన్ని నిలదీసి పనులు చేసుకుంటున్నారని చెప్పారు. ఇక్కడ నిలదీస్తే, చంద్రబాబు రాజకీయమని అంటున్నారని విలేకరులు ప్రశ్నించగా, ఆయన విధానం తప్పు'' అని ఆయన అన్నారు.

అందుకని ఈ విధానాన్ని గమనించమని అంటున్నాను. మీరు చెప్పే అన్నా హజారే గారు చెప్పిన విషయాలను గమనించమని కోరుతున్నాను. ప్రతిసారి శాసన సభలో స్తుతించడమే. ఈ విధంగా మనల్ని మనమే స్తుతించుకుంటున్నాము, పరుల మీద నింద వేస్తున్నాము. కాని ఉపయోగం లేకుండా పోతోంది కాబట్టి వీటిని పరిగణనలోకి తీసుకుంటే ఉపయోగం వుంటుంది. మండల స్థాయిలో కాని, డివిజనల్ స్థాయిలో కాని చేసిన పనులను సమీక్షించి మళ్లీ కొత్త పనులను ఐడెంటిఫై చేసి ఈ సంవత్సరం ఒక ప్రణాళిక తయారు చేయమనండి. ఐడెంటిఫై చేసిన పనులు పూర్తయ్యాయో లేదో చూస్తే, దుర్వినియోగం ఆగిపోతుంది. మీరు స్తుతించుకోకుండా శాశ్వతమైన నదీ జలాల కోసం ప్రయత్నించడానికి ముందర వుండాలని కోరుతున్నాను. దీనికి ఖర్చు పెట్టే కోట్లాది రూపాయలవల్ల వర్షం పడితే మాత్రమే లాభం. ఆ కుంటలో వుండే నీటికి కొంచం అదనంగా నీళ్లు వస్తున్నాయి కాని వర్షం లేకపోతే అదీ ఎండే, మనమూ ఎండే. నదీ జలాలకోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం ఉప ప్రయత్నం మాత్రమే. ఇది ప్రధానమైన ప్రయత్నం కాదు. అటువంటి దానికి ప్రధానమైన ప్రయత్నం చేస్తున్నారు, ప్రధానమైన ప్రయత్నం చేయవలసిన చోట ఉప ప్రయత్నం చేస్తున్నారు. దీని గురించి ఆలోచించమని కోరుతున్నాను.

**శ్రీ కె.జయరాం : అధ్యక్షా, అందరికీ తెలిసిన విషయమే, మన రాష్ట్రంలో 3.93 కోట్ల ఎకరాల వ్యవసాయ యోగ్యమైన భూమి వుంటే, అందులో కేవలం 1.28 కోట్ల ఎకరాల భూమికి మాత్రమే నీటి సౌకర్యం వుంది. మిగతాది అంతా వర్షాధారంపైన ఆధారపడిన పంటలు పెట్టుకుని మనం వ్యవసాయం చేసుకోవలసిన పరిస్థితి వున్న విషయం అందరికీ తెలిసిందే. వర్షపాతం చూస్తే, రాష్ట్రంలో సగటు వర్షపాతం 896 మిల్లీమీటర్లు వుంది. ఈ వర్షాలలో కూడా మనం వ్యవసాయం చేసుకోవడానికి వీలుగా వుండేది, లేక నేల తేమగా మారడానికి ఉపయోగపడే నీరు కేవలం 10 శాతం మాత్రమే అనేది అందరికీ తెలిసిన విషయమే. మిగతా నీరంతా సముద్రంలోకి వెళ్లిపోతోందని అనుకుంటున్నాము.

ఇది ఈ సంవత్సరం, క్రిందటి సంవత్సరం మాత్రమే కాదు, కొన్ని దశాబ్దాలుగా ఈ విధంగా జరుగుతోంది. కాని నెలకొన్న పరిస్థితుల మీద అవగాహన వున్నవారు ఈ దిశలో ఏమి చేసారని ఆలోచన చేస్తే, కొన్ని డ్యామ్‌లు కట్టారు. ఎక్కడైతే డ్యామ్‌లు కట్టడానికి వీలుందో, అక క్కడ డ్యామ్‌లు కట్టాము. డ్యామ్‌లు కట్టడంవల్లనే ఇంత వ్యవసాయం చేయగలుగుతున్నాము. ఆ డ్యామ్ కట్టడానికి వీలు లేని చోట్ల ఏమి చేయాలి అనే విషయాన్ని ఇంత వరకూ ఆలోచించడం జరగ లేదని నేను భావిస్తున్నాను. ఎక్కడైతే వనరులు వున్నాయో, వాటిని ఉపయోగించుకోవాలనే ఒక తాపత్రయంతో – అంటే పరుగెత్తే నీటిని నడిపించు, నడిచే నీటిని నిలబెట్టు అనే ఉద్దేశ్యంతో 'నీరు–మీరు' కార్యక్రమం చేపట్టడం జరిగింది. దానివల్ల పర్మనెంట్‌గా పెరినియల్ రిసోర్సెస్ వున్న చోట్ల మనకు వున్న ఏకైక మార్గం ఏమిటంటే వర్షపు నీటిని నిల్వ చేసుకుని, దాని ద్వారా మన భూమిని ఎక్కువగా పండించుకోవడానికి అవకాశాలు వున్నాయని గమనించి, ఆ దిశగా మనం ప్రయత్నం చేయడమే ఏకైక మార్గం.

మ.1.00

ఆ దిశలోని ప్రత్యామ్నాయమే "నీరు–మీరు" కార్యక్రమం జరుగుతోంది. ఊట చెరువులు త్రవ్వడం వల్ల వర్షం వచ్చినప్పుడు నీరు చేరుతుంది. అప్పుడే అది ఉపయోగపడుతుంది. వర్షం వస్తుందో రాదో అని ఊరుకొంటే వర్షం వచ్చినప్పుడు త్రవ్వడానికి వీలు ఉంటుందా? ఆలోచించాలని కోరుతున్నాను. వర్షం వచ్చినప్పుడు ఉపయోగం ఉంటుందని తెలియజేస్తున్నాను. అనంతపురం జిల్లాలో తెగిపోయిన చెరువులను చాలా వరకు రీపేర్స్ చేయిస్తే, వర్షాలు రావడం కాస్త ఆలస్యమైతే వీటి ఉపయోగమేమిటని అనేక విధాలుగా కొంతమంది మాట్లాడారు. వర్షాలు వచ్చిన తరువాత అప్పుడు అనేక విధాలుగా మాట్లాడిన వారు చాలా ఉపయోగపడుతున్నాయని ఒప్పుకొన్నారు. కాబట్టి ఉన్నటువంటి ఆబావి అవసరాలను అర్థం చేసుకొని, ఏవరైతే ప్రయత్నం చేస్తారో, వారు నిజంగా ప్రజల ఆదరణ పొందుతారన్నది అందరికి తెలిసిందే. ఈ దిశలో భాగంగానే నేడు వర్షాలు వస్తాయన్న ఆశతో, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యముతో కొన్ని ప్రయత్నాలను ఈ ప్రభుత్వం చేస్తోంది. ప్రజలలో చైతన్యం రావాలి. దాని గురించి ప్రయత్నం చేయాలి. ప్రజల్లో నిద్రాణమై ఉన్న శ్రమ శక్తిని బయటకు తీయడానికి "శ్రమ దానం" కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. ఆ పిలుపునే ప్రభంజనంగా భావించి ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం ప్రభుత్వం నుండి ఒక్క పైసా కూడా ఆశించకుండా పనులు చేయడం జరిగింది. ప్రభుత్వం పట్ల, నాయకత్వం పట్ల విశ్వాసం కలగాలి. అప్పుడే ఆ నాయకుడు చెప్పిన మాటలు విని పనులు చేస్తారు. మన ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడి గారి కార్యదీక్షపై విశ్వాసం ఉంచి చక్కని పనులను కొంత మంది ప్రజలు స్వచ్ఛందముగా చేస్తూ ఎదుగుతున్నారు. ఇది మంచి పరిణామమని తెలియజేస్తున్నాను. ఈ విధంగా నీరు మీరు కార్యక్రమం, వాటర్‌షెడ్ కార్యక్రమం చేపట్టబడ్డాయి. భూములను సారవంతం చేయాలని, దీనికి గాను కేటాయింపులను చేసుకొని కార్యక్రమాన్ని ఎగ్జిక్యూట్ చేస్తే సత్ఫలితాలను ఇస్తాయన్నది అందరికి తెలిసిన విషయమే.

నీరు– మీరు కార్యక్రమం 1.4.2000న ప్రారంభించారు. 31.5.02కి అంటే రెండు సంవత్సరాలలో నాలుగు దశల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి 23లక్షల20వేల660 స్ట్రక్చర్లతో 7234.01 లక్షల క్యూబిక్ మీటర్ల నీటిని రీఛార్జీ వెసలుబాటు కల్పించడం జరిగింది. 1.6.2002 నుండి 31.7.02 కి 5వ స్టేజీ జరుగుతోంది. ఈ కార్యక్రమంలో 73,627 జల సంరక్షణ స్ట్రక్చర్లను నిర్మించి

** As asterisk before the name indicates confirmation by the Member

864.76 లక్షల క్యూబిక్ మీటర్స్ నీటిని రీఛార్జీ చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. ఇంతటి మంచి కార్యక్రమాలు రాష్ట్రంలో జరుగుతున్నాయి. ప్రజలను చైతన్యము చేయకపోతే ఏ కార్యక్రమం విజయవంతం కాదని మనం అనుభవ పూర్వకంగా తెలుసుకొన్న విషయం. దీనికి చక్కని ఉదాహరణ జన్మభూమి కార్యక్రమమని తెలియజేస్తున్నాను. దీని ద్వారా అనేక రంగాల్లో అభివృద్ధి జరుగుతోంది. ముఖ్యంగా జలయజ్ఞం, నీరు మీరు కార్యక్రమాలు ఉన్నాయి. వీటికి సక్రమంగా నిర్వహిస్తే అనుకొన్న లక్ష్యాలను సాధించి అభివృద్ధికి తోడ్పడవచ్చు. బీడు భూములను సారవంతమైన భూములుగా చేసి మంచి పంటలను పండించి ప్రజలకు ఉపాధి కల్పించవచ్చు, దారిద్ర్యాన్ని నిర్మూలించవచ్చు. ఈ విధమైన కార్యక్రమాల్ని చేపట్టి రాష్ట్రములో మంచి అభివృద్ధిని సాధించవచ్చునని అనేక సార్లు ఈ శాసన సభలో, బయట చెప్పడం జరిగింది.

వాటర్‌షెడ్ కార్యక్రమం 1997లో ప్రారంభించబడింది. ఒక కోటి హెక్టార్లలో క్షీణించిన భూమిని సారవంతం చేయడం జరిగింది. 8574 వాటర్‌షెడ్ కమిటీలను ఏర్పాటు చేసి ఇప్పటికి 32.20 లక్షల హెక్టార్ల బీడు భూములను అభివృద్ధి చేయడం జరిగింది. రాష్ట్రంలోని 16.82 లక్షల హెక్టార్ల భూమిలో వనసంరక్షణ సమితుల ద్వారా అభివృద్ధి చేయడం జరిగింది. ఒక కమిట్‌మెంట్‌తో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చని అనడానికి ఈ కార్యక్రమాలే ప్రబల నిదర్శనమని తెలియజేస్తున్నాను. అనంతపురం జిల్లాలో 660 చెరువులు స్వాంతంత్ర్యం వచ్చిన తరువాత తెగిపోయాయి. ఆ తెగిపోయిన చెరువులను అట్లాగే వదిలేశారు. దాని పర్యవసానంగా జిల్లాలో దారుణమైన పరిస్థితులు నెలకొని ఉన్నాయి. నేడు జిల్లాలో ''నీరు – మీరు'' కార్యక్రమం క్రింద పనులు చేపట్టడం జరిగింది. అక్కడ మూడు లక్షల క్యూబిక్ మీటర్ల పని జరిగింది. అక్కడ 85 వేల ఎకరాలకు ఆయకట్టు పెరిగింది. అక్కడ 661 చెరువులకు మరమ్మత్తులు చేశారు. 257 బ్రీచ్డ్ ట్యాంకులకు రీపేర్స్ చేయడం జరిగింది. 19వేల ఎకరాల భూమికి అదనంగా ఆయకట్టు ఇవ్వడం జరిగింది. అనంతపూర్ జిల్లాలో నీటి చుక్క కూడా ఎంతో విలువైంది. అటువంటి జిల్లాలో నేడు 3.8 టీ.ఎమ్.సి.ల నీటిని ఇవ్వగల్గుతున్నామంటే అది కేవలం నీరు – మీరు కార్యక్రమం వల్లే జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ జిల్లాలో 700 నుండి 800 అడుగులు వేస్తే కానీ బోర్లు పడే పరిస్థితి గతంలో ఉండగా, ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం ద్వారా 2.3 మీటర్లకి నీటిమట్టం పెరిగింది. జిల్లాలో మంచి వర్షాకాలంలో కూడా డ్రింకింగ్ వాటర్ ట్రన్స్‌పోర్టు చేయాల్సిన పరిస్థితి ఉండేది. ఆ పరిస్థితిని చాలా తక్కువ చేసుకొంటున్నాము. నా నియోజకవర్గంలోని సింగనమల చెరువులో వర్షాలు పడినప్పుడు చాల వరకు నీరు నదిలోకి కలిసిపోయేది. కేవలం 20 వేల రూపాయలు ఖర్చు చేసి అక్కడ స్యాండ్ బ్యాగ్స్‌ని వేసి వృథాగా పోవశచున్న నీటిని అరికడితే ఇప్పుడు 2500 ఎకరాలలో పంట పండిస్తున్నారు.
మ.1.10

ఆ విధంగా సలకం చెరువు అనే ఒక గ్రామం ఉంది. అక్కడ సింగనమల చెరువు నుంచి ఈ వర్షా కాలంలో పారే నీరు అంతా 8 కిలోమీటర్ల కాల్వ ద్వారా తీసుకుపోవడం జరిగింది ఆ ఊరిలో సలకం చెరువు వుంది 40 ఏళ్ల కాలంలో హెచ్ఎల్‌సి వాటర్ ద్వారా రెండు సార్లు అక్కడ పంట పండించడం జరిగింది. అంత వరకు దానికి నీరు పోయే పరిస్థితిలేదు. దానికి ఈ రోజు నీరు పంపగలుగుతున్నాను. చాములూరు అనే ఒక ఊరు ఉంది. అక్కడ ఈ కార్యక్రమాలలో భాగంగా 500 ఎకరాలకు నీటి సౌకర్యం కల్పిస్తున్నాము. అదే విధంగా తరిమల, కల్లుమరి ప్రాంతాలలో 600 ఎకరాలకు నీరు ఇస్తున్నాము. ఈ విధంగా జిల్లాలో ఉన్న పరిస్థితులను మనం ఈ రోజు ఎదుర్కొనడానికి ఈ నీరు మీరు కార్యక్రమం చాలా చక్కగా దోహదపడిందని తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా నేను ప్రభుత్వాన్ని కోరేది సాధ్యమైనంత వరకు ఈ నీరు మీరు కార్యక్రమాలలో భాగంగా ఉన్నటువంటి అన్ని కార్యక్రమాల ద్వారా ఇంకా ఎక్కువ నీరు నిల్వ చేసుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ఫార్మ్ ప్లాంట్స్, ఫీడర్ చానల్స్ మరియు ఊట చెరువులు కట్టిస్తే మంచిదని ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. ఆ విధంగా ప్రయత్నం చేయాలి. అంతేకాకుండా కర్ణాటక ప్రభుత్వం చిత్రావతి, భద్రా నదులపై మిగిలిన చిన్నచిన్న వనరులపై కట్టడాలు కట్టి నీరు మన రాష్ట్రంలోకి

రాకుండా చేయాలని ప్రయత్నిస్తున్నది. ప్రభుత్వం దానిపై తగు శ్రద్ధ వహించి కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరిపి ఆ కట్టడాలను ఆపాలని కోరుతున్నాను.

ఉదయం సమాంతర కాల్వ గురించి నేను మాట్లాడటం జరిగింది. దాని గురించి ఇప్పుడు ఎక్కువ చెప్పనవసరం లేదు. దాని గురించి ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించమని నేను కోరుతున్నాను. ఇప్పుడు ఉన్నది రెండు ప్రభుత్వాల మధ్య నలుగుతున్న విషయం . రెండు పార్టీల మధ్య ఉన్న విషయం కాదు. మనం ఆలోచించినట్లైతే ఏదైనా ఒక పని కావాలంటే మామూలుగా, తెలిసిన వారి ద్వారా , పరిచయం ఉన్న వారి ద్వారా పోయినట్లైతే పనులు అవుతాయి. అందువల్ల ఆ విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. దానికి అక్కడ ఉన్న ప్రభుత్వంతో పరిచయం ఉన్న వ్యక్తులు ఇక్కడ మన రాష్ట్రంలో ఉన్నారు. కాబట్టి వాళ్ల సహాయాన్ని నేను కోరడం జరిగింది . అలాగే ముఖ్య మంత్రి గారు కూడా కోరారు. అనంతపురం జిల్లా పరిస్థితులను చక్క చేయడానికి వారి సహాయం కావాలన్న ఉద్దేశ్యంతో ఈ విధంగా మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమం అంటే నీరు-మీరు కార్యక్రమం చాలా ఉపయోగకరమైనదని అన్ని పార్టీలు ఒప్పుకుంటున్నాయి. కాబట్టి దానికి ఎక్కువ నిధులు కేటాయించి ఈ కార్యక్రమాన్ని కొనసాగించినట్లైతే , మనకు అపారమైన లాభం ఉంటుంది. ప్రజలకు దానివల్ల చాలా లాభం కలుగుతుందని , దానిని ప్రభుత్వం గుర్తించి ఎక్కువ నిధులు కేటాయించాలని కోరుతూ మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్(డోర్నకల్) :- అధ్యక్షా, నీరు లేకపోయినట్లయితే జీవనం గడవడం, బ్రతకడం కష్టం . నీరే అన్నిటికి ముఖ్యం . మనకు సంవత్సరానికి పడే వర్షం సుమారు 8 ,631 టిఎమ్‌సిలు. అందులో మనం రీచార్జ్ తీసుకునేది 9 శాతం మాత్రమే. అందువల్ల ఈ నీరు మీరు కార్యక్రమాన్ని తీసుకు వచ్చాము. పడిన వర్షాన్ని రీచార్జ్ చేసి భూగర్భజలాన్ని పెంచాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం , ఐదు దశలలో ఈ కార్యక్రమన్ని అమలు చేసింది . మొదటి దశలో ఇందుకుగాను ప్రభుత్వం సుమారు రూ.190 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. రెండవ దశలో రూ. 168 కోట్లు, మూడవ దశలో రూ. 295 కోట్లు ఖర్చు పెట్టింది. 4 వ దశలో రూ. 545 ఖర్చు పెట్టింది., ఐదవ దశలో రూ. 508 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది.

ఈ సంవత్సరం రూ .200 కోట్లు అప్పు తీసుకువచ్చి ఇప్పుడు ఈ చెక్ డ్యామ్స్ అవీ కడుతున్నారు. సుమారుగా రూ. 2 వేల కోట్లు ఖర్చు పెట్టినా దీనిలో మాత్రం ఫలితం పెద్దగా కనబడటం లేదు.

( ట్రెజరీ బెంచ్‌ల నుంచి అంతరాయం )

వినండి. మీది మీరే ఏదో గొప్పని చంకలు బాదుకోకండి. అధ్యక్షా, నీరు మీరు కార్యక్రమాలు అన్నీ అధికార పార్టీ శాసనసభ్యులు ఉన్న చోట వారికి ఇష్టం వచ్చినట్లు శాంక్షన్ ఇచ్చారు. ఆ మాట వాస్తవం . అది ప్రతిపక్షాల ఎమ్ఎల్ఏలు ఉన్న చోట ఇవ్వలేదు. ప్రతిపక్షపార్టీ ఎమ్ఎల్ఏలు ఉన్న మండలాలు ఉన్న చోట్ల ఇవ్వలేదు. దయచేసి మీరు కావాలంటే దానిని గుర్తించండి. నేను గౌరవ మంత్రి గారిని మీ ద్వారా అడిగేది, జిల్లా వారీగా మీరు ఎంత ఖర్చు పెట్టారు? పూడిక తీయడానికి, చెరువుల మరమ్మత్తులకు , వాటర్‌షెడ్‌లకు, ఫీడర్ ఛానల్స్ త్రవ్వకాలకు ఎంతెంత ఇచ్చారో తెలియజేయమని. వీటన్నిటినీ చూసినట్లయితే ఎంత అన్నది అప్పుడు తమకు తెలుస్తుంది. ఒక విధంగా చెప్పాలంటే ఇది టిడిపి కార్యకర్తలకు కొన్ని చోట్ల భోజన కార్యక్రమంగా మారింది . ఆ విషయం మాత్రం వాస్తవం . దయచేసి మీరు వింటే వినండి లేకపోతే లేదు. నేను చెప్పేది మాత్రం వాస్తవం . కావాలంటే నేను ప్రూవ్ చేస్తాను.

(అంతరాయం )

నేను ఖచ్చితంగా చెబుతున్నాను. మేము ప్రూవ్ చేస్తాము. మా నియోజకవర్గంలో ఈ 5 కార్యక్రమాలలో కూడా కనీసం మేము అడిగినా పోయిన సంవత్సరం .....

(అంతరాయం )

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఛానలైజ్ చేసేది భోజన కార్యక్రమం అన్నారు. దానికి నేను తీవ్ర అభ్యంతరం తెలియజేస్తున్నాను. నేను ఒక విషయం వారిని నేను అడుగుతున్నాను, ప్రతి జిల్లాలో పనికి ఆహారం పథకంలో గానీ , లేకపోతే నీరు మీరులో, ప్రతి జిల్లాలో కాంగ్రెసు లెజిస్లేటర్స్ గౌరవ కాంగ్రెసు శాసన సభ్యులు కోట్లాది రూపాయలు శాంక్షన్ తీసుకుని వాళ్లు కూడా పనులలో ఇన్వాల్వ్ అయ్యారు. మరి వారు భాగస్వాములైన పథకాలను గురించి ఏమంటారు? గౌరవ సభ్యులు చెబితే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

(అంతరాయం )

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు స్పెసిఫిక్‌గా ఎక్కడైనా ఫలానా కేసు ఉందని , దుర్వినియోగం జరిగిందని చెప్పినట్లైతే వెంటనే యాక్షన్ తీసుకుంటానని, ఎంక్వయిరీ చేస్తామని స్పష్టంగా చెప్పారు. ఎంక్వైరీ చేయడం, దుర్వినియోగం జరిగిందని తెలిసచోట అనేక మందిని సస్పెండ్ చేయడం కూడా జరిగింది. కానీ వారు ఈ విధంగా పదేపదే ప్రతిసారి భోజనం చేశారని మాట్లాడటం మంచిది కాదని తెలియజేస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ :- అధ్యక్షా, నేను గౌరవ మంత్రి గారిని తమ ద్వారా అడుగుతున్నాను. మా వరంగల్ జిల్లాకు మీరు ఎంత డబ్బు ఇచ్చారు? ప్రతిపక్షాలకు చెందిన ఎమ్ఎల్ఏలు ఉన్న ప్రాంతాలలో ఎంత ఇచ్చారు? ఆ లెక్కలను ఇస్తారా? గత 5 దశలలో ఏ ఏ నియోజక వర్గాలలో ఏ విధంగా ఎంత ఖర్చు పెట్టారు? ఆయా ప్రాంతాలకు వ్యత్యాశం ఉందో లేదో చెప్పండి. మంత్రి గారూ నేను ప్రూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాను. మేము కూడా పూడిక తీసే కార్యక్రమాలలో పాల్గొన్నాము. అది పనులలో పాల్గొన్నాము తప్ప భోజన కార్యక్రమంలో కాదు. దయచేసి దానిని అర్థం చేసుకోవలసిందిగా చెబుతున్నాను.

ఈ సంవత్సరం మా వరంగల్ జిల్లాకు నాబార్డ్ నుంచి చెక్ డ్యామ్స్ కట్టేందుకుగాను రూ. 12 కోట్లు ఇచ్చారు. నా వద్ద మాత్రం రూ. 50 వేలు మాత్రమే ఇచ్చారు. ఆ లెక్కన ఇంకా నాకు ఒక కోటి రూపాయలు రావాలి . దయచేసి దీనిని మీరు అర్థం చేసుకోవాలి. ఈ ఒక్క పథకమే కాదు. నాబార్డ్ నుంచి కూడా రావాలి. నా డిమాండును చెప్పనీయండి . మేము ఫిర్యాదు చెప్పుకునే అవకాశం ఇవ్వండి. నా బాధల్లా మాకు నిధులు సరిగా ఇవ్వడం లేదని. ప్రతిపక్ష శాసన సభ్యుల ప్రాంతాలలో క్రూషియల్ బ్యాలెన్స్ నాబార్డ్ నిధుల్ను, వరల్డ్ బ్యాంకు నిధులలో మాకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వడంలేదు. అందువల్ల ఈ విషయం మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను తప్ప వేరే కాదు. కనుక నేనడిగేది మీరు వాటర్ షెడ్‌లో గానీ, నీరు మీరులోగానీ ఏదిచ్చినా నిధులను అన్ని నియోజక వర్గాలకు సమానంగా ఇవ్వండి. రాష్ట్రంలో ఎక్కడ చూసినా వర్షపాతం తక్కువే ఉంది. మా వద్ద కరువు ఉంది. రాష్ట్రం మొత్తంలో కరువు ఉంది. గౌరవ మంత్రి గారి ఆత్మకు ఈ విషయం తెలుసు. మాకు తక్కువ ఇస్తున్నారు. అందువల్ల మా నియోజక వర్గంలో ఆకేరు, పాలేరు, మానేరు మూడు నదులు ఉన్నాయి. వాటి మీద చెక్ డ్యామ్స్ కడితే తప్పనిసరిగా భూగర్భ జలాలు పెరుగుతాయి. పరిసర ప్రాంతాలలో నీటి మట్టం పెరిగి , అక్కడి వారు వ్యవసాయం చేసుకోవడానికి బావులలో నీరు వస్తుంది. అందువల్ల ఆకేరు నదివద్ద ఒక చెక్ డ్యాం కట్టాలని కోరుతున్నాను. ఇచ్చంపల్లి దగ్గర చినగూడెం వద్ద ఒక ఒక చెక్ డ్యాం కట్టాలని , అందుమూలంగా ఆ చుట్టు ప్రక్కల గల పది గ్రామాలకు గ్రౌండు

వాటరు పెరిగేందుకు అవకాశం వుంటుంది. అదే విధంగా పాలేరు నది మీద తాళ్లవంక గ్రామం వద్ద చెక్ డ్యాం కట్టిన ట్లైతే చుట్టూ వున్న నాలుగు గ్రామాల ప్రజలకు లాభం కలుగుతుందని తెలియజేస్తున్నాను. మ.1.20

మానేరు నది మీద రాజోలు వద్ద చెక్‌డ్యామ్ కడితే అక్కడ ఉన్న 2,3 గ్రామాలకు బాగా లాభం ఉంటుంది. తప్పనిసరిగా మంత్రిగారు సభా ముఖంగా చెప్పవలసిన అవసరం వుందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అడవులు నరికివేయడం వల్ల వర్షపాతంలేని దుస్థితి ఉన్నది అందుకోసం డ్రిప్పు ఇరిగేషన్ ద్వారా రైతులందరికి పండ్ల తోటలు పెట్టుకుంటే 90శాతం డ్రిప్పు ఇరిగేషన్ మీద సబ్సిడి ఇవ్వవలసిన అవసరం వుంది. వాళ్లకి ఆర్థిక సహాయం చేసి తద్వారా వారికి ఉన్నటువంటి భూమిలో 10, 20 శాతం అడవులు పెంచే విధంగా ప్రభుత్వం సబ్సిడి ఇస్తే లాభం జరుగుతుంది. అడవుల శాతం పెరుగుతుంది తద్వారా వర్షపాతం ఎక్కువగా వస్తుంది, ఈ సమస్య పోతుంది. నేను ప్రభుత్వానికి ఒక సలహా చెబుతున్నాను. ఒక గ్రామంలో ఒక చెరువుకు లక్ష రూపాయలు ఇచ్చి పూడిక తీయమంటే ఏమి లాభం జరుగుతుంది ? ఆ చెరువు పూర్తిగా లోతుచేయడానికి 4,5, 10 లక్షల రూపాయలు అయినా సరే ఇచ్చి ఆ జలాశయం ద్వారా గ్రౌండ్ వాటర్ పెరుగుతుంది , కాని నామ మాత్రంగా 50,60 వేలు, లక్ష రూపాయలు ఇచ్చి పూడిక తీయండి దానితోబాటు పెద్దఎత్తున ప్రచారం చేసి లబ్ది పొందడం ఇది న్యాయం కాదు. ప్రతి నియోజకవర్గంలో కమిటి వేసి వారు ఏ చెరువులో పూడిక తీస్తారు? ఎంత తీస్తారు? ఎంత ఇవ్వవలసిన అవసరం ఉంటుంది, ప్రభుత్వం ఆలోచించి నిధులు ఇవ్వవలసిన అవసరం వుంది. అర, కొర నిధులు ఇచ్చి నీరు, మీరు కార్యక్రమం బ్రహ్మాండగా చేస్తున్నాము అంటే బాగుండదు. దయచేసి ప్రభుత్వం నేను చెప్పినటువంటి ఈయొక్క చెక్‌డ్యామ్స్ నిర్మాణం చేపట్టాలని ఇంతకు ముందు గౌరవ నీయులు పంచాయితీరాజ్ శాఖ మంత్రిగారు రెండు, మూడు వాగ్దానాలు ఇచ్చారు ఒక్కటి అమలు కాలేదు. అదే విధంగా ఎడ్యుకేషన్ మంత్రిగారు వాగ్దానం ఇచ్చారు అవి అమలు కాలేదు. ఇప్పుడు కూడా మంత్రిగారు సమాధానం చెప్పి దులుపుకొని పోవడం కాకుండా తప్పక మీరు ఇచ్చిన వాగ్దానం నిలబడాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మీరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు, ముగిస్తున్నాను. జైహింద్.

••శ్రీ పి. శ్రీనివాస్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు జైపాల్‌యాదవ్, బొమ్మా వెంకటేశ్వర్లు, పార్ధసారధి, నోముల నరసింహయ్య, జయరామ్, రెడ్యానాయక్ మాట్లాడారు. ప్రతి దానికి రాజకీయం అడ్డం పెట్టడం, ఇది మంచి పద్ధతి కాదు. నీరు, మీరు కార్యక్రమం ఈ రోజు వాతావరణాన్ని పరిస్థితులను బట్టి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది తప్పితే ఇది రాజకీయ ఉద్దేశాలతో చేపట్టినటువంటి కార్యక్రమం కాదు అని గౌరవ సభ్యులకు నేను మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్రంలో మీ అందరికి తెలిసినటువంటి విషయమే . ఈ రోజు అతిగా భూగర్భ జలాలు వాడుకోవడంవల్ల చాలా మండలాలలో, గ్రామాలలో భూగర్భ జలాలు తరిగిపోతున్నాయి. భూగర్భజలాల శాఖ ద్వారా రాష్ట్రంలో ఉన్నటువంటి 1103 మండలాలని క్యాటగిరైజేషన్ చేశాము.

క్యాటగిరైజేషన్ చేసినటువంటి దాంట్లో గ్రౌండ్ లెవెల్లో 20 మీటర్ల కంటే లోతున భూగర్భజలాలు ఉన్నటువంటి దానిని క్యాటగిరి ఒకటి మండలం అని అక్కడ ఒవర్ అండ్ ఎబౌవ్ 85 శాతం ఎక్స్‌ప్లాయిటేషన్ వాటర్ అది అతి ప్రమాదకరమైన మండలంగా గుర్తించాము. క్యాటగిరి రెండు, 50 నుంచి 20 మీటర్లు గ్రౌండ్ లెవెల్ దాంట్లో 60 నుంచి 80 శాతం ఎక్స్‌ప్లాయిటేషన్ వాటర్ ఉంది. క్యాటగిరి మూడులో 10 నుంచి 15 ఇందులో 40 నుంచి 60 శాతం ఎక్స్‌ప్లాయిటేషన్ వాటర్. క్యాటగిరి నాలుగు, 5 నుంచి 10, క్యాటగిరి బిలో ఫైవ్, ఈ విధంగా 1103 మండలాలను 5 క్యాటగిరిలు చేశాము. ఈ 5 క్యాటగిరిలు చేసి ఇవి నియోజకవర్గంలో ఉండవచ్చు లేకపోవచ్చు, ఇంకా కొన్ని మండలాలల్లో ఉండవచ్చు కొన్ని మండలాలలో లేకపోవచ్చు. ఈ రోజు రాష్ట్రంలో మేజర్ ఇరిగేషన్, మీడియం ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్, లిఫ్టు ఇరిగేషన్ ఇవి అన్నీ కలుపుకుంటే కోటి 7 లక్షల ఎకరాలు సాగులో వుంది. ఇంతకు ముందు చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడారు. ఈ నాడు భారతదేశం మొత్తంలో అత్యధికమైనటువంటి బోరుభావుల మీద ఆధారపడేటటువంటి రైతాంగంలో మహారాష్ట్ర తరువాత ఆంధ్రప్రదేశ్‌దే. సుమారు 23

•• As asterisk before the name indicates confirmation by the Member

లక్షల బోరుభావులు క్రింద రైతులు పంటలు వేసుకున్నారు. 23 లక్షల బోరుభావులు అంటే సుమారుగా కోటి ఎకరాలు కేవలం భూగర్భజలాలుపైనే ఆధారపడేటటువంటి రైతాంగం . అంతేకాకుండా త్రాగునీటి సమస్య పరిష్కారంకోసం రాష్ట్రం మొత్తం మీద కూడా రెండు లక్షల 62 వేల హ్యాండ్ బోర్సు ఉన్నాయి. 62వేల పైచిలుకు హ్యాండ్‌బోర్సు డ్రింకింగ్ వాటర్ సోర్సు, అంటే మూడు లక్షల 22వేలు డ్రింకింగ్ వాటర్ సోర్సు ఉన్నాయి. 23 వేల బోరు వెల్సు రైతులు ఉన్నారు. కోటి ఎకరాలు ఇరిగేషన్ ప్రాజెక్టుల క్రింద ఉంటే అంతకు సరిసమానంగా రైతాంగం బోరు వెల్సు క్రింద వ్యవసాయం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో 1103 మండలాలలో నేను చెప్పినటువంటి క్యాటగిరిస్ ప్రకారంగా భూగర్భజలాలు అతిగా వాడడంవల్ల తరిగిపోయి ఈ కోటి ఎకరాలు ప్రమాదిక సూచిక సూచిస్తున్నాయో అలాంటి మండలాలలో రైతాంగం వ్యవసాయం చేసుకోకుండా ఉండే పరిస్థితి వచ్చింది. భారతదేశంలో ఎక్కడ లేనివిధంగా ఎప్పటి నుంచో జరుగుతుందని ఇంతకుముందు చాలామంది గౌరవ సభ్యులు చెప్పారు. జరుగుతున్నటువంటి విషయం కాదు. దీని గురించి గతంలో ప్రభుత్వాలు పెద్దగా పట్టించుకోలేదు, చేసినవారు చేశారు చూసేవారు చూశారు. ఈ ప్రభుత్వం రాబోయే రోజుల్లో భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రిగారు నీరు, మీరు కార్యక్రమాన్ని మే, 2000 నుంచి పెద్ద ఎత్తున చేపట్టినటువంటి సంగతి గౌరవ సభ్యులకు తెలిసిందే. గత రెండు సంవత్సరాల నుంచి చేస్తున్నటువంటి కార్యక్రమం వల్ల రాష్ట్ర ప్రభుత్వం క్యాటగిరి ఒకటి, రెండు, మూడు, మండలాలు ఏవైతే ప్రమాదకర సూచికను సూచిస్తున్నాయే ఆ మండలాలలో భూగర్భజలాలను పెంచుకోడానికి వివిధ కార్యక్రమాల ద్వారా కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నాము. క్యాటగిరి ఒకటి,రెండు, మూడు మండలాలను క్యాటగిరి నాలుగు, ఐదు మండలాలకు లిఫ్టు చేసేవరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఇందులో రాజకీయాలతో సంబంధం లేకుండా ఏ మండలాలు అయితే ఆ క్యాటగిరి క్రింద ఉన్నాయో ఆ మండలాలు క్రింద ఈ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది తప్పితే ఇందులో శాసన సభ్యులు పార్టీలకు అతీతంగా కార్యక్రమాలు చేసుకోవలసిన అవసరం వుంది కాని ఇందులో పార్టీలకు ముడిపెట్టడం ఇది మంచి పద్ధతి కాదు చెప్పి గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఈ కార్యక్రమం చేసిన తరువాత ముఖ్యంగా మే , 2001లో క్యాటగిరి ఒకటి, మూడు మండలాలను మనం ఒకసారి ఆలోచించుకుంటే క్యాటగిరి ఒకటి మండలంలో మే 2001లో 85 మండలాలు ఉంటే నీరు మీరు కార్యక్రమం చేపట్టడం వల్ల మే, 2002కి 80 మండలాలు అయినాయి. క్యాటగిరి రెండు లో 191 మండలాలు వుంటే 171 మండలాలు అయినాయి. క్యాటగిరి మూడు క్రింద 272 మండలాలు వుంటే 243 మండలాలు అయినాయి. క్యాటగిరి నాలుగు క్రింద 338 మండలాలు వుంటే 451 మండలాలు అయినాయి. ఇది పెరుగుతుంది. క్యాటగిరి 5 క్రింద 217 మండలాలు నుంచి 161 మండలాలు అయినాయి. ఆ విధంగా క్యాటగిరి ఒకటి, రెండు, మూడులలో ఇంకా మిగిలిపోయినటువంటి 80,171,240 మండలాలను నాలుగు, ఐదు క్యాటగిరిలకు ఇ తీసుకొచ్చేంతవరకు నిరంతరంగా ఈ నీరు, మీరు కార్యక్రమం జరుగుతుందని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియచేస్తున్నాను. దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుంచి పెద్ద ఎత్తున 7 డిపార్టుమెంట్సును ఇన్‌వాల్వు చేశాము.గ్రామీణాభివృద్ధి శాఖ, అటవీ శాఖ, చిన్నతరహా సాగునీరు, ఆయకట్టు ప్రాంతఅభివృద్ధిశాఖ, చిన్నతరహా సాగునీరు (పంచాయితీరాజ్ శాఖ) మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ, దేవాదాయశాఖ, ఎక్కడెక్కడ అయితే యాక్టివిటి చేపట్టవలసిన అవసరం వుందో నీరు, మీరు కార్యక్రమం క్రింద ఇవి అన్నీ డిపార్టుమెంట్సు ఇన్‌వాల్వుమెంటు ఉన్నది.

మ.1.30

ఈ 7 డిపార్ట్‌మెంట్స్‌ద్వారా అనేక యాక్టివిటీస్ చేస్తున్నాము. Construction of check dams, percolation tanks, desilting of feeder channels and supply channels, strengthening of bunds, sluice repairs మొదలగు పనులు చేయటంద్వారా ఎక్కడా ఒక్క చుక్క కూడా నీరు వృథాగా పోకుండా ఈ కార్యక్రమాలన్నీ చేపడుతున్నాము. ఈనాడు రాష్ట్రంలో ఉన్నటువంటి 2.75 కోట్ల హెక్టార్ల విస్తీర్ణానికి సగటున 896 మిల్లీమీటర్లు వర్షపాతం పడితే మనకు వచ్చే నీటి సామర్థ్యం 8,631 టి.ఎం.సి.లు మాత్రమే. ఇందులో ఎక్కువ భాగాన్ని మనం గ్రౌండ్ వాటర్‌గా మలచుకోవటానికి ప్రయత్నిస్తున్నాము. నీరు–మీరు కార్యక్రమానికి ముందు ఇది 9% మాత్రమే ఉండేది. 41% ఎవాపరేషన్, 40% రన్ ఆఫ్, 10% సాయిల్ మార్జిన్ ఉండేది. ఒకవేళ

ఈ భూగర్భ జలాలను 9% నుండి మనం పెంచుకోలేకపోతే బోరుబావుల క్రింద ఉన్న భూములన్నీ బంజరుభూములుగా మారే పరిస్థితి ఏర్పడుతుంది. 3,22,000 త్రాగునీటి సోర్సెస్‌లో నీరంతా ఎండిపోయిన కారణంగా త్రాగునీటి సమస్య ఎదుర్కొనే పరిస్థితి వస్తోంది. దీనిని దృష్టిలో పెట్టుకుని మే 2000 నుండి మొన్న మే 2002 వరకు రాష్ట్ర ప్రభుత్వం నాలుగు విడతలుగా ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3, ఫేజ్-4 ప్రోగ్రామ్‌ల ద్వారా దాదాపు 7,234 లక్షల క్యూబిక్ మీటర్ల వాల్యూం క్రియేట్ చేయటానికి రూ.1200 కోట్లు ఖర్చుపెట్టాము. గౌరవసభ్యులు మాట్లాడుతూ రూ.60 కోట్లకు ఒక టి.ఎం.సి. సాధించగలిగామని చెప్పారు. కాంటూర్ ట్రెంచస్ త్రవ్వుకున్నాము, డిసిల్టింగ్, చెక్‌డ్యామ్స్, పెర్క్యులేషన్ ట్యాంక్స్ పెట్టుకున్నాము. గ్రౌండ్‌వాటర్ డిపార్ట్‌మెంట్ అంచనా ప్రకారం ఇప్పటివరకు రాష్ట్రంలో 9% క్రింద అంటే 8,631 టి.ఎం.సి.లలో 9% అనగా 772 టి.ఎం.సి.లు గ్రౌండ్‌వాటర్‌గా మారితే ఈనాడు ఈ ప్రోగ్రాం చేపట్టిన తరువాత expected additional discharge due to Neeru-Meeru is 215 T.M.C. దయచేసి ఈ విషయాన్ని గౌరవసభ్యులు గుర్తించాలి. 9%తో 717 టి.ఎం.సి.ల నీరు గ్రౌండ్‌వాటర్‌గా మారుతుంటే ఈనాడు నీరు-మీరు కార్యక్రమం చేపట్టిన తరువాత రూ.1200 కోట్లు ఖర్చుపెట్టిన తరువాత expected recharge due to Neeru-Meeru is 215 T.M.C. 215 టి.ఎం.సి.లు అనుకున్నప్పుడు రూ.60 కోట్లు అవుతుందో లేక రూ.6 కోట్లు అవుతుందో ఒక్కసారి గౌరవసభ్యులు గ్రహించాలి. 215 టి.ఎం.సి.లకు రూ.1200 ఖర్చుచేశామంటే రూ.6 కోట్లతో ఒక టి.ఎం.సి. వాటర్ రీఛార్జ్ చేయటానికి అవకాశం కలిగిందని గ్రహించాలి. దీని క్రింద ఏయే కార్యక్రమాలు తీసుకున్నారని మిత్రులు అడిగారు. చాలా కార్యక్రమాలు తీసుకున్నాము. ఫేజ్-1 నుండి ఫేజ్-4 వరకు రాష్ట్రం మొత్తం మీద 5,76,900 రన్నింగ్ మీటర్స్ , కాంటూర్ ట్రెంచస్ త్రవ్వాము. శాశ్వత పరిష్కారాలు లేవని, తాత్కాలిక పరిష్కారాలు మాత్రమే చేస్తున్నామని బొమ్మా వెంకటేశ్వర్‌గారు అన్నారు. శాశ్వత పరిష్కారం కొరకు నిలకడగా ఉండే కార్యక్రమాలు తీసుకున్నాము. కాంటూర్ ట్రెంచస్ అక్కడ శాశ్వతంగా ఉండేవే. అవి గాలికి, తుఫానుకు లేచిపోయేవి కావు. ఫేజ్-1 నుండి ఫేజ్-4 వరకు అన్ని డిపార్ట్‌మెంట్‌లు కలిపి 20,607 చెక్‌డ్యామ్స్ కట్టాము. పెర్క్యులేషన్ ట్యాంక్స్ 17,527, ఫామ్ పాండ్స్ 13,972, డగ్అవుట్ పాండ్స్ 12,796, సంకెన్ పాండ్స్ 22,162, రాక్‌ఫిల్లింగ్ డ్యామ్స్ 3,83,656 కట్టాము. వృథాగా సముద్రంలోకి పోతున్న నీటిని వినియోగించుకునే నిమిత్తం 1,75,320 ఫీడర్ ఛానెల్స్ , 62,372 సప్లై ఛానెల్స్ ఏర్పాటుచేశాము.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, I am on Point of Order. గవర్నమెంట్ మాకు సర్క్యులేట్ చేసిన నోట్‌లోని అంశాలను మరలా ఇక్కడ చదవాల్సిన అవసరం ఎంతమాత్రం లేదు. గవర్నమెంట్ నోట్ సర్క్యులేట్ చేయటం వెనుక ఉద్దేశ్యం మేము నోట్‌లో అంశాలు చదువుకోమనే. వాటిని మరలా ఇక్కడ రిపీట్ చేయవలసిన అవసరం లేదు. సబ్జక్ట్‌కు సంబంధించిన త్రస్ట్ పాయింట్ ఏమైనా ఉంటే అంతవరకు చదవవచ్చు. మొత్తం చదవటం వల్ల టైమ్ వేస్ట్ అవుతుంది, రిపిటీషన్ అవసరంలేదు.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి: నేను చెప్పిన అంశాలలో రిపిటీషన్ లేదు. గౌరవసభ్యులు బొమ్మా వెంకటేశ్వర్‌గారు శాశ్వతమైన కార్యక్రమాలు చేపట్టటంలేదనే దానిపై నేను వివరములు అందించాను. వారు అడిగారు కాబట్టి, చెప్పటం నా ధర్మం కాబట్టే చెప్పాను. రాష్ట్రంలో రాక్ ఫిల్ డ్యామ్స్ 3,83,650, రాష్ట్రం మొత్తం మీద డీసిల్టింగ్ ఆఫ్ ట్యాంక్స్ 21,882 చేశాము. ట్యాంక్ బండ్ స్ట్రెంగ్థెన్ చేసి తిరిగి డ్యామేజ్ కాకుండా కాపాడటం కోసం 16,805 ట్యాంక్స్ రెస్టోర్ చేశాము. ఇరిగేషన్ మరియు పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంట్‌లు రెండూ కలిసి 6,141 బ్రీచ్ క్లోజింగ్స్ చేశాము. రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ 79,672 చేశాము. ఈవిధంగా నీరు-మీరు ప్రోగ్రాం ద్వారా నాలుగు విడతలలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టటం జరిగింది. అదేవిధంగా ఫేజ్-5 ప్రోగ్రాం క్రింద నాబార్డ్ ఆర్.ఎ.డి.ఎఫ్. ఎయిడ్ ద్వారా రూ.200 కోట్లతో మరికొన్ని ఎడిషనల్ కార్యక్రమాలు చేపట్టాము. సి.సి.టి.లో దీని క్రింద 42,93,000 రన్నింగ్ మీట ర్స్ తీసుకుంటాము. రాక్ ఫిల్ డ్యామ్స్ 30,684, చెక్‌డ్యామ్స్ 5,595, పెర్క్యులేషన్ ట్యాంక్స్ 2,982, అదేవిధంగా ఫామ్ పాండ్స్ 2,208 ఏర్పాటుచేసుకోబోతున్నాము. ఈవిధవంగా డిఫరెంట్ యాక్టివిటీస్ క్రింద నాబార్డ్ ఆర్.ఎ.డి.ఎఫ్. ఎయిడ్ క్రింద రూ.200 కోట్లతో ఈ కార్యక్రమాలు చేపట్టాము. రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమాలు చేస్తున్నాము. ఎక్కడెక్కడైతే గ్రౌండ్‌వాటర్ తగ్గిపోయిందో, ఎక్కడైతే 1,2,3 కేటగిరీ క్రింద మండలాలు ఉన్నాయో

వాటిని సర్వే చేసి వాటిని కేటగిరి 1,2,3 నుండి కేటగిరి 4,5లకు మార్చుకోవటానికి ప్రయత్నించమన్నాము. టోపోసీ ప్రకారం ఆ ఏరియాలో సగటు వర్షపాతం పడితే ఎంత వాటర్ వస్తుంది, ఎంత వాటర్ ఇప్పుడు యుటిలైజ్ చేస్తున్నారు, ఎంత బ్యాలెన్స్ వాటర్ ఉన్నది, దానిని ఏవిధంగా ఉపయోగించుకోవాలనే దానిపై అధికారులు మండలాలవారీగా బృందాలుగా ఏర్పడి 1,2,3 కేటగిరీలలో ఉన్న మండలాలను సర్వే చేశారు. రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమం చేశాము. అంతే తప్ప ఇది తెలుగుదేశం శాసనసభ్యుల ప్రాంతమని, ఇది కాంగ్రెస్ శాసనసభ్యుల ప్రాంతమనే భేదభావం చూపించలేదు. టోపోసీ ముందు పెట్టుకుని రాష్ట్రం మొత్తం సమగ్రంగా బేసిన్, సబ్–బేసిన్‌లవారీగా సర్వే చేసిన తరువాత రిపోర్ట్ ఇవ్వటం జరిగింది.

మ.1.40

అదేవిధంగా ఈ రోజు కొన్ని కాస్ట్ ఎఫెక్టివ్ స్ట్రక్చర్స్‌ను చేపడుతున్నాము. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం కలిగే కార్యక్రమాలను చేపడుతున్నాము. అందులో చైనప్‌ట్యాంక్స్ నిర్మాణం కూడా వున్నది. వృధాగా పోతున్న నీటిని ఒక ట్యాంక్ నుండి ఇంకొక ట్యాంకుకు చైనప్ చేయడం కోసం మొత్తం 9856 ట్యాంకులను ఐడెంటిఫై చేయడం జరిగింది. వాటిలో ఇప్పటివరకు 825 ట్యాంకులను పూర్తి చేయడం జరిగింది. అదేవిధంగా రీఛార్జ్ ఆఫ్ డ్రైడప్ వెల్స్‌ను కూడా టేకప్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా చాలా కాలం క్రితం తవ్విన బావుల్లోనూ, నీరు లేక ఎండిపోయినటువంటి బావుల్లోనూ వర్షపు నీటిని, వరద నీటిని తక్కువ ఖర్చుతో అంటే నాలుగైదు వందల రూపాయల ఖర్చుతో పైప్‌లైన్ల ద్వారా నింపే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. వీటికి ఫిల్టర్‌బెడ్స్ కూడా కట్టడం జరుగుతుంది. వీటి కోసం 23629 బావులను ఐడెంటిఫై చేసి అందులో 19429 పూర్తి చేయడం జరిగింది. అదేవిధంగా సంకెన్ పిట్స్ టేకప్ చేయడం జరిగింది. ఇంకా సబ్ సర్ఫేస్ డైక్స్ పనులు కూడా చేపట్టడం జరిగింది.ఈనాడు వాగులోనుండి నాలుగైదు మీటర్ల లోతున వున్న శాండ్ తీసి అక్కడ చెక్‌డ్యామ్ కట్టాలంటే... ఒక్కొక్కదానికి దాదాపు రెండు కోట్ల రూపాయలవుతుంది. అంత డబ్బు ఖర్చు చేయనవసరం లేకుండానే కేవలం ఐదు నుండి పది లక్షల రూపాయల వ్యయంతో ఎక్కడైతే శాండ్ తిక్‌నెస్ ఎక్కువగా వుందో అలాంటి చోట్ల ఈ సబ్ సర్ఫేస్ డైక్స్ పనులను చేపట్టడం జరిగింది.ఈ సబ్ సర్ఫేస్ డైక్స్‌ను మొత్తం 298 ప్లాన్ చేసి ఇప్పటివరకు 130 పూర్తి చేయడం జరిగింది. అలాంటి కాస్ట్ ఎఫెక్టివ్ స్ట్రక్చర్స్‌ను ఈ ప్రోగ్రామ్ క్రింద నిర్మించడం జరిగింది. అదేవిధంగా ఈ పనులలో ఎక్కడా అవినీతికి, అక్రమాలకు తావులేకుండావుండేందుకు గాను వీటిని ఎస్.ఇ.లకు అప్పగించడం జరిగింది. వారు పది శాతం ర్యాండమ్ చెక్ చేసి పకడ్బందీగా పనులను చేయమని గైడ్‌లైన్స్ ఇవ్వడం జరిగింది. ఎక్కడైనా అక్రమాలు, అవకతవకలు లేదా నిర్మాణంలో లోపాలు జరిగినట్లు మీరు గమనిస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే అలాంటి అక్రమాలు చేసిన వారిని ప్రభుత్వం పార్టీలకు అతీతంగా స్పందించి అలాంటి వారిపై తప్పనిసరిగా కఠినమైన చర్యలు తీసుకుంటుంది. ఈ నీరు మీరు కార్యక్రమం ఒక బృహత్తరమైన కార్యక్రమం . ఒక సదుద్దేశంతో, మంచి ఆశయంతో రాజకీయాలకు అతీతంగా రాజకీయాలను పక్కనపెట్టి అమలు చేసున్నటువంటి కార్యక్రమం . వాటర్‌షెడ్ కార్యక్రమం క్రింద కోటి హెక్టార్ల బంజరు భూమిని పది సంవత్సరాల యాక్షన్ ప్లాన్ క్రింద 1997లో నాలుగు వేల కోట్ల రూపాయల అంచనాతో చేపట్టి డీగ్రేడెడ్ ల్యాండ్‌ను డెవలప్ చేయడం, భూగర్భ జలాలను పెంచడం, సాగునీటి ఏరియాను మరింతగా పెంచుకోడానికి గాను చేపట్టడం జరిగింది. దీని క్రింద ఇప్పటికి సమారు తొమ్మిది వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఒక కోటి హెక్టార్ల బంజరు భూమిని దీని క్రింద డెవలప్ చేయాలని అంచనా వేసుకుంటే ఇప్పటివరకు 32 లక్షల 20 వేల హెక్టార్లలో ఈ పనులకు సంబంధించిన ట్రీట్‌మెంట్‌ను ప్రారంభించడం జరిగింది. అందులో రెండు లక్షల 8 వేల హెక్టార్లను అదనంగా సాగులోకి తీసుకువచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది. అదేవిధంగా గండ్లు పడి, తెగిపోయి బ్రీచెస్ వచ్చి డ్యామేజ్ అయినటువంటి పంచాయతిరాజ్ చెరువులను మరమ్మతులు చేయించడం జరిగింది.గత సంవత్సరంలో వంద

కోట్ల రూపాయలతో 4100 పంచాయతి రాజ్ చెరువులను ఈ విధంగా మరమతులు చేయించాము. దురదృష్టవశాత్తూ ప్రస్తుతం వర్షాలు కురవడం లేదు కాని ఈ విధంగా మరమతులు చేయించడం వల్ల వర్షాలు వచ్చినప్పుడు ఆ చెరువులు పూర్తిగా నిండిపోయి నీటి సమస్య తీరిపోతుంది. అదేవిధంగా అటు ఇరిగేషన్ డిపార్ట్‌మెంటు వారు కూడా ఏ.పి.ఆర్.పి. క్రింద 4900 చెరువులకు ఈ నీరు మీరు ప్రోగ్రామ్‌లో టేకప్ చేసి దాదాపు మూడు లక్షల ఎకరాలను స్టెబిలైజ్ చేయడం జరిగింది. అయితే వర్షాలు లేకపోవడం వల్ల మనకు అనుకున్న ఫలితాలు ఇప్పుడు కనబడడం లేదు కాని వర్షాలు పడితే ఆ ఫలితాలు మనకు అందుబాటులోకి వస్తాయి. ఇటు పంచాయతిరాజ్ కాని, అటు ఇరిగేషన్, ఆర్.డబ్ల్యు.యస్.శాఖలు కాని ఈ నీరు మీరు క్రింద చేపట్టిన వివిధ పథకాలవల్ల లభించే ఫలితాలు భావి తరాలలోని ప్రజలకు కాని రైతాంగానికి కరువును శ్వాతంగా నివారించి వారికి శాశ్వతమైన ప్రయోజనాలు సమకూరతాయి కాబట్టి ఈ నీరు మీరు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత ప్రతిఒకరిపైన ఉంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని దీని కోసం వాటర్ కన్జర్వేషన్‌తో పాటు వాటర్ రెగ్యులేషన్‌ను కూడా చేపట్టాలనే ఉద్దేశంతో వాటర్, ట్రీ ల్యాండ్ యాక్ట్‌ను ఈ జూలై నెల ఒకటవ తేదీ నుండి అమలులోకి తీసుకురావడం జరిగింది. ఈ యాక్ట్‌ను సక్రమంగా పటిష్టంగా అమలు చేయడం కోసం గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ నీరు మీరు కార్యక్రమాల శాంక్షనింగ్ అథారిటీ మంత్రి అయినప్పటికీ ప్రతి జిల్లాకు కన్వీనర్‌గా డి.పి.ఎ.పి.ప్రాజక్ట్ డైరెక్టర్ వుంటారు. ఆ కార్యక్రమాలను విస్తృ త స్థాయిలో పటిష్టంగా అమలు పరచడానికి ఈ కమిటీలు చర్యలు తీసుకుంటాయి. గతంలోడి.పి.ఎ.పి. జిల్లాలు 11, డి.డి.పి. జిల్లా ఒకటి వుంటే మిగతా జిల్లాలలో డి.పి.ఎ.పి.ప్రాజక్ట్ డైరెక్టర్స్ వుండేవారు కాదు. అయితే ప్రస్తుతం అన్ని జిల్లాలలోనూ డి.పి.ఎ.పి.ప్రాజక్ట్ డైరెక్టర్స్‌ను పోస్ట్ చేశాము. వారు ఐ.ఎ.ఎస్. లేదా ఐ.ఎఫ్.ఎస్. అధికారులు కాబట్టి జిల్లాలోని ఏడు ప్రధానమైన విభాగాలతో సమన్వయంతో పనిచేస్తారు. అందువలన ప్రస్తుతం ఫేజ్–5 క్రింద మొత్తం 2672 లక్షల క్యుబిక్ మీటర్ల పని చేపట్టాలని అనుకుని ఇప్పటి వరకు 1107 లక్షల క్యుబిక్ మీటర్ల పని పూర్తి చేయడం జరిగింది. ఈ విధంగా ఈ కార్యక్రమాన్ని ఇంకా ముందుకు తీసుకుపోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది.అదేవిధంగా డీసిల్టింగ్ కార్యక్రమాన్ని కొద్దికొద్దిగా చేపట్టడం జరుగుతున్నది. ఎక్కడైతే ఉత్సాహంతో ఆ కార్యక్రమాన్ని చేపట్టడానికి ముందుకొస్తారో, ఎవరైతే ప్రొక్లెయిన్లు, ట్రాక్టర్లు తదితర వాహనాలు సమకూర్చుకొనిముందుకు వస్తారో అలాంటిచోట్ల కాస్ట్ ఆఫ్ డీసిల్టింట్ తగ్గిపోతుంది కాబట్టి ఎక్కడైతే ఒక్క చెరువుపై మూడు లక్షల రూపాయలు ఖర్చయ్యేందుకు ముందుకొస్తారో అలాంటి చోట్ల అలా ముందుకొచ్చే వారిని ప్రోత్సహించడం జరుగుతుంది.

ఇక డ్రిప్ ఇరిగేషన్ గురించి కొంతమంది గౌ.సభ్యులు ప్రస్తావించారు. అనంతపురం మహబూబ్‌నగర్ జిల్లాలలో భూగర్భజలాలు పూర్తిగా తగ్గిపోయాయి కాబట్టి అలాంటి చోట్ల ఈ డ్రిప్ ఇరిగేషన్ ను ప్రోత్సహించడానికిఐ.డి. క్రాప్స్ వేయడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది.ఆ జిల్లాలలో దాని కోసం ఒక మాస్టర్ ప్లాన్‌ను తయారు చేయడం జరిగింది.

(అంతరాయం)

కాబట్టి ఈ నీరు మీరు కార్యక్రమాన్ని మన రైతాంగం యొక్క శాశ్వత ప్రయోజనాల కోసం మనందరం రాజకీయాలను పక్కన పెట్టి, రాజకీయాలకు అతీతంగా ముందుకు తీసుకుపోవడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జక్కంపూడి రామ మోహన రావు(కడియం): అధ్యక్షా, మేము చిన్నప్పుడు వెంకట్రామా అండ్ కో వారి ఎక్కాల పుస్తకం చదివినట్లు మంత్రి గారు సభకు సమర్పించిన నోట్‌లోని విషయాలనే మళ్లీ మళ్లీ చెప్పారు. ఇప్పుడు ఒకటిన్నర దాటిపోయింది. అందరికీ బాధ్యత ఉంది. నేను మంత్రి గారిని రిక్వెస్ట్ చేసేదేమంటే క్యాటగిరీ వన్ క్రింద ఎక్కడైతే జియాలజిస్టులు ఐడెంటిఫై చేశారో వాటిని ప్రభుత్వమే ముందుకు వచ్చి టేకప్ చేయాలి. కనీసం ఎక్కడ కరువు అధికంగా వుందో అలాంటి చోట్ల రైతులే లారీలు, ట్రాక్టర్లు పెట్టుకోవాలనే నిబంధనతో పని లేకుండా ప్రభుత్వమే ముందుకు వచ్చి టేకప్ చేస్తే బాగుంటుంది.

మ 1.50

ధనవంతులున్న ప్రాంతాలలో, ట్రాక్టర్స్ అవైలబుల్‌గా వున్న ప్రాంతాలలో వాళ్లు కొంతవరకు షేర్ చేయగలుగుతున్నారు గాని సన్నకారు, చిన్నకారు రైతులు వున్న గ్రామాలలో మాత్రం వారు ముందుకు రావడం లేదు. కొన్ని ప్రాంతాలలో జరుగుతున్నవి చూసి బాధ పడుతూ మీచుట్టూ, మా చుట్టూ తిరుగుతున్నారే గాని వాళ్లు పని చేయించుకోగలిగే పరిస్థితిలో లేరు. పూర్తి స్థాయిలో కరువున్న పరిస్థితుల గురించి డిడిఆర్‌సి మీటింగులో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారిని రెక్వెస్ట్ చేస్తే ఆయన ఏమన్నారంటే, పనికి ఆహారం పథకంలో కొంత మ్యాచ్ చేసే ప్రయత్నం చేస్తామని చెప్పి వారు మీటింగులో ఎనౌన్స్ చేయడం జరిగింది. రెండు రోజుల తర్వాత మేము కలెక్టర్ గారి దగ్గరికి పరుగెడితే, ప్రభుత్వం ఈవిషయాన్ని ఒప్పుకోవడం లేదు, అంగీకరించడం లేదు, మొత్తం రాష్ట్రమంతటా పాలసీని మార్చవలసి వుంటుందన్నారు. రాష్ట్రమంతటా కరువు అన్న మాట కాకుండా చాలా ఇబ్బందులు పడుతున్న ప్రాంతాలను, మండలాలను ప్రత్యేకంగా ఐడెంటిఫై చేసి వాటి కోసం ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను. మీరు చెబుతున్న లెక్కలకు ప్రాక్టికల్‌గా చూస్తే పొంతన లేకుండా వుంది. పార్టీని విమర్శిస్తున్నానని కాదు, ఎక్కువ మంది అధికార పార్టీకి సంబంధించిన వారు అక్కడికి వచ్చి పని చేస్తున్నారు. దీనివల్ల మిస్అండర్‌స్టాండింగుకు అవకాశం వస్తోంది. ఎటువంటి అపోహలు లేకుండా టెండర్స్‌ను పిలిచి గంటల లెక్కన, మీటర్స్ లెక్కన, లేకపోతే డెప్త్ లెక్కన పనులను అప్పజెప్పి రైతు కమిటీలను ఏర్పాటు చేసి అబ్జర్వేషన్ పెడితే చేసే పనులన్నీ కూడా పక్కాగా వుంటాయన్నది నా ఆలోచన. ఆవిధంగా చేస్తే మీరు ఎప్పుడు కావాలంటే అప్పుడు కొలతలు చూసుకోవచ్చు, దానికి ఎప్పుడు అవకాశం వుంటుంది.

రెండు లక్షల ముప్పై వేల ఎకరాలు అదనంగా సాగులోకి వస్తుందని మీరు రెండు సంవత్సరాల క్రితం చెప్పారు. ఎక్కడైనా, ఏ ఒక్క చెరువులోనైనా ఒక చుక్క నీటిని చూశామా? వర్షాభావం కావచ్చు, మరొకటి కావచ్చు . కొన్ని చోట్ల మంచిగానో, చెడ్డగానో పనులు చేశారు. కాని మీరు చెప్పినట్లుగా తూర్పు గోదావరి జిల్లాలో ఎక్కడా కూడా అదనంగా భూమి సాగులోకి రాలేదు, ఆయకట్టు పెరగలేదు. రాష్ట్ర పరిస్థితులు ఏవిధంగా వున్నాయో గాని ఇప్పటికీ చాలా ఇబ్బందులు పడవలసి వస్తోంది అక్కడ. జిల్లాలో ఎక్కడా కూడా ఒక్క ఎకరం ఆయకట్టు పెరగలేదు, ఎక్కడైనా పెరిగి వుంటే స్పెసిఫిక్‌గా చెప్పండి.

కొన్ని చిత్రమైన విషయాలు కూడా ఈ సందర్భంగా చెప్పాలి సార్. సంపర నియోజకవర్గంలో నీరు–మీరు కార్యక్రమం క్రింద రూ. 8లక్షలు ఖర్చు చేసి ఒక చెరువు త్రవ్వితే, పనికి ఆహారం పథకం క్రింద రూ. 8లక్షలు ఖర్చు చేసి తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక మండలాధ్యక్షుడు సదరు చెరువును మూసేశారు. మాపార్టీ అధికార ప్రతినిధి రోషయ్యగారు దాన్ని విజిట్ చేశారు. ఈ చెరువు మూసివేత గురించి టి.వి.లలో, పేపర్లలలో కూడా వచ్చింది. కలెక్టర్‌గారు కూడా పరిశీలించారు. చెరువులను మూసేయకూడదని చెబుతూనే మూసేస్తున్నారు. తన రైస్‌మిల్లు ప్రక్కన వుందని, వాస్తుకు అడ్డం వచ్చిందని, ఎప్పుడో పూర్వీకులు మూడున్నర ఎకరాలలో త్రవ్విన చెరువును, ఊరంతా వద్దన్నా సరే అహంభావంతో, అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఆ మండలాధ్యక్షుడు ఆ చెరువును క్లోజ్ చేయడం జరిగింది.

అదే విధంగా మరొక విషయం ఏమంటే, కడెం నియోజకవర్గంలో గల కొంతమూరులో(రాజమండ్రి ప్రక్కన)కూడా ఒక చెరువును మూసేస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక శాసనసభ్యుడు తనకు సంబంధించిన వాళ్లకు ఆ చెరువు దగ్గర ఇళ్ల స్థలాలు ఇవ్వాలట, అందుకుని ఆ చెరువును మూసేయాలని సబ్‌కలెక్టర్ దగ్గర పెద్ద గొడవ పెడుతున్నారు. ఊరంతా హ్యాండ్‌బోర్స్ ఎక్కువగా వున్నాయి, ఈ చెరువు లేకపోతే చాలా ఇబ్బంది ఏర్పడుతుందని, సిఎం గారి కాన్‌సెప్ట్, ఐడియా ఒక రకంగా వుంది, మీరు చేసేది వేరుగా వుందని రెప్రజెంట్ చేసినా, ఎట్టి పరిస్థితుల్లో బలవంతంగా మూసేస్తాం, రూ. 5లక్షలు పనికి ఆహారం పథకం క్రింద శాంక్షన్ అయింది, తప్పదని సబ్‌కలెక్టర్ చెబుతున్నారు. ఈరోజు కూడా నాకు అక్కడి నుంచి టెలిగ్రాము వచ్చింది. ఊరికి వున్న ఒక్కగానొక్క చెరువును మూసేయకుండా చర్యలు తీసుకోండి. మీ కాన్‌సెప్ట్ వేరుగా వుంది, ప్రాక్టికల్‌గా చేస్తున్నది

మాత్రం మరోలా వుంది.    అదే విధంగా రాజమండ్రి టౌనులో గల వి.ఎల్. పురంలో  ఈమధ్య కాలంలో పదకొండు చెరువులను మూసేశారు.    ముఖ్యమంత్రిగారు నీరు–మీరు కార్యక్రమంపై మాట్లాడడం, నవ్వుతూ ఫోటోలు దిగడం  వంటివి బాగానే వున్నాయి, ఆదర్శప్రాయంగా వున్నాయి.  నాలుగు ఎకరాలలో ఊరికంతా కలిపి వున్న ఒక్కగానొక్క చెరువు అది. పల్లపు ప్రాంతం, నీరంతా అక్కడికి చేరాలి, దాన్ని మూసేస్తే పరిసర ప్రాంతాలు మునిగిపోతాయని ఆందోళన చెందుతున్నారు ప్రజలు .  అయినా దాన్ని బలవంతంగా మూసేసే కార్యక్రమం మొదలు పెట్టారు అక్కడ .    దీని గురించి  స్థానిక మున్సిపల్ కౌన్సిల్ లో కూడా డిస్కస్ చేయడం జరిగింది.  మనం నీతులు చెబుతున్నాం, కాని అక్కడ జరిగేది మాత్రం వేరుగా వుంటోంది.  ప్రభుత్వపరంగా కంట్రోలు చేస్తారనే ఉద్దేశ్యంతో ఈనాడు వీటన్నింటినీ మీదృష్టికి తీసుకొస్తున్నాను.

ఇక ఐడిసి బోర్స్ విషయానికి వస్తే,  కాంగ్రెస్ గవర్నమెంటులో గాని, ఎన్.టి. ఆర్. గవర్నమెంటులో గాని  చాలా వరకు బోర్లను  కోఆపరేటివ్ సిస్టంలో రైతులను కూడగట్టుకుని త్రవ్వించడం జరిగింది.    అయితే ఈరోజు వాటిని సక్రమంగా నడిపే కార్యక్రమం మానేసి, చివరికి ఐడిసి నే ఎత్తేశారు.   ఏదైతే 50, 100 ఎకరాలు పండే సిస్టం పెట్టారో  వాటి నిర్వహణకు కూడా సహాయం మానేసి, బోర్లు మూతేసే కార్యక్రమం చేపట్టారు.  రూ. 4లక్షలు, 8లక్షలు ఖర్చు చేసి వేసిన బోర్లు చెడిపోతే, వాటిని పట్టించుకుని, ఒక స్పెషల్ డ్రైవ్ క్రింద  బాగు చేసే కార్యక్రమాన్ని చేపట్టి రైతులను ఆదుకునే కార్యక్రమాలు చేస్తే బాగుంటుంది. దయచేసి పరిస్థితులను అర్థం చేసుకోండి.   డిడిఆర్సి మీటింగులో ఎక్కడ మాట్లాడినా,  పనికి ఆహారం పథకం క్రింద  కొన్ని చెరువులను గుర్తించి  30  లేక  50 శాతం మొత్తాన్ని  మ్యాచ్ చేసి టేకప్ చేస్తే బాగుంటుంది.   పూర్తి స్థాయిలో చెరువులను బాగు చేసే కార్యక్రమం కాకుండా, కొన్ని గ్రామాలను ఐడెంటిఫై చేసి గ్రామానికి రెండు, మూడు చెరువులను టేకప్ చేస్తే బాగుంటుంది, అలా చేయకపోతే  అక్కడ ఒక్క పని కూడా చేయలేని పరిస్థితి వుంది.  చెయిన్ ఆఫ్ ట్యాంక్స్ సిస్టం గురించి కూడా చెప్పారు. దానికి సంబంధించి పబ్లిసిటీ తప్ప ఎక్కడా దాన్ని మొదలు పెట్టలేదు.  మా ఏరియాలో అటువంటి ప్రస్తావనే లేదు.  దయచేసి ప్రాక్టికల్గా అమలు జరిగేలా చర్యలు తీసుకోమని కోరుతున్నాను.

శ్రీ పి. వేణుగోపాల్ రెడ్డి(రాయదుర్గ్)ః అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ  ఎక్కడైనా సరే, కరెక్టుగా సమాచారం ఇవ్వండి, తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు.    ముఖ్యంగా డీసిల్టింగ్ గురించి చెప్పాలి.  ప్రతి చెరువు క్రింద  50, 500, 1000, 2000ఎకరాల ఆయకట్టున్నా,  ఆ చెరువు క్రింద ఎంత ఆయకట్టుందో, అంతే మొత్తంలో నీరు నిల్వ వుండే ప్రదేశం వుంటుంది చెరువులో .  వెయ్యి ఎకరాలకు చెందిన చెరువును పూడిక తీస్తే,  ఆ చెరువులో అంతే మొత్తంలో ప్రదేశం వుంటుంది.    మనం తీస్తున్న పూడిక ఎంత అన్నది మనం ఒకసారి ఆలోచించాలి.    పెర్కోలేషన్ ట్యాంక్స్ త్రవ్వుతున్నారు, మేము ఎటువంటి అభ్యంతరం చెప్పడం లేదు.  వాటిని బ్రహ్మాండంగా చేయమనండి.  తెగిపోయిన చెరువులకు మరమ్మత్తులు చేస్తున్నారు, వాటికి ఫస్ట్ ప్రిఫెరెన్స్ ఇవ్వమని పార్టీ పరంగా చెబుతున్నాం, ప్రెస్ మీట్లో కూడా చెబుతున్నాం .    చెక్డ్యాములు కడుతున్నారు, సంతోషం.  ఎన్నో ఏళ్లుగా చేయని మరమ్మత్తులు కాల్వలకు చేయిస్తున్నారు, మంచిదే.   అయితే డీసిల్టింగ్, కొండలకు ట్రెంచెస్ త్రవ్వడం, ఇంకుడు గుంటలు త్రవ్వడం చేస్తున్నారు.  అది కూడా ఎలా వుందంటే,  చెరువుల్లో ఇంకుడు గుంటలు త్రవ్విన సందర్భాలు కూడా వున్నాయి.  హిల్స్లో  స్టోన్స్తో కట్టిన చెక్డ్యాములు కూడా వున్నాయి.   ఇది నూటికి తొంభై శాతం మోసం . ఇది మాత్రం భోంచేసే కార్యక్రమం .    మంత్రిగారు ఇంతకుముందు మాట్లాడుతూ, తన నోటీసుకు తీసుకొస్తే చర్యలు తీసుకుంటామన్నారు.   ఎక్కడ నిరూపించమన్నా అక్కడ నిరూపించడానికి నేను సిద్ధంగా వున్నాను.    అనంతపురం జిల్లా, విరహోలి మండలం, మల్లికేతి గ్రామంలో  చెక్డ్యామును తీసేసి, ఆ రాళ్లతో  డిపిఎపి  స్కూలును కట్టించిన ఘనత కూడా మీకుంది. ఈ విషయాన్ని రెండు సార్లు డిడిఆర్సి మీటింగులో మంత్రిగారి దృష్టికి తీసుకొస్తే, మంత్రిగారు చాలా ఆవేశంగా, ఎంతో బాధ పడుతూ, ఎంత కావాలంటే అంత చేసి, బ్రహ్మాండంగా ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది.  కాని  ఇప్పటి వరకు జరిగిందేమీ లేదు, ఒరిగిందేమీ లేదు.   ఇది నిజం కాదా?  మినిస్టర్గారు చెప్పాలని కోరుతున్నాను.   గొడుసుపల్లి ట్యాంకు విషయంలో ఫిర్యాదు

చేస్తే, సీరియస్‌గా యాక్షన్ తీసుకుంటామన్నారు. రెండు సంవత్సరాలు అయింది ఇప్పటికి, ఏమి యాక్షన్ తీసుకున్నారో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

**మ.2.00**

శ్రీ టి. వెంకటరమణా రెడ్డి(మెట్‌పల్లి): అధ్యక్షా, నీరు మీరు కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం . దీని గురించి ఎంతో ఉత్సాహంతో మేము ముందుకు వచ్చాము. ఇప్పుడు కూడా అలాగే ఉన్నాము. గతంలో ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు హామీ ఇచ్చిన విధంగా జరగడం లేదని విచారం వ్యక్తం చేస్తున్నాము. గొంగనాల ప్రాజెక్ట్ మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించింది. మంత్రిగారు దీనికి సంబంధించి హామీ ఇచ్చారు. అయినప్పటికి ఇది పనికి నోచుకోలేదు. దీనికి మంత్రిగారు బాధ్యత వహించాలి. మెట్‌పల్లిలో లిఫ్ట్ ఇరిగేషన్ అవసరం ఉంది. రు.30లక్షలతో అవుతుందని మంత్రిగారు శాసనసభలో హామీ ఇచ్చారు. వీటి గురించి మంత్రిగారు శ్రద్ధ చూపించడం లేదా? లేక ఎక్కడ లోపం జరుగుతున్నది? అనేది తెలియడం లేదు. పంచాయితీరాజ్ శాఖామాత్యులు కరీంనగర్ వచ్చినప్పుడు ఆర్ఐడిఎఫ్ క్రింద చెక్‌డామ్స్ మంజూరు అయ్యాయని అంటే ఆ లిస్టు ఇస్తే ఎంతో ఉత్సాహంగా మమ్ములను ఎంకరేజ్ చే స్తూ అధికారులకు సూచనలను ఇచ్చారు. ఆ చెరువులు, కుంటలకు మరమ్మత్తులు చేపట్టాలని చెప్పినప్పటికీ ఆ కార్యక్రమం చేపట్టలేదని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. మైనర్ ఇరిగేషన్ శాఖామాత్యులు చేసే పనులు ప్రయోజనకరంగా లేవు. నీరు మీరు కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం . బొమ్మెన ప్రాజెక్టు ఉంది. ఇంతవరకు సుమారు రు.4.21కోట్లతో చేపట్టిన ప్రాజెక్టు. ఫీడర్ ఛానల్స్ ఇప్పటివరకు చేపట్టలేదు. అదే విధంగా మల్లెంపల్లిలో రు.22 లక్షలతో మంజూరు అయ్యాయి. మైనర్ ఇరిగేషన్ శాఖామాత్యులు దీనికి జవాబు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి.శ్రీనివాస రెడ్డి: శ్రీ రామ్ మోహన్ రావుగారు వర్క్స్ ఎగ్జిక్యూషన్ గురించి, ఇండివిడ్యువల్స్ ఎవరికీ ఇవ్వడం లేదన్నారు. ఇరిగేషన్ కార్యక్రమాలకు అయితే నీటి సంఘాలున్నాయి. ఫారెస్టులకు అయితే వన సంరక్షణ సమితులున్నాయి. వాటర్ షెడ్‌లకు కమిటీలున్నాయి. అది కాకుండా ఇతర కార్యక్రమాలకు లబ్ది దారులను ఎంపిక చేసుకొని వారి ద్వారానే ఎగ్జిక్యూషన్ చేయాలని స్పష్టమైన ఆదేశాలున్నాయి. ఇండివిడ్యువల్స్‌కు, పార్టీ వారికి ఎగ్జిక్యూషన్ చేసే కార్యక్రమాన్ని అప్పచెప్పలేదు. లబ్ది దారులకు, స్టేట్ హోల్డర్సుకు ఎగ్జిక్యూషన్ చేయడానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము. వారు చెరువులు మూశారని అన్నారు. ఆ వివరాలు ఇస్తే వాటి మీద వెంటనే ప్రభుత్వం స్పందిస్తుంది. సంపర మొదలైన గ్రామాలలో నీరు మీరు కార్యక్రమాలకు విరుద్ధంగా చేసే వాటి మీద తప్పనిసరిగా చర్య తీసుకుంటాము. వేణు గోపాల రెడ్డిగారు డీసిల్టింగ్ గురించి అడిగారు. 21,822 చెరువులలో 1,209 చెరువు **లలో** డీసిల్టింగ్ తీశాము. 1:1 తీశాము. ఎంత తీశామో అంత వాటర్ స్టోరేజ్ అవుతుంది. కొన్ని చెరువులలో స్టార్టింగ్‌లో రెండు మూడు రోజులు ఆ కార్యక్రమాన్ని చేసి ఆపారు. అయినప్పటికి తరువాత దానిని గుర్తించి రు.3లక్షల వరకు ఖర్చు పెట్టడానికి అనుమతి ఇచ్చాము. ఆ విధంగా రాష్ట్రం మొత్తం చేపట్టడం జరిగింది. దాని గురించి రు.175కోట్లు ఖర్చు పెట్టాము. మిస్ యూజ్ ఆఫ్ ఫండ్స్ గురించి చెప్పారు. డబ్బు ఖర్చు పెట్టినప్పుడు జవాబుదారీతనం, ట్రాన్స్‌పరె న్సీతో ఖర్చు పెట్టాలనేది ప్రభుత్వ లక్ష్యం . పొరపాటు చేసిన వ్యక్తులపై తప్పనిసరిగా చర్య తీసుకుంటాము. వెంకట రమణా రెడ్డిగారు మైనర్ ఇరిగేషన్ ద్వారా నీరు మీరు కార్యక్రమం గురించి అడిగారు. నాన్ కమాండ్ ఏరియాలో ఉన్న చెరువులను మాత్రమే తీసుకున్నారు. కమాండ్ఏరియాలో ఉన్న వాటికి మరమ్మత్తులు లేవు. ఎపిఇఆర్‌పి క్రింద కూడా కమాండ్ ఏరియా క్రింద తీసుకోలేదు. ఛానల్స్ రిపెయిర్స్ కాని , ఫీడర్ ఛానల్స్‌ను తీసుకోవడం జరిగింది. ఇది నిరంతరం జరిగే కార్యక్రమం . ఈ రోజుతో ఆగే కార్యక్రమం కాదు. ఎప్పటికీ ఈ కార్యక్రమం కొనసాగుతుంది. భవిష్యత్తులో కూడ భూగర్భ జలాలను, గ్రౌండ్ వాటర్‌ను డిశ్చార్జి చేసుకోవడానికి మిగిలిన కార్యక్రమాలను చేస్తాము. 2002-03లో రెయిన్‌ఫాల్ 11 శాతం డీవియేషన్ ఉన్నప్పటికీ రాష్ట్రం మొత్తం మీద కొన్ని జిల్లాలకు ఎక్కువ, కొన్ని జిల్లాలకు తక్కువ వచ్చింది. ఈ ప్రోగ్రామ్ క్రింద ఈ కార్యక్రమాలు జరిగిన చోట్ల 9 శాతం మాత్రమే డీవియేషన్ ఉంది. మన రాష్ట్రంలో 2002-03లో .79 మీటర్లు గ్రౌండ్ వాటర్‌యావరేజ్‌న పెరిగింది. ఈ కార్యక్రమాలు చేపట్టక పోతే ఇంకా దారుణమైన పరిస్థితి వచ్చేది. బోర్‌వెల్స్ 12,789 లాస్ట్ ఇయర్ ఉంటే ఈ రోజు

4,200 భూగర్భ జలాలున్నాయి.  ఈ కార్యక్రమాలు చేపట్టడం వల్ల  మంచి ఫలితాలు వచ్చాయి.  ఈ విధంగా చేసినట్లయితే రాబోయే రోజులలో ఇరిగేషన్‌కు, డ్రింకింగ్ వాటర్‌కు మొదలైన వాటికి  శాశ్వతంగా పరిష్కారం అయ్యే అవకాశాలుంటాయి.  ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడానికి గౌరవసభ్యులు అందరు తమ వంతు సహకారాన్ని అందించాలని కోరుతున్నాను.

CHAIRMAN : Now, the House is adjourned to meet again at 8-30 AM tomorrow.

( **The House then adjourned at 2-05 PM to meet again at 8-30 AM on Wednesday, the 17th of July 2002.)**